

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 25, జూలై 2025 | 16 పేజీలు


# మాస్టారుగా మారిన కలెక్టర్...


- విద్యార్థుల్లో స్ఫూర్తి నింపిన కలెక్టర్ దివాకర టి.ఎస్.
- చదువే ఆయుధంగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచన
- విద్యార్థులకు అర్థమయ్యేలా బోధన చేయాలి
- విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని ఆదేశాలు..
- విద్యార్థుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచన...



ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త : ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేర్చడంలో జిల్లా అధికార యంత్రాంగాన్ని నిత్యం అప్రమత్తం చేస్తూ బిజీగా ఉండే ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ కాసేపు మాస్టర్ (ఉపాధ్యాయుడు)గా మారారు. విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ వారి సందేహాలను నివృత్తి చేశారు..ఇక వివరాల్లోకి వెళ్తే.. గోవిందరావు పేట మండలం పసర గ్రామంలోని జెడ్పీ హెచ్ ఎస్ పాఠశాలను గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా సందర్శించారు.9 వ తరగతి ,10వ తరగతి విద్యార్థులతో మమేకమై వారు చదివే సామర్థ్యాన్ని నిశితంగా పరిశీలించి, ప్రతి ఒక్క విద్యార్థి ఒత్తిడి లేకుండా నూటికి నూరు శాతం అత్యధిక మార్కులు సాధించే దిశగా కృషి చేయాలని విద్యార్థులు ప్రోత్సహించారు.

2 లో..





## ఉద్ధృతంగా ప్రవహిస్తున్న కొండాయివాగు

# రాకపోకలు బంద్

- ఐటీడీఏకు కూతవేటులో ఆదివాసీల కష్టాలు
- వర్షాకాలం వచ్చిందంటే ఇదే తంతు అంటూ విమర్శలు
- ప్రభుత్వాలు మారిన ప్రజల తలరాత మారదా అంటూ ఆరోపణలు



ప్రభాతవార్త ఏటూర్ నాగారం జులై 24: ఏటూర్ నాగారం మండలంలోని దొడ్ల కొండాయి గ్రామాల మధ్య గల జంపన్న వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో మల్యాల కొండాయి ఐలాపూర్ గ్రామాలకు రాకపోకలు బుధవారం నుండి నిలిచి పోయాయి దీంతో ప్రజలు నాన ఇబ్బందులను ఎదుర్కొం టున్నారు. అత్యవసరంగా వైద్య చికిత్స కొరకు కూడా ఇబ్బందు లు పడవలసి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2లో

## భూభారతి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలి : కలెక్టర్ సత్య శారద



9వ పేజీలో...

## రామదాసు స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు ఉధృతం చేయాలి



సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

గోవిందరావుపేట:ప్రభాత వార్త : గోవిందరావుపేట మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వీరపనేని రామదాసు వెంకట సుబ్బమ్మ ఐదవ వర్ధంతి సభ గురువారం నిర్వహించుకోవడం జరిగింది. ఈ సభకు ముందుగా జండా ఆవిష్కరణ సీనియర్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు గుండు సత్యనారాయణ ఆవిష్కరించారు .అనంతరం గోవిందరావుపేట మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి సభ నిర్వహించారు. 2లో

## ప్రజలకు మెరుగైన సేవలందించి ఆరోగ్య జిల్లాగా మార్చాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త : జిల్లా ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించి వరంగల్ జిల్లాను ఆరోగ్య జిల్లాగా మార్చాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద అన్నారు.గురువారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో సమీక్ష సమావేశం జరిగింది. 9లో



## యూరియా కోసం

# రైతుల ఆవేదన..

- పల్లెల్లో యూరియా కొరత
- పట్టించుకోని అధికారులు
- అధిక ధరలతో విక్రయాలు
- తనిఖీలు నామమాత్రం



2వ పేజీలో...

భూపాలపల్లి, జూలై 24, ప్రభాతవార్త : రైతులకు అవసరమైన యూరియాను సరఫరా చేయటంలో సంబందిత వ్యవసాయశాఖ అధికారులు విఫలం కావటంతో ఫర్టిలైజర్ యజమానులు బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయాలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచామని, ఎటువంటి ఇబ్బంది లేదని, రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సింది లేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. కాని రైతులకు మాత్రం గతంలో జరిగిన పరిణామాలు మాత్రం పునరావృతం అవుతున్నాయి.

# మాస్టారుగా మారిన కలెక్టర్...

విద్యార్థుల్లో స్ఫూర్తి నింపిన కలెక్టర్ దివాకర టి.ఎస్.

చదువే ఆయుధంగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచన

విద్యార్థులకు అర్థమయ్యేలా బోధన చేయాలి

విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని ఆదేశాలు..

విద్యార్థుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచన...



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త :** ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేర్చడంలో జిల్లా అధికార యంత్రాంగాన్ని నిత్యం అప్రమత్తం చేస్తూ బిజీగా ఉండే ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ కాసేపు మాస్టర్ (ఉపాధ్యాయుడు)గా మారారు. విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ వారి సందేహాలను నివృత్తి చేశారు..ఇక వివరాల్లోకి వెళ్తే.. గోవిందరావు పేట మండలం పసర గ్రామంలోని జెడ్పీ హెచ్ ఎస్ పాఠశాలను గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా సందర్శించారు.9 వ తరగతి,10వ తరగతి విద్యార్థులతో మమేకమై వారు చదివే సామర్థ్యాన్ని నిశితంగా పరిశీలించి, ప్రతి ఒక్క విద్యార్థి ఒత్తిడి లేకుండా నూటికి నూరు శాతం అత్యధిక మార్కులు సాధించే దిశగా కృషి చేయాలని విద్యార్థులు ప్రోత్సహించారు.ఒక్కో విద్యార్థిని వివిధ అంశాలపై ప్రశ్నిస్తూ ఏ ఏ విద్యార్థులు ఏ అంశాల్లో (సబ్జెక్టు) వెనుకబడి ఉన్నారో తెలుసుకున్నారు.విద్యార్థులతో పలు అంశాల పైన మాట్లాడారు. అందరికి యూనిఫామ్స్, నోట్ బుక్స్ వచ్చాయా అని అడిగారు. మధ్యాహ్న భోజనం బాగుంటుందా.. భోజనం మెనూ ప్రకారం పెడుతున్నారా లేదా అని.. అడిగారు.ఫుడ్ కమిటీలో ఉన్న విద్యార్థులతో ప్రత్యేకంగా... భోజనం నాణ్యత ఎలా ఉంటుంది అని ఆరా తీశారు. పాఠశాలలలో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. విద్యార్థులు వెనకబడి ఉన్న అంశాలపై(సబ్జెక్ట్) ఉపాధ్యాయులు విద్యార్థులను పునర్విమర్శ(రివిజన్) చేయాలన్నారు. విద్యార్థులు పాఠశాలకి ప్రతీ రోజూ వచ్చేలా పర్యవేక్షణ చేయాలన్నారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రతి పాఠశాలలో త్రాగునీరు,విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీగోడ, వంటశాల ఇతర అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు.మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలని ఆహారం తయారీ సమయంలో నిబంధనలు పాటించాలని,తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని,శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వర్షాకాలం కావడంతో పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు.పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని, బడి బయట పిల్లలు, మధ్య బడి మానివేసిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడి తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు.ఈరోజు పాఠశాలకు హాజరైన ఉపాధ్యాయుల వివరాలకు సంబంధించిన రిజిస్టర్ ను తనిఖీ చేశారు.అలాగే మధ్యాహ్న భోజనంకి సంబందించిన రిజిస్టర్ లని పరిశీలించారు.

# పల్లెల్లో యూరియా కొరత.....

పట్టించుకోని వ్యవసాయ శాఖ అధికారులు...

అధిక ధరలతో విక్రయాలు.. తనిఖీలు నామమాత్రం

**భూపాలపల్లి, జూలై 24, ప్రభాతవార్త :** రైతులకు అవసరమైన యూరియాను సరఫరా చేయటంలో సంబందిత వ్యవసాయశాఖ అధికారులు విఫలం కావటంతో ఫర్టిలైజర్ యజమానులు బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయాలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచామని, ఎటువంటి ఇబ్బంది లేదని, రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సింది లేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. కాని రైతులకు మాత్రం గతంలో జరిగిన పరిణామాలు మాత్రం పునరావృతం అవుతున్నాయి. పంటలకు అవసరమైన యూరియా మార్కెట్‌లో సక్రమంగా దొరకనందున తప్పనిసరి పరిస్థితుల్లో బ్లాక్ మార్కెట్‌లో కొనుగోలు చేసి నష్టపోతున్నారు. ఇదే ఆసరా చేసుకున్న ఫర్టిలైజర్ షాపులకు చెందిన యజమానులు యూరియా స్టాక్‌ను ఇతర ప్రదేశాల్లో నిలవ చేసి అధిక ధరలకు విక్రయాలు చేస్తున్నారు. రాష్ట్రంలో రుతు పవనాలు ముందస్తుగా రావటం ఖరీఫ్ సీజన్ మే నెలలో ప్రారంభమైంది. మే నెలలో వర్షాలు కురవటంతో రైతులు పత్తి, ఇతర పంటలను సాగు చేసుకున్నారు. జిల్లాలోని 12 మండలాల్లో గల వ్యవసాయశాఖకు చెందిన అధికారులు పంటల సాగుపై రైతులకు ఎటువంటి అవగాహన కార్యక్రమాలను నిర్వహించటం లేదు. ఆయా మండల కేంద్రాల్లో ఉండాల్సిన అధికారులు పట్టణాల నుండి కార్యాలయాలకు అప్పుడప్పుడు మాత్రమే హాజరు కావటం జరుగుతున్నది. క్షేత్ర స్థాయిలో పర్యటించాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా పనిచేస్తున్నారు. జిల్లా వ్యవసాయాధికారి సైతం సెలవుపై వెళ్లినట్లు తెలిసింది. గ్రామాల్లో పనిచేయాల్సిన వ్యవసాయ విస్తరణ అధికారులు సైతం మండల కేంద్రాలకు మాత్రమే పరిమితం అవుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నూతన పథకాలపై రైతులకు ఎటువంటి అవగాహన కల్పించటం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. కొన్ని మండలాల్లో మాత్రమే రైతు కార్డు విషయంలో విస్తరణ అధికారులు రైతుల ఆధార్‌కార్డులను నమోదు చేయటం జరుగుతున్నది. ఆయా మండలాల్లో సాగు విస్తీర్ణంపై వ్యవసాయ అధికారులకు సరైన అవగాహన లేకపోవటంతో యూరియా కొరత ఏర్పడుతున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిని ఆసరాగా తీసుకోని ఫర్టిలైజర్ యజమానులు యూరియాను కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు అమ్ముతున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన 45 కిలోల యూరియా బస్తా ధర సుమారు రూ. 266.50 ఉండగా రూ.350 చొప్పున అమ్మకాలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఫర్టిలైజర్ యజమానులు సిండికేట్‌గా మారి అధిక ధరలకు విక్రయాలు చేస్తున్నా సంబందిత శాఖ అధికారులు మాత్రము పట్టించుకోవటం లేదనే ఆరోపణలు రైతులు చేస్తున్నారు. కృత్రిమ కొరతను సృష్టించి అధిక ధరలకు విక్రయాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

ములుగు జిల్లా ఎస్పీ డా.శబరీష్‌వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ తనిఖీ

**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):**

పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ ను ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్ పరిసరాలను, వాటి పరిశుభ్రత, రిసెప్షన్ సెంటర్ పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. రిసెప్షన్ సిబ్బంది ఫిర్యాదు దారులతో మర్యాదగా వ్యవహరించాలని, ఫిర్యాదు అందిన వెంటనే విచారణ అధికారిని నియమించి విచారణ అనంతరం ఆలస్యం చేయకుండా కేసు నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. 5ఎస్ విధానం అమలు చేస్తున్నారా లేదా అని అడిగి, స్టేషన్ మొత్తం పరిశీలించారు. స్టేషన్ రికార్డులను పరిశీలించి, ప్రతి వర్టికల్ కు ఒక అధికారిని కేటాయించి ఎప్పటికప్పుడు రికార్డులు పెండింగ్ లేకుండా పని పూర్తి చేయాలని ఆదేశించారు. విచారణలో ఉన్న కేసులను పరిశీలించి ప్రతి కేసులో ప్లాన్ ఆఫ్ యాక్షన్ కలిగి ఉండాలని, మిస్సింగ్ కేసుల చేదనకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కంప్యూటర్ సిబ్బంది పనితీరును పరిశీలించి ఎటువంటి పని పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు ఫైల్ లు ఆన్లైన్లో అప్డేట్ చేస్తూ ఉండాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలపై ప్రజలలో అవగాహన తీసుకురావాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. అధికారులు మరియు సిబ్బంది కూడా వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, సీటు బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాల నిర్మూలనకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎవరైనా గంజాయికి, మాదక ద్రవ్యాలకు బానిస అయితే వారిని రిహాబిలిటేషన్ సెంటర్ కి తరలించి కౌన్సిలింగ్ చేయాలని తెలిపారు. సైబర్ మోసగాళ్ల బారిన పడి ప్రజలు మోసపోకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని, సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. గెమింగ్, బెట్టింగ్ అప్లికేషన్ లు వాటి ద్వారా జరిగే మోసాలను ప్రజలకు వివరించాలని, వాటి బారిన పడి ప్రజలు మోసపోకుండా ఎప్పటికప్పుడు వారికీ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. యాక్సిడెంట్ మరియు తదితర కేసులలో స్వాధీన పరుచుకున్న వాహనాలను పరిశీలించి, అట్టి వాహనాలను వాహన యజమానులకు అందజేయాలని, స్నిబ్బది ప్రతీ ఒక్కరిని విడివిడిగా వారు నిర్వహించే విధులను గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే వారి యొక్క వ్యక్తిగత సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో ములుగు డిఎస్పి రవీందర్, ఎస్ బి ఇన్స్పెక్టర్ శంకర్, ములుగు సీఐ సురేష్, ములుగు పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ రాజు, ఇతర అధికారులు మరియు పోలీసు సిబ్బందిలు పాల్గొన్నారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న కొండాయివాగు

# రాకపోకలు బంద్

ఐటీడీఏకు కూతవేటులో ఆదివాసీల కష్టాలు

వర్షాకాలం వచ్చిందంటే ఇదే తంతు అంటూ విమర్శలు

ప్రభుత్వాలు మారిన ప్రజల తలరాత మారదా అంటూ ఆరోపణలు

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం జులై 24:**

ఏటూర్ నాగారం మండలంలోని దొడ్ల కొండాయి గ్రామాల మధ్య గల జంపన్న వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో మల్యాల కొండాయి ఐలాపూర్ గ్రామాలకు రాకపోకలు బుధవారం నుండి నిలిచిపోయాయి దీంతో ప్రజలు నాన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు అత్యవసరంగా వైద్య చికిత్స కొరకు కూడా ఇబ్బందులు పడవలసి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ సందర్భంగా కొండాయి మల్యాల గ్రామాల ప్రజలు వర్షాకాలం వచ్చిందంటే ప్రతి సంవత్సరం ఇదే తంతు అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఐటీడీఏ కు కూతవేటులో సుమారు 22 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆదివాసిగ్రామాలకు రవాణా సౌకర్యం కల్పించడంలో అధికారులు విఫలమ వుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.ఐటీడీఏ ఏర్పడి ఇన్ని సంవత్సరాలైనా ఆదివాసీల కష్టాలు తీరటం లేదని ,ప్రభుత్వాలు మారిన ప్రజల కష్టాలు తలరాతలు మారడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో జంపన్న వాగు ఉప్పొంగి పలువురు మృత్యువాత పడిన తర్వాత కూడా అధికారులు పాలకుల నిరక్ష ్యంతో ప్రతి సంవత్సరం వర్షాకాలం అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని గడపవలసి వస్తుందని పలు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .కొండాయి మల్యాల గ్రామాల నుండి మేడారం వరకు అడవి మార్గం గుండా సుమారు పది కిలోమీటర్ల దూరం ఉన్నటువంటి రోడ్డు బురదమయంగా మారడంతో అటు వైపు కూడా ద్విచక్ర వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొందని , అధికారులు ప్రజాప్రతి నిధుల నిరక్ష ్యంతోకనీసం 10 కిలోమీటర్ల రోడ్డును కూడా వేయకపోవడం వల్ల ప్రతి సంవత్సరం వర్షాకాలం వచ్చిందంటే మా బాధలు వర్ణనాహిత మంటూ పలువురుఆవేదన వ్యక్తం చేస్తున్నారు . పలు గ్రామాలకు24 గంటల వ్యవధి రవాణా సౌకర్యం బంద్ కావడంతో అత్యవసర పరిస్థితుల దృష్ట ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం ఆధ్వర్యంలో గురువారం ఉదయం బోట్ సౌక ర్యాన్ని అధికారులు ఏర్పాటు చేశారు. పూర్తిస్థాయిలో ప్రజలకు రవాణా సౌకర్యం ఏర్పాటు చేసేందుకు అధికారులు మరొక బోటును ఏర్పాటు చేయను న్నట్లు అధికారులు తెలిపినట్లు మల్యాల కొండాయి గ్రామస్తులు తెలిపారు. ఏది ఏమైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి రవాణా సౌకర్యం కొరకు శాశ్వతంగా నాణ్యత ప్రమాణాలతో నిర్మాణాలుచేపట్టి ఆదివాసి గ్రామాలకు వీలైనంత త్వరగా రవాణా సౌకర్యాలు కల్పించాలని పలు గ్రామాల ప్రజలు కోరుచున్నారు.

# రామదాసు స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు ఉధృతం చేయాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

**గోవిందరావుపేట:ప్రభాత వార్త :** గోవిందరావుపేట మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వీరపనేని రామదాసు వెంకటసుబ్బమ్మ ఐదవ వర్ధంతి సభ గురువారం నిర్వహించుకోవడం జరిగింది. ఈ సభకు ముందుగా జండా ఆవిష్కరణ సీనియర్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు గుండు సత్యనారాయణ ఆవిష్కరించారు .అనంతరం గోవిందరావుపేట మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ మాట్లాడుతూ రామదాసు స్వాతంత్ర పోరాటంలో, బ్రిటిష్ సామ్రాజ్యవాధానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించి జైలు జీవితం గడిపాడని అనంతరం కృష్ణాజిల్లాలో గన్నవరం తాలూకాలో కమ్యూనిస్టు పార్టీలో సుందరయ్య తో,కలిసి పని చేశాడని అక్కడనుండి గోవిందరావుపేటకు వచ్చిన తర్వాత కూడా ఇక్కడ కమ్యూనిస్టు ఉద్యమాలకు బలోపేతం చేస్తూ, రైతు పోరాటాలు రైతు పండించిన పంటకు గిట్టు బాటు పోరాటాలు నిర్వహించాడని పేర్కొన్నాడు .రామదాసు స్ఫూర్తితో నేడు కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు ,కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని హిందూ మతోన్మాద పోకడలకు వ్యతిరేకంగా లౌకికవాదం ,ప్రజాస్వామ్యం కాపాడాలని అందుకు ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని మోడీ ప్రభుత్వం మత విద్వేషాలు రెచ్చగొడుతూ అన్ని వర్గాల ప్రజలకు వ్యతిరేకంగా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాల తయారు చేస్తూ ధనవంతులు ధనవంతులు చేస్తూ ఈరోజు ఒక్క శాతం పెట్టుబడిదారుల దగ్గర 50 శాతం సంపద పోగు పడిందని 50!! ప్రజల యొక్క ఆదాయము మూడు శాతం ఉన్నదని దేశంలో బిజెపి అయినా గతంలో పరిపాలించిన కాంగ్రెస్ అయినా ఎవరైనా పేద ప్రజలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు .దేశంలో నేడు విద్యా వైద్యం ప్రజలకు అందుబాటు లేకుండా కొనుక్కుంటే వచ్చే విధంగా ఉన్నదని ,అదే కమ్యూనిస్టు పార్టీ దేశాలలో ప్రజలందరికీ విద్యా వైద్య ఉచితంగా ఉన్నదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి ఏ హామీ నెరవేర్చలేదని మహిళలకు 2500 ఇస్తామని, వ్యవసాయ కార్మికులకు 12000 ఇస్తామని ,రైతుల రుణమాఫీ కూడా అందరికీ వర్తించలేదని ఇట్లా అనేక హామీలు అమలు చేయడం లేదని పేర్కొన్నారు0. సిపిఎం పార్టీ కార్యకర్తలు స్థానిక సమస్యలు తీసుకొని ఆగస్టు, సెప్టెంబర్ లో పనిచేయాలని పేర్కొన్నారు.సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బండారు రవికుమార్ , రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి , డిజి నర్సింగ్ రావు , జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వెంకట్ రెడ్డి ,పొదిళ్ల చిట్టిబాబు ,ఎండి దావూద్ కొప్పుల రఘుపతి ,ధ్యానం వాసు ,జిల్లా కమిటీ సభ్యులు తీగల ఆదిరెడ్డి సోమ మల్లారెడ్డి, కుమ్మరి శ్రీను, గొంది రాజేష్, దుగ్గి చిరంజీవి, జజ్జరి దామోదర్ ,బచ్చల కృష్ణ బాబు ,కట్ల నర్సింహ చారి, గుండు రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

చెన్నారావుపేట, జూలై 24, ప్రభాతవార్త



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు మండల కేంద్రం చెన్నారావుపేటలో గురువారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను పురస్కరించుకొని మండల పార్టీ అధ్యక్షులు బాల్నె వెంకన్న ఆధ్వర్యంలో ప్రధాన కూడలిలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం అధ్యక్షుడు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జక్క అశోక్, సొసైటి చైర్మన్ చింతకింది వంశీ, మండల అధికార ప్రతినిధి కందికృష్ణచైతన్యరెడ్డి, ఉపాధ్యక్షులు కుసుమ నరేందర్, చెరుకుపల్లి విజేందర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్లు అనుముల కుమారస్వామి, కొండవీటి ప్రదీప్‌కుమార్, అమ్ము రాజేష్, ప్రధాన కార్యదర్శి భూక్య రవీందర్‌నాయక్, మాదాసి శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు హంస విజయరామరాజు, కుండె మల్లయ్య, కిషన్‌నాయక్, ఎండి.రఫి, కార్యదర్శి సాదు నర్సింగరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు సాంబయ్య, మూడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణి

చెన్నారావుపేట, జూలై 24, ప్రభాతవార్త



మండల కేంద్రం చెన్నారావుపేటలో బాధితునికి కాంగ్రెస్ నాయకులు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును అందించారు. గ్రామానికి చెందిన బూషబోయిన సతీష్ ఇటీవలే అనారోగ్యానికి గురయ్యాడు. వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో బాధితునికి రూ.18వేల చెక్కుల మంజూరి అయింది. అట్టి చెక్కును బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబోయిన రమేష్‌యాదవ్ వారి కుటుంబానికి అందించి భరోసా కల్పించారు. తాళ్లపెల్లి నర్సయ్యగౌడ్, మెంతుల రమేష్, చెవ్వ వెంకన్న, కృష్ణారెడ్డి, గుగులోతు రవినాయక్, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు లక్క రాజు, గుగులోతు నాని, కోల విజయ్, తోట శ్రీను, సమ్మయ్య, వనపర్తి శోభన్, షైడి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల సంక్షేమానికి తగిన ప్రాధాన్యత

చెన్నారావుపేట, జూలై 24, ప్రభాతవార్త

పార్టీలో చేరిన కార్యకర్తల సంక్షేమానికి ఎల్లప్పుడు తమవంతు పూర్తి సహకారం ఉంటుందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోవుల రాణా ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండలంలోని కోనాపురం కాల్‌నాయక్‌తండా గ్రామానికి చెందిన పలువురు కార్యకర్తలు ఈదుల ప్రశాంత్, లావుడ్య సుమన్, లావుడ్య వెంకటేష్, గుగులోతు వీరన్న, బానోతు రమేష్, బానోతు నవీన్‌లు బిజెవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు ఆధ్వర్యంలో గురువారం బిజెపిలో చేరారు. వారికి రాణా ప్రతాప్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండా గ్రామం అనే తేడా లేకుండా పార్టీ క్రమేణా బలపడుతుందన్నారు. దీంతో కార్యకర్తలు నాయకులంతా ఐక్యతను చాటుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు దామెరుప్పుల శేఖర్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు దుంకవుడ్య రంజిత్, మండల ప్రధాన కార్యదర్శి మురహరి విజయ్, కీసరి సాంబరాజు, గుగులోతు వీరు, బానోతు రాజు, మహేందర్, కృష్ణ, రోహిత్ తదితరులు ఉన్నారు.



## అనాధికార మీసేవా కేంద్రాల బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

చెన్నారావుపేట, జూలై 24, ప్రభాతవార్త



మండల కేంద్రం చెన్నారావుపేటలో అనాధికారికంగా నడుస్తున్న మీ సేవా కేంద్రాలపై చర్యలు తీసుకోవాలని మీసేవా నిర్వాహకుడు మేరుగు కృష్ణమూర్తి అన్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కు దీనిపై ఫిర్యాదు చేయడం జరిగిందని కృష్ణమూర్తి పేర్కొన్నారు. అక్కల్‌చెడ గ్రామానికి చెందిన పల్లె సమగ్ర కేంద్రం సెంటర్ కోడ్ 0ఎస్ఎస్213104-1ను చెన్నారావుపేటకు చెందిన ఒ వ్యక్తి వాడుతున్నాడన్నారు. గత 80 ఏండ్లుగా ఇదే దందా కొనసాగుతుందన్నారు. దీనిపై అధికారులు విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు.

## మాకామాఖ్య అమ్మవారి దేవాలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట, జూలై 24, ప్రభాతవార్త



అస్సాం రాష్ట్రం గుహవాటిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మాకామాఖ్య అమ్మవారి దేవాలయాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి గురువారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అధికారులు ఘనమైన స్వాగతం పలికారు. అర్చకులు, ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు.

## దుగ్గొండిలో కేటిఆర్ జన్మదిన వేడుకలు

దుగ్గొండి, జూలై 24, ప్రభాతవార్త



మండల కేంద్రంలో మాజీ మంత్రి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలు ఘనంగా గురువారం నిర్వహించారు. ముందుగా కేక్‌ను కట్ చేసి పండ్లు, మిఠాయిలను పలువురికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ గ్రామాన బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రతి కార్యకర్త నిరంతరం సైనికుడిలా పాటుపడాలన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ పొన్నం మొగిళి, మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, బిఆర్ఎస్ పార్టీ నర్సంపేట నియోజకవర్గ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్, సొసైటి చైర్మన్ ఊరటి మైపాల్‌రెడ్డి, నాయకులు, జనార్ధన్‌రెడ్డి, శంకేషి కమలాకర్, సింగతి రాజన్న, వంగేటి అశోక్, పెండ్యాల రాజు, కామిశెట్టి ప్రశాంత్, మేర్గు రాంబాబు, కూస రమేష్, నగనబోయిన తిరుపతియాదవ్, సుమన్, రమేష్, తోటకూరి రాజు, గుండెకొరి రంగారావు, బండి జగన్నాథం, యాదగిరి సుధాకర్, ముదురకోల కృష్ణ, కొంగర రవి, యాదగిరి మధు, కక్కెర్ల ప్రమోద్, తితరులు పాల్గొన్నారు.

## మంగళితండాలో ఘనంగా తీజ్‌వేడుకలు

దుగ్గొండి, జూలై 24, ప్రభాతవార్త



మండలంలోని మంగళి తండాలో తీజ్‌వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా మహిళలు గోదుమ గింజలతో మొలకెత్తిన వాటిని ఒక ప్లేటులో పేర్చుకొని దేవునికి సమర్పించి వేడుకుంటారు. ఈ సంవత్సరం వర్షాలు బాగా కురిసి చెరువులు సమృద్దిగా నిండి రైతుల పంటలు బాగా పండాలని దేవున్ని వేడుకుంటారు. మహిళలు ఆటపాటలతో అలరింప చేస్తారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దారావత్ రాజయ్య, గ్రామ మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.




## గంజాయి తరలిస్తున్న ముగ్గురి యువకుల అరెస్ట్

-వారి వద్ద నుండి 1.31కిలోల గంజాయి స్వాధీనం

-వివరాలు వెల్లడించిన కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి

-ముగ్గురు యువకులు ఐటీఐ విద్యార్థులే..!

-అందరూ ఒకే సామాజిక వర్గానికి చెందిన వారే..

కాళేశ్వరం, జూలై 24, ప్రభాతవార్త

రెండు ద్విచక్ర వాహనాలపై ముగ్గురు యువకులు గంజాయితో ప్రయాణం చేస్తుండగా కాళేశ్వరం పోలీసులు మాటు వేసి పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాల మేరకు..బుధవారం కాళేశ్వరం ఎస్సై గన్‌రెడ్డి తమాషా రెడ్డి పోలీసు సిబ్బందితో కలిసి కాళేశ్వరం అంతర్ రాష్ట్ర వంతెన వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా మహారాష్ట్ర నుండి కాళేశ్వరం మీదుగా భూపాలపల్లికి రెండు ద్విచక్ర వాహనాలపై వెళ్తున్న ముగ్గురు వ్యక్తులైన కొరళ్ల అంజనీ కుమార్, రొద్ద జశ్వంత్, మట్ల అఖిల్‌లు పోలీసు వాహనాన్ని చూసి అనుమానస్పదంగా పారిపోయేందు ప్రయత్నం చేశారని తెలిపారు. దీంతో అక్కడే ఉన్న సిబ్బందితో అట్టి రెండు వాహనాలతో పాటు ముగ్గురు వ్యక్తులను పట్టుకొని విచారించి, బైకులను తనిఖీ చేయగా వారి వద్ద ఒక బ్యాగులో ప్యాకెట్ సంచిలో గంజాయి గుర్తించినట్లు కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి తెలిపారు. స్వాధీనం చేసుకున్న అట్టి గంజాయి ప్యాకెట్‌ను తూకం వేయగా 1.314కిలోలు ఉందని తెలిపారు. దీంతో అట్టి వ్యక్తులను కస్టడీకి తీసుకొని విచారించి వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కాగా గురువారం వారిపై చట్టరీత్యా చర్య కోసం భూపాలపల్లి కోర్టులో హజరుపరుచగా జడ్జీ జ్యూడిషియల్ రిమాండ్ విధించినట్లు తెలిపారు.

-ఈసందర్భంగా కాళేశ్వరం ఎస్సై జి.తమాషా రెడ్డి మాట్లాడుతూ..యువత మాదక ద్రవ్యాలకు బానిసలై వారి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని అన్నారు. అంతేగాకుండా ఇలాంటి గంజాయి, గుట్కా లాంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని అన్నారు. ఎవరైనా సరే చట్ట వ్యతిరేకమైన అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా సరే చట్టపరంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని మెపా పరామర్శ

దుగ్గొండి, జూలై 24, ప్రభాతవార్త

మండలంలోని చాపలబండ గ్రామానికి చెందిన సోనబోయిన శాంతమ్మ అనారోగ్యంతో గురువారం మృతిచెందారు. మెపా ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రార్థీవ దేహానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మెపా ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెసనల్స్ అసోసియేషన్ తెలంగాణ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ఎలా మృతిచెందారు, కుమారులు సోనబోయిన ఎల్లయ్య, రాములను అడిగి తెలుసుకున్నారు. మెపా మండల ప్రధాన కార్యదర్శి జెటబోయిన రాజేందర్, ఉపాధ్యక్షుడు సంకెళ్ల స్వామి, కమలాకర్, రాజు, ఇటుకాల స్వామి, సోనబోయిన కొమురయ్య, బోనగిరి రమేష్, రాసమల్ల రవి, బోనగిరి రామ్‌నర్సయ్య, సోనబోయిన అంకుష్, బొగ్గుల బిక్షపతి, అంబాటి అనిత, రాజబాబు, బొగ్గుల పోతరాజు, మల్లేషం, పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పదోన్నతులు బదిలీల షెడ్యూల్ ప్రకటించాలి

నర్సంపేట, జూలై 24, ప్రభాతవార్త

ఉపాధ్యాయుల పదోన్నతులు బదిలీల షెడ్యూల్ ప్రకటించాలని యుఎస్‌పిసి నేతలు మహ్మద్ రాయబోస్, ఎస్.కే.సర్దార్‌లు అన్నారు. గురువారం నర్సంపేట తహసీల్దార్‌కు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పరిష్కరించవలసిన సమస్యలతో పాటు ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు షెడ్యూలు ప్రకటించి వెంటనే నిర్వహించాలన్నారు. 40మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేవిధంగా జీవో 25ను సవరించాలన్నారు. తరగతికో ఉపాధ్యాయుడిని నియమించాలన్నారు. పిఆర్‌సి నివేదికను తెప్పించుకొని 2023 నుంచి దానిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. యూఎస్‌పిసి నేతలు మహ్మద్ రాయబోస్, ఎస్‌కే. సర్దార్, ఈదుల వీరస్వామి, కొర్ర రమేష్, కూనమల్ల కొమ్మాలు, నందగోపాల్, శోభన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

-నాయబ్ తహశీల్దార్ సందీప్

-కస్తూరిబా పాఠశాల ఆకస్మిక తనిఖీ

మహాముత్తారం, జూలై 24, (ప్రభాతవార్త



విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని మహాముత్తారం నాయబ్ తహశీల్దార్ సందీప్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం మహాముత్తారం మండలకేంద్రంలోని కస్తూరిబా గాంధీ గురుకుల బాలికల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాల సిబ్బందికి పరిసరాల పరిశుభ్రత గురించి, వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తగు సూచనలు చేశారు. అదేవిధంగా విద్యార్థుల నుండి సలహాలు తీసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. తనిఖీల్లో నాయబ్ తహశీల్దార్ సందీప్‌తో పాటు గిర్దావర్ బానోత్ భాస్కర్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## స్వామివారిని దర్శించుకున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి

కాళేశ్వరం, జూలై 24, (ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారిని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సిహెచ్. రమేష్ బాబు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా వారికి ఆలయ అర్చకులు మర్యాదపూర్వక పూర్ణకుంభ స్వాగతం పలికారు. స్వామివారి ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు చేశారు. శుభానందదేవి ఆలయంలో కుంకుమార్చన చేసి, పూజలు నిర్వహించారు. వారికి ఉప ప్రధాన అర్చకులు పనకంటి ఫణీంద్రశర్మ స్వామి వారి శేష వస్త్రములు, తీర్థ ప్రసాదములు అందజేసి ఆశీర్వచనం చేశారు. వారి వెంట కాళేశ్వరం ఎస్సై గన్‌రెడ్డి తమాషా రెడ్డి, ఆలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పాఠశాలలో లైబ్రరీ యొక్క ఆవశ్యకతపై శిక్షణ

కాటారం, జూలై 24, (ప్రభాతవార్త



పాఠశాలల లైబ్రరీ యొక్క ఆవశ్యకతను విజయవంతం చేసేందుకు గాను గురువారం ఒక్క రోజు పాఠశాలల ఉపాధ్యాయులకు చింతకాని ఉన్నత పాఠశాలలో శిక్షణా సమావేశాన్ని నిర్వహించారు. ప్రతి పాఠశాలలో ఒక లైబ్రరిని ఏర్పాటు తప్పనిసరి చేస్తూ, ప్రతి రోజు ఒక పీరియడ్ లైబ్రరీకి కేటాయిస్తూ, దాని నిర్వహణ కోసం ఉపాధ్యాయులకి ప్రాముఖ్యయత, తరగతి అన్వాయం, పిల్లలచే పుస్తక పఠన వ్యూహాలు నిర్వహణ కోసం శిక్షణ ఇచ్చారు. శిక్షణ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శైలజ, ఆర్పీలు సత్యనారాయణ, గీత, పరమేశ్వర్, మోహన్, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## చిల్డ్రన్స్ పార్కును పరిశీలించిన జిల్లా కలెక్టర్

కాటారం, జూలై 24, (ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలోని ఏర్పాటు చేసిన చిల్డ్రన్స్ పార్కును గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. చిన్నారులు ఆడుకునేందుకు ఆట వస్తువులను కూడా అందుబాటులో ఉంచాలని సూచించారు. ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. త్వరలోనే మంత్రి శ్రీధర్‌బాబు చిన్నారుల పార్కును ప్రారంభించి అందుబాటులోకి తేనున్నట్లు తెలిపారు. ప్రక్కన ఉన్న ఖాళీ స్థలంలో బ్లాక్ ప్లాంటేషన్ చేపట్టేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. వారివెంట కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డీఆర్డీఓ బాలకృష్ణ, తహశీల్దార్ ఏ.నాగరాజు, ఎంపిడిఓ అడ్డూరి బాబు, మండల పంచాయతీ అధికారి పిల్లి వీరస్వామి, కాటారం పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ షఫీర్ ఖాన్, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు

-గోదావరికి పోటెత్తుతున్న వరద నీరు

కాళేశ్వరం, జూలై 24, (ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. కురుస్తున్న వర్షాలకు గాను కాళేశ్వరంలోని గోదావరి నది వరదనీటితో పోటెత్తి కళకళలాడుతుంది. ఎగువన కురుస్తున్న వర్షాలతో ప్రాణహిత నది నిండుకుండల ప్రవహిస్తుండడంతో మేడిగడ్డ బ్యారేజ్ వద్ద అధికారులు 85 గేట్లు ఎత్తివేసి నీటిని దిగువకు వదిలేస్తున్నారు.

## కాళేశ్వరంలో నేటి నుండి శ్రావణ శోభ

-శివనామ స్మరణతో మారు మ్రోగనున్న కాళేశ్వర క్షేత్రం

-ఆలయానికి పోటెత్తనున్న భక్తులు

-నేటి నుండి శ్రావణ మాసం ప్రారంభం

-ప్రత్యేక పూజలతో కళకళలాడనున్న క్షేత్రం

-ఏర్పాట్లు చేసిన ఆలయ యంత్రాంగం

కాళేశ్వరం, జూలై 24, (ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి ఆలయానికి నేటి నుండి శ్రావణ శోభ సంతరించుకుంటుంది. వేకువజాము నుండే భక్తులు పుణ్య స్నానాలచరించేందుకు నేటి నుండి కాళేశ్వరంకు రానున్నారు. తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు వస్తుంటారు. ఇప్పటికే ఆలయ అధికారులు, సిబ్బంది శ్రావణ మాసంకు సంబంధించిన ప్రత్యేక పూజలు, ఇతరత్రా ఏర్పాట్లను పూర్తిచేశారు. కురుస్తున్న వర్షాల నేపథ్యంలో గోదావరి పరవళ్ల తొక్కుతుంది. దీంతో గోదావరి జల కళతో భక్తులకు దర్శనమిస్తుంది.






## అత్యవసర సమయంలో అప్రమత్తంగా ఉండాలి

108 జిల్లా మేనేజర్ మెరుగు నరేష్ యాదవ్

మల్హర్ రావు, జూలై 24, (ప్రభాతవార్త




మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలోని 108 అంబులెన్స్ ను గురువారం జిల్లా మేనేజర్ మెరుగు నరేష్ యాదవ్ తనిఖీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అందులో ఉన్నటువంటి మెడిసిన్స్ మెడికల్ ఎక్విప్మెంట్స్ వెరిఫై చేసి వర్కింగ్ కండిషన్ చెక్ చేయడం జరిగింది అదే విధంగా రికార్డ్స్ లను పరిశీలించి గడచిన మూడు నెలల పనితీరుపై సిబ్బందితో చర్చించడం జరిగింది. ఎప్పటికప్పుడు మెడిసిన్స్ అప్డేట్ చేసుకుంటూ అందుబాటులో ఉంచుకొని కాల్ రాగానే తొందరగా బయలుదేరాలని మండల ప్రజలకు అందుబాటులో ఉండాలని, సిబ్బందికి సూచనలు చేయడం జరిగింది. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవలసినటువంటి జాగ్రత్తగా గురించి కూడా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ భాస్కర్ మరియు పైలెట్ సంపత్ పాల్గొన్నారు.

## ఎడ్లపల్లి షిర్డీ సాయిబాబా ఆలయంలో శిఖర కలశ స్థాపన మహోత్సవం

షిర్డీ నుండి హాజరుకానున్న శ్రీశ్రీశ్రీ స్వామి

కాశికానందజీ మహారాజ్ ముఖ్య అతిథులుగా షిర్డీ

సంస్థాన్ ట్రస్ట్ మాజీ సభ్యులు మహేంద్ర

గణపతి రావు షెల్కే పాటిల్,

శ్రీమతి సురేఖ మహేంద్ర షెల్కే పాటిల్

మల్హర్ రావు, జూలై 24, (ప్రభాతవార్త



మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలోని షిర్డీ సాయిబాబా ఆలయంలో ఈ నెల 27 ఆదివారం రోజున శిఖర కలశ ప్రతిష్ఠాపనోత్స వాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ శిఖర ప్రతిష్ఠాపన కార్యక్రమానికి షిర్డీ నుండి ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీశ్రీ స్వామి కాశికానందజీ మహారాజ్ హాజరై శిఖర కలశ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తారని అదేవిధంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా షిర్డీ సంస్థాన్ ట్రస్ట్ మాజీ సభ్యులు మహేంద్ర గణపతి రావు షెల్కే పాటిల్, వారి సతీమణి శ్రీమతి సురేఖ మహేంద్ర షెల్కే పాటిల్ రానున్నారు. అనంతరం షిర్డీ నుండి వచ్చిన ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీశ్రీ స్వామి కాశికానందజీ మహారాజ్ ఆధ్వర్యంలో ఆ సాయినాధుడికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేయనున్నారు. శిఖర కలశ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి సాయిబాబా భక్తులు అధిక సంఖ్యలో తరలి రానుండడంతో గ్రామస్తులు, నిర్వాహకులు భక్తుల సౌకర్యాల కోసం అన్ని ఏర్పాట్లు చేశారు. శిఖర కలశ ప్రతిష్ఠాపన కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

## విద్యార్థులు సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి

మల్హర్ రావు, జూలై 24, (ప్రభాతవార్త

మండలంలోని మల్లారం గ్రామపంచాయతీ పరిధిలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ను మండల తహసిల్దార్ రవికుమార్ గురువారం సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాలయం లోని వంటగదిని మరియు పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సీజనల్ వ్యాధుల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించి ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులతో ముచ్చటించిన తహసిల్దార్ వారికి అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

## తెలంగాణకు భవిష్యత్ ఆశా కిరణం కేటీఆర్

*జూలై 24, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రివర్యులు, సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో గురువారం రోజున ఘనంగా నిర్వహించారు. కేటీఆర్ బర్డే సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా దాస్యం విజయ్ భాస్కర్ మాట్లాడుతూ... ఉద్యమ నేత తెలంగాణ అభివృద్ధి ప్రదాత కెసిఆర్ అడుగుజాడల్లో నడుస్తూ... తెలంగాణకు భవిష్యత్ ఆశా కిరణం కేటీఆర్ అని కొనియాడారు. కేటీఆర్ జన్మదిన సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు సైతం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేటీఆర్ నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు సైతం నిర్వహించామని అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రధాన కూడల్లో బీఆర్ఎస్ శ్రేణులు కేక్ కటింగ్, అన్నదానం , వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్



సోదా కిరణ్, మాజీ కార్పొరేటర్ ఉడతల సారంగపాణి, సీనియర్ నాయకులు తాళ్లపెల్లి జనార్ధన్ గౌడ్, జానకిరాములు, సల్వాజీ రవీందర్రావు, ఇమ్మడి రాజు, సదాంత్, కోటిలింగం, కోటేశ్వర్ రావు (చిన్న )సౌరం రఘు, యాకుబ్, మహేందర్, దేవమ్మ, భిక్షపతి, గౌస్ ఖాన్, బచ్చు అనిల్ కుమార్, ఉదిత్, కిషోర్, యువనాయకులు ఆర్కే నరేంద్ర, మంద సృజన్, తెలంగాణ శ్రవణ్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి వ్యాసరచన పోటీల్లో మొదటి బహుమతి అందుకున్న కే డి సి విద్యార్థిని

*జూలై 24 ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

ఆర్టీసీలో మహాలక్షి ్మ పథకం డిసెంబర్ 9, 2023 న పథకం ప్రవేశపెట్టబడింది. ఈ మహాలక్షి ్మ పథకం డిసెంబర్ 9. 2023 నుండి జూలై 23, 2025 వరకు 200 కోట్ల మంది మహిళా ప్రయాణికులు ఈ పథకం ని ఉపయోగించుకోవడంతో ఆర్టీసీ సంస్థకు 6680 కోట్ల ఆదాయం వచ్చింది. ఈ సందర్భంగా ఆర్టీసీ యాజమాన్యం బుధవారం రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్టాండ్లు, డిపోలలో సెలబ్రేషన్స్ జరపాలని నిర్ణయించి సెలబ్రేషన్స్ సందర్భంగా మహిళలకు, స్కూల్ విద్యార్థినిలకు వ్యాసరచన పోటీలు, ఉపన్యాస పోటీలు ఏర్పాటు చేశారు. ఆర్టీసీ వారు ఏర్పాటుచేసిన వ్యాసరచన పోటీల్లో కాకతీయ ప్రభుత్వ కళాశాల అటానమస్ జాతీయ సేవా పథకం యూనిట్ 3 వాలంటీర్ల ద్వారా ఈ వ్యాసరచన పోటీల్లో విద్యార్థినిలు పాల్గొన్నారు. వారిలో బీకాం ద్వితీయ సంవత్సరం కంప్యూటర్స్ చదువుతున్న బి. సరస్వతి మొదటి బహుమతి అందుకున్నది. ఈ సందర్భంగా బుధవారం హన్మకొండ బస్టాండ్ లో 200 కోట్ల మంది మహిళలు ఈ పథకాన్ని ఉపయోగించుకున్న సందర్భంగా ఏర్పాటుచేసిన మహాలక్షి ్మ పథకం సంబరాల సెలబ్రేషన్ లో మొదటి బహుమతి అందుకున్న బి. సరస్వతికి హన్మకొండ ఆర్డిఓ రమేష్ రాథోడ్



చేతులమీదుగా బహుమతి అందుకున్నది. మొదటి బహుమతి అందుకున్న సందర్భంగా బి. సరస్వతి తన అనుభవాన్ని చెబుతూ తను తొర్రూర్ నుంచి ప్రతిరోజు కాకతీయ ప్రభుత్వ కళాశాల హనుమకొండకు ప్రతిరోజు వచ్చి వెళ్తానని, నాకు ఈ మహాలక్షి ్మ పథకం చాలా ప్రయోజనం కలిగిస్తుందని తెలియజేసింది. ఈ పథకం వలన తనకు, తన తల్లిదండ్రులకు ఆర్థికంగా ఎంతో ఉపయోగకరంగా ఉందని, ఈ పథకం ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ గంగిశెట్టి శ్రీనివాస్ వాలంటీర్లతో కలిసి హాజరైనారు. మొదటి బహుమతి గెలుచుకున్నందుకు బి సరస్వతిని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ గుర్రం శ్రీనివాస్ ,వాణిజ్య శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ రాజశేఖర్, వైస్ ప్రిన్సిపల్స్ రజనీలత, డాక్టర్ ఇందిర, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ రవికుమార్

## శైవక్షేత్ర సందర్శన భక్తులకు శ్రావణ మాస సందర్భంగా ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సులు

### ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను

*జూలై 24, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

: శ్రావణమాసం సందర్భంగా శైవ క్షేత్రాలను సందర్శించే భక్తుల కోసం ప్రత్యేక పంచారామ దర్శన యాత్రకు సూపర్ లగ్జరీ బస్సులు నడుపుతున్నట్లు ఆర్టిసి వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను ఒక ప్రకటనలో శైవక్షేత్ర భక్తులకు తెలియజేశారు.శ్రావణ మాసంలో భక్తులు శైవ క్షేత్రాలను దర్శించుకోవడం ప్రశస్తి. దీనికి అనుగుణంగా భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సు సర్వీసులను అందుబాటులో ఉంచామని అన్నారు. జూలై 27 తేదీ న హన్మకొండ బస్సు స్టేషన్ నుండి ప్రత్యేక పంచారామ దర్శన యాత్ర కు సూపర్ లగ్జరీ బస్సు నడుపుతున్నామని అన్నారు. ఈ యాత్రలో భక్తులు ఆంధ్రప్రదేశ్ లోని ప్రసిద్ధి చెందిన పంచారామ క్షేత్రాలు అయిన అమరావతి అమరలింగేశ్వర స్వామి, భీమవరం శ్రీ సోమేశ్వర స్వామి, పాలకొల్లు క్షీ ర లింగేశ్వర స్వామి, ద్రాక్షారామం భీమేశ్వర స్వామి, సామర్లకోట కుమార్ రామ భీమేశ్వర ఆలయం దర్శించు కోవచ్చును.



ఒకే రోజు ఐదు శైవ క్షేత్రాలను దర్శించుకోవడం ద్వారా భక్తులు చాలా ఆధ్యాత్మిక అనుభవాలు పొందవచ్చు. ప్రతి క్షేత్రం ప్రత్యేకమైన ఉత్సవాలు, పూజలు, మరియు అనేక దివ్య కథలతో నిండివుంటాయి. ఈ యాత్ర ఆదివారం సాయంత్రం 06.00 గంటలకు హన్మకొండ బస్సు స్టేషన్ నుండి ప్రారంభమై సోమవారం అన్ని క్షేత్రాల దర్శనం అనంతరం తిరిగి మంగళవారం ఉదయము హన్మకొండ చేరుకుంటుంది అని అన్నారు. సూపర్ లగ్జరీ సర్వీస్ చార్జీల వివరములు పెద్దలకు రూ.2300 మరియు పిల్లలకు రూ.1400 భక్తులు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ రీజినల్ మేనేజర్ డి.విజయ భాను ఒక ప్రకటనలో భక్తులను కోరారు.ఈ ప్యాకేజీకి సంబందించిన పూర్తి సమాచారం కోసం. టికెట్ బుకింగ్ కొరకు 9063407493 , 7780565971, 9866373825, 9959226047 ఫోన్ నంబర్లను సంప్రదించగలరు అని టీ జి ఎస్ ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను తెలిపారు.




## ఎండి గారు మాకు ఎక్స్టెన్షన్ ఇవ్వండి

*జులై 24, ప్రభాతవార్త.*

హన్మకొండ టౌన్ :ఎండి గారు మాకు ఎక్స్టెన్షన్ ఇవ్వండి అంటూ ఆర్టిసి ఉద్యోగులు ఒక ప్రకటనలో కోరారు. వివరాల్లోకెళ్తే 2007 సంవత్సరంలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాల కొరకు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ ఉద్యోగులు డిపార్ట్మెంటల్ టెస్ట్ రాయడం జరిగింది. దానిలో భాగంగా వరంగల్ రీజియన్ లో కూడా అనేకమంది ఎగ్జామ్ రాయడం జరిగింది. అనంతరం ఎగ్జామ్ పాస్ అయిన ఉద్యోగులకు కొంతమందికి జూనియర్ అసిస్టెంట్ గా పోస్టింగ్ ఇవ్వడం జరిగింది. ఆ బ్యాచ్ లో ఇంకా చాలామందికి జూనియర్ అసిస్టెంట్ పోస్టులు ఇవ్వకుండా సుమారు 18 సంవత్సరాలు పెండింగ్లో పెట్టి ఈ నెల 27న స్కిల్ టెస్ట్ లు రాయాలంటూ వారిని ఆదేశించడం జరిగింది. కానీ పాస్ అయిన ఉద్యోగులలో కొంతమందికి జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాలు ఇచ్చి తిరిగి 18 సంవత్సరాల తర్వాత స్కిల్ టెస్ట్ లు పెట్టడం సబబు కాదని మాకు జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాలు ఇచ్చి అవసరమైతే ట్రైనింగ్ కి పంపించాలని, అంతేగాని స్కిల్ టెస్ట్ లంటూ, కంప్యూటర్ టెస్ట్ లంటూ పెట్టడం నిబంధనలు విరుద్ధంగా జరుగుతుందని వారి ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 20 అన్న స్కిల్ టెస్ట్ ఆర్టీసీ యాజమాన్యం స్పీడ్ టెస్ట్ కండక్ట్ చేసింది. ఈ విషయమై సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వారికి జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాలు ఇచ్చి కొత్తగా ఎగ్జామ్ రాసిన వారికి మాత్రమే టెస్ట్ పెట్టాలని వారికి మాత్రం ఎక్స్టెన్షన్ ఇవ్వాలని కోరుతున్నారు.

## శాయంపేట లో అంబరాన్ని అంటిన కెటిఆర్ జన్మదిన వేడుక.

*శాయంపేట, జులై 24, (ప్రభాతవార్త)*



శాయంపేట లో మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకను ఆ పార్టీ నాయకులు అంగరంగ వైభవంగా అంబరాన్ని అంటేట్టు నిర్వహించారు.ఈ మేరకు గురువారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేటీఆర్ ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ, తెలంగాణ ప్రజలకు ఎంతో సేవ చేయాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో వంగల నారాయ రెడ్డి మారేపల్లి మోహన్,లక్ష్మారెడ్డి, దూదిపాల తిరుపతిరెడ్డి,మారపల్లి నందం, మేకల శ్రీనివాస్, గాదె రాజేందర్, మేకల వెంకటేశ్వర్లు,సవాసి రమేష్, లక్ష ్మణ్, గంట శ్యాంసుందర్ రెడ్డి, మొహిబుద్దిన్, వలపదాస్ చంద్రమోళి,గడిపే విజయ్, ధైనంపల్లి సుమన్, కొమ్ముల శివ, రంగు మహేందర్,మండల సోషల్ మీడియా కన్వీనర్ దాసి శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ల కనుసన్నల్లో మోదీ ప్రభుత్వం

*బీబీనగర్, జులై 24 ప్రభాతవార్త:*

నాడు దేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా క్విట్ ఇండియా నినాదంతో జరిగిన పోరాట స్ఫూర్తితో నేడు మోడీ ప్రభుత్వ అనుకూలమైన కార్పొరేట్స్ కు వ్యతిరేకంగా ఆగస్టు నెలంత దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న కిట్ కార్పొరేట్స్ కార్యక్రమంలో పేదలు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు, కర్షకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ పిలుపునిచ్చారు.గురువారం మండల కేంద్రంలోని పి.ఆర్.జి ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలకు ముఖ్యఅతిథిగా బి.వెంకట్ పాల్గొని మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం చాలా దారుణంగా కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవసాయ రంగంలో మార్పులు తెచ్చి దేశ సంపదను వారికి దోచిపెట్టే విధంగా కీలకమైన వ్యవసాయ రంగాన్ని కాజేయడానికి ప్రయత్నిస్తుందని విమర్శించారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలు, పేదల సంపదను దోచుకుంటున్న కార్పొరేట్లను తరిమికొట్టి, వ్యవసాయ రంగాన్ని కాపాడుకొని, గ్రామీణ పేదలను రక్షి ంచుకుందామని పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం బహుళ జాతి కంపెనీలకు తలొగ్గి మన వ్యవసాయాన్ని దివాళి తీహించాలనే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అమెరికా ట్రంప్ ప్రభుత్వానికి బార్లు తెరిచి వారి యొక్క వ్యవసాయ ఉత్పత్తులను మన దేశంలో ప్రవేశపెట్టడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు మనదేశంలోకి వస్తే ఇక్కడ మన రైతులు పండించే గోధుమలు, మొక్కజొన్న ఇతర వ్యవసాయ ఉత్పత్తులను కొనే నాథుడు ఉండడని దీనివలన మన ఆహార భద్రతకే ముప్పు ఏర్పడే పరిస్థితి ఉందని అన్నారు. దీనిని ప్రజలందరూ తిప్పి కొట్టాలని సూచించారు. మరోపక్క ఆహార భద్రతలో భాగంగా ఇప్పుడు ఇస్తున్న సరుకులను ఇవ్వకుండా నగదు బదిలీని చేయాలని చూస్తున్నాడని దీని ద్వారా అంబానీ అదాని ఆస్తులను మరింత పెంచడానికి మోడీ ప్రయత్నాలు కొనసాగిస్తున్నడని విమర్శించారు. దేశంలో 25 కోట్ల ఫుడ్ కార్డులు, 85 కోట్ల మంది లబ్ధిదారులు ఉన్నారని వీరందరికీ వ్యవసాయ రంగంలోకి కార్పొరేట్ శక్తులు వస్తే నష్టం జరుగుతుందని తెలిపారు. రైతులు, కౌల్ రైతులు దానిమీద ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ కూలీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. దేశంలో మోడీ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కూడా ఎత్తివేయడానికి కుట్రలు చేస్తున్నారని కొలతల ద్వారా కూలీలకు డబ్బులు చెల్లిస్తున్న మోడీ ప్రభుత్వం ఎందుకు రోజుకు రెండుసార్లు పని ప్రదేశంలో కూలీలను ఫోటో తీయాలని విధానాన్ని ప్రవేశపెట్టారని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఆ విధానాన్ని రద్దుచేసి సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి రోజు కూలీ 800 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీటి సాధన కోసం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఐక్య ఉద్యమాలు చేపడతామని అందుకు అన్ని వర్గాల ప్రజలు ప్రజా సంఘాలు కలిసి రావాలని వెంకట్ పిలుపునిచ్చారు.ఈ సమావేశాల్లో రాష్ట్ర అధ్యక్షులు జి. నాగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు రాష్ట్ర ఆఫీస్ బెరర్స్ బుర్రి ప్రసాద్, బొప్పని పద్మ, నారీ ఐలయ్య, పొన్నం వెంకటేశ్వరరావు, కొండమడుగు నర్సింహ, ములకలపల్లి రాములు, జగన్, జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు, సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య, గంగాదేవి సైదులు, రాచకొండ రాములమ్మ, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిరుపంగి స్వామి, కూకుట్ల చొక్కాకుమారి, పల్లెర్ల అంజయ్య, జిల్లా కమిటీ సభ్యులుగాడి శ్రీనివాస్, కొండాపురం యాదగిరి, దొడ్డి బిక్షపతి నాయకులు ఎరుకల బిక్షపతి, మేకల బాబు, ఓవల్దాస్ సతీష్, సతీష్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# అధిక ధరలకు విత్తనాలు, ఎరువులు అమ్మితే కఠిన చర్యలు

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అందుబాటులో నాణ్యమైన విత్తనాలు,ఎరువులు, పురుగు మందులు.**

**జిల్లాలో సరిపడా నిల్వఉన్న విత్తనాలు,ఎరువులు, పురుగు మందులు..**

**రైతులు ఆందోళన చెందవద్దన్న జిల్లా కలెక్టర్.**



ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,నకిలీ విత్తనాలు,అధిక ధరలకు ఎరువులు పురుగుమందులు అమ్మకాల అంశంపై జిల్లా కలెక్టర్ దృష్టి సారించారు.ఎప్పటికప్పుడు జిల్లా వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ రైతులను చైతన్య పరుస్తూ వారి శ్రేయస్సు కోసం అనుక్షణం పరితపిస్తున్నారు.ఈ క్రమంలో ఏటూరునాగారం మండలం చిన్నబోయినపల్లి గ్రామంలో గురువారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారి ఎరువుల విక్రయ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.రైతు పక్షపాతి అయిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఖరీఫ్ సీజన్ లో రైతులు సాగు చేసేందుకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు దుకాణాలలో అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అన్నారు. ఈ సందర్భంగా విత్తన, ఎరువులు, పురుగు మందుల నిల్వలు, విక్రయాలకు సంబంధించిన రికార్డులు, బిల్లు బుక్కులు, లైసెన్స్ ను కలెక్టర్ తనిఖీ చేశారు.గోదాములో నిల్వ చేసి ఉన్న విత్తనాలు, ఎరువులు, మందులను కలెక్టర్ పరిశీలించారు. ఈపాస్ మిషన్ వినియోగం గురించి విత్తన,ఎరువుల దుకాణాదారులను అడిగి తెలుసు కున్నారు. దుకాణాలలో విత్తన, ఎరువులు,పురుగు మందుల నిల్వలకు సంబం ధించిన స్టాక్ బోర్డులను పరిశీలించారు. రిజిస్టర్ సక్రమంగా నిర్వహించాలని పిఎసిఎస్ ఇబ్బందికి సూచించారు. ఏ రకం ఎక్కువగా విక్రయిస్తున్నారనే వివరాలను దుకాణ దారులను అడిగి తెలుసుకున్నారు. దుకాణంలో నిల్వల వివరాలను ప్రతిరోజు వ్యవసాయ శాఖ అధికారులకు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆర్ వేణు గోపాల్,పిఎస్సిఎస్ సీఈఓ గౌరి, ఏఈఓ రాజు,సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

# గండి పడితే చూద్దాంలే అన్నారట..


## పాలెం ప్రాజెక్టు కాలువ గండి...

**గండి పడితే చూద్దాంలే అని ఇంజనీరింగ్ అధికారులు అన్నారని టాక్..**

**చేయి చేయి కలిపిన గిరిజన రైతులు...**

**సొంత ఖర్చులతో పూడ్చిన రైతులు..**

**కలెక్టర్ చొరవ చూపాలంటున్న రైతాంగం...**









**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో (వెంకటాపురం) ప్రభాత వార్త,** ఏజెన్సీ ప్రాంత రైతుల శ్రేయస్సు కోసం పదివేల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో వెంకటాపురం మండలంలో పాలెం వాగు ప్రాజెక్టు నిర్మించి సంవత్సరాలు గడుస్తున్నా... ప్రాజెక్టు నిర్మించిన లక్ష్యం నిరక్ష్యంగానే మిగిలింది.చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందడం దేవుడెరుగు గానీ ప్రతి వానాకాలం సీజన్లో అనేక సమస్యలతో పాలెం వాగు ప్రాజెక్టు నిత్యం వార్తల్లో నిలుస్తూనే ఉంది.ప్రాజెక్టు ప్రధాన కాలువల నిర్వహణలో అధికారుల నిరక్ష్యం రాజ్యమేలుతోంది.పాలెం ప్రాజెక్టు ప్రధాన కాలువకు, వాజేడు మండలం బొల్లారం గ్రామం వద్ద కాలువకు పెద్ద బుంగ పడి నీటి ఉధృతికి క్షణక్షణం బుంగ పరిమాణం పెరుగుతూ నీరు బయటకు పోతున్న దృశ్యం స్థానిక రైతులని కలచివేసింది. స్థానికంగా ఉబ్బొల్లారం గ్రామ ఆదివాసి రైతులు బుంగకి అడ్డంగా ఇసుక బస్తాలు వేసినా... భారీ వర్షాల కారణంగా నీరు పెరిగి బుంగ వైశాల్యం పెరుగుతూ వేగంగా నీరు ఊబికి వస్తుంది. దీంతో మట్టికూలి భారీ గండి పడే అవకాశం ఉందని ఆయకట్టు రైతులు ఆందోళన చెందారు.ఈ విషయం పాలెం ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులకి, ప్రాజెక్టు లస్కర్ కు తెలియకపోవడంతో పట్టించుకోవడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చందాలు వేసుకుని గండి పూడ్చిన గిరిజన రైతులుపాలెం ప్రాజెక్టు ప్రధాన పంట కాలువకు బొల్లారం వద్ద బుంగ ఏర్పడింది. కాలువకు మరింత పెద్దగా గండి పడే ప్రమాదం ఉండటంతో పక్కనే ఉన్న తమ పొలాలు ముంపు మునుగు తాయన్న ఆందోళనతో బొల్లారం గిరిజన రైతులు చందాలు వేసుకుని ట్రాక్టర్లు, జెసిబీలతో బుంగను పూడ్చారు. సుమారు రూ.10 వేలు ఖర్చు చేసి బుంగ పూడ్చడానికి శ్రమించారు. రెండు వందల కోట్లతో నిర్మించిన ఈ ప్రాజెక్టుకు 14 కిలోమీటర్ల ప్రధాన కాలువ ఉన్నా, లస్కర్లు లేక పోవడం, ఇంజనీరింగ్ అధికారులు పట్టణాల్లో ఉండిపోవడం వల్ల కాలువ సంరక్షణ నిరక్ష్యంగా మారింది. గిరి జనుల విజ్ఞప్తులకు స్పందించని అధి.కారులు "గండి పడితే చూస్తాం" అంటూ చులకనగా మాట్లాడారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.తమ పంట పొలాలు కొట్టుకుపోకుండా రక్షించుకునేందుకు చర్యలు తీసుకున్న గిరిజన రైతులు, బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్న పాలెం ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని ములుగు జిల్లా కలెక్టర్ కి తెలుపుతామన్నారు.10 వేల ఎకరాలకు సాగునీరు అందించే పాలెం ప్రాజెక్టు ప్రధాన కాలువ గండి పడే ప్రమాదం ఉందని, వెంటనే అధికారులు స్పందించి గండి పడకుండా చర్యలు చేపట్టాలని,పాలెం ప్రాజెక్ట్ ఆయకట్టు రైతాంగం ములుగు జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు.

# ఘనంగా కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు

**వెంకటాపురం టౌన్, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద ఈరోజు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ నాయకులు శ్రీ కల్వకుంట్ల తారకరామారావు గారి పుట్టినరోజు వేడుకలు కేకు కట్ చేసి సీట్లు పంచిపెట్టుకొని రాబోయే కాలంలో కాబోయే ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు అట్లాగే హాస్పిటల్ కి వెళ్లి అక్కడ ఉన్నటువంటి పేషంట్లకి పళ్ళు రొట్టెలు పంచిపెట్టారు ఈ కార్య క్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంప రాంబాబు, అధికార ప్రతినిధి దర్ర దామోదర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వేల్పూరి లక్ష్మీ నారాయణ, మాజీ సర్పంచ్ పూజారి ఆదిలక్ష్మి ,, ఉపాధ్యక్షులు శివాజీ యాదవ్, గడ్డం వివేక్, పూజారి ఉదయ్ కిరణ్, యూత్ అధ్యక్షులు కొండపర్తి శివకృష్ణ (నాని), నామన సాయిరాం, కొప్పుల మల్లికార్జున్, పరిశిక పైడిత రాజు, తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## గోదావరిలో చేపల వేట నిషేధం

**టి.సల్మాన్ రాజు,జిల్లా మత్స్యశాఖ అధికారి.**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** గోదావరి పరివాహక ప్రాంతంలోని మత్స్యకారులు ఎవరు కూడా గోదావరిలో చేపల వేటకు వేల్లకుడదని జిల్లా కలెక్టర్ ఆదేశించారని జిల్లా మత్స్యశాఖ అధికారి టి.సల్మాన్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల నెం:186 /పశు సంవర్ధక శాఖ, మత్స్యశాఖ తేది :25/11/1995 ప్రకారము జూలై,ఆగష్టు నెలలలో చేపల వేట నిషిద్ధమన్నారు. ఈ రెండు నెలలు చేపలు గ్రుడ్లు పెట్టి, పిల్లలు చేసే సమయం. అందుచేత చేపలు వేటాడుట నిషిద్ధమైనది మత్స్య శఖ అధి కారులు తెలిపారు.జిల్లాలో విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా మత్స్య కారులు ఎవరు జలాశయాలు, చెరువులు, కుంటలు, వాగులలో చేపల వేటకు,ఈతకు వెళ్లొద్దని సూచించారు.సంఘం పరిదిలోని ఉన్న చెరువులు మత్తడి పోయుచున్నపుడు మత్తడి పోయు ప్రాంతములో ఎటువంటి సిమెంటు దిమ్మెలు, ఇనుప జాలీలు,కర్రలు,వలలు మత్స్య సహకార సంఘ అద్యక్షులు, సంఘ సభ్యులకు పెట్టకూడదన్నారు. వీటిని ఏర్ప రచడం వలన చెరువు కట్టలు,తెగిపోయే ప్రమాదము ఉందన్నారు. ఒకవేళ ఏదైనా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం వారు, మత్స్యకారులు గానీఅతి క్రమించినచో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకో బడునని హెచ్చరించారు.

## ప్రారంభానికి సిద్ధమైన పెట్రోల్ బంక్

**మేడారం భక్తులకు తీరనున్న పెట్రోల్ డీజిల్ కష్టాలు..**

**ఆదివారం మంత్రి సీతక్క చేతుల మీదుగా ప్రారంభం**





**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,** మేడారం ప్రాంతంలో ఊరట్టం గ్రామపంచాయతీ పరిధిలో ఊరట్టం స్థూపం దగ్గర ఉన్న పెట్రోల్ బంక్ ను ఆదివారం పంచాయతీ రాజ్ మంత్రి ధనసరి సీతక్క చేతులు మీదగా ప్రారంభంకు సిద్దమైంది. మేడారం ప్రాంతంలో పెట్రోల్ బంక్ ఓపెన్ అయితే మేడారం ప్రాంతంలో చుట్టూ ప్రక్కల ఉన్న సుమారుగా 20 గ్రామాలలో ఉన్న ప్రజలకు, మేడారం వచ్చే లక్షలాది మంది భక్తులకు ఉపయోగ కరంగా ఉంటుందని ప్రజలు అంటున్నారు.పెట్రోల్ బంక్ ఏర్పాటు శుభపరిమాణం. చెర్ప.రవీందర్,సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు. మేడారం ప్రాంతంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయాలి అని 2022 సంవత్సరం నుండి కలెక్టర్, పిన్సిపల్ సెక్రటరీ కి వివిధ అధికారులకు విన్నవించుకుంటున్నాం ప్రజా ప్రభుత్వం రాగానే ఇక్కడ డిమాండ్ కి అనుగుణంగా మంత్రి సీతక్క చొరవ తో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడం శుభపరిమాణం.స్థానికులకు భక్తులకు ఎమ్మార్పి ధరకు నాణ్యమైన పెట్రోల్ అందుబాటులో కి వస్తుందని చాలా సంతోషంగా ఉంది.

# అంగరంగవైభవంగా కేటిఆర్ జన్మదిన వేడుకలు

**మేడారం ప్రభాతవార్త (జూలై 24)** బి ఆర్ ఎస్ రాష్టవర్కింగ్ ప్రసిడెంట్ అయిన కే టి ఆర్ జన్మదిన వేడుకలను గురువారం నిర్వహించారు మండల కేంద్రమైన తాడ్వాయి లోని మేడారం వెల్లె సమ్మక్క సారలమ్మ అర్చిగేట్ సమీపంలో కంటి ఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. అన్నిగ్రామాల నుంచి తరలివచ్చిన నాయకులు కార్యకర్తలు, సీనియర్లు హాజ రయ్యారు. మండల ప్రసిడెంట్ దండుగుల మల్లయ్య కేక్ కట్ చేశారు. ఆ స్వీట్లను అందరికి పోగునగేష్ పంపిణి చేశారు. అనంతరం అందరు కలసి ఆరోగ్య కేంద్రానికి చేరుకున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రసూతి మహిళలు, వైద్యంపొందుతున్న రోగులకు పండ్లు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో మాజి మండల ప్రసిడెంట్ దిడ్డిమొహన్ రావు మండల మహిళా నాయకురాలు సోమనాగమ్మ, బీరెల్లి మాజి సర్పంచు జాజ చంద్రం, సినియర్ నాయకుడు సయ్యద్, మండల నాయకుడు మాజి కో ఆప్సన్ నెంబర్ దిలావర్ ఖాన్, ఆలేటి ఇంద్రారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు రజనీకర్ రెడ్డి, ఆర్ ఎం పి డాక్టర్ సాంబయ్య, కామారం గ్రామకమిటి ప్రసిడెంట్ కె శేషగిరిరావు, వల్లెపు సారయ్య బందెల తిరుపతి, బీరెల్లి మాజి సర్పంచు జాజచంద్రం, మండలమాజిప్రసిడెంట్ నూశెట్టిరమేష్,

# దొడ్ల, కొండాయి బ్రిడ్జి గోదావరి వరద ఉధృతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**అత్యవసర సేవలకు ప్రభుత్వ యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉండాలి**

**లో తట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**ప్రభాతవార్త ఏటూరు నాగారం జులై 24:** మండలంలోని దొడ్ల కొండాయి మధ్యగల జంపన్న వాగు ఉధృతిని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ అధికారులతో కలిసి గురువారం పరిశీలించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెండు రోజులు కురుస్తున్న వర్షానికి గోదావరి వరద ఉధృత పొంగిందనీ, తాత్కాలిక రోడ్డు కొట్టుకొని పోయిందని, కొండాయి గ్రామ ప్రజలకు నిత్యవసర సరుకులు, వైద్యాధికారులను అందుబాటులో ఉంచామని ప్రజలకు కావలసిన సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టామని అత్యవసర పనుల కోసం ఒక బోటును అందుబాటులో ఉంచామని, అదనంగా రెండు బోర్డులు ఈ రోజు తెప్పించడం జరుగుతుందని, గ్రామ ప్రజలకు సంబంధిత అధికారులను అందు బాటులో ఉంచామని తెలిపారు. దీనితోపాటు సమస్యాత్మకంగా ఉన్న ప్రాంతాల్లో రెండు బోట్లను సమకూర్చుకున్నామని అదేవిధంగాఎన్డీ ఆర్ఎఫ్ టీం తో పాటు నాలుగు బోట్లు అందు బాటులో ఉన్నాయని తెలియజేశారు. ప్రస్తుత సమయంలో జిల్లా లో, ఎగువేల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి ఉధృతి పెరిగిన దృశ్య ముంపు గ్రామాల ప్రజల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జిల్లాలోని పలు లోతట్టు ప్రాంతాలలో



ప్రజలను అప్రమత్తం చేయడమే కాకుండా వారికి నెలకు సరిపడే నిత్యవసర వస్తువులను సిద్ధం చేశామని, అత్యవసర సమయాలలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి బోట్లను ఏర్పాటు చేయడమే కాకుండా ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలను నియమించామని ఆయన తెలిపారు. వీటితోపాటు అగ్నిమాపక సిబ్బంది సిద్ధంగా ఉన్నారని వివరించారు. జిల్లాలో భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నందున అన్ని శాఖల జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వర్షాకాలంలో ఎమర్జెన్సీ బృందాలను అప్ర మత్తంగా ఉండాలన్నారు. వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదే అన్నారు. అత్యవసర సేవలకు గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రభుత్వ యంత్రాం గం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వాతావరణ శాఖ సూచనలు మేరకు రానున్న మూడు రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలిపారు. లోతట్టు ప్రాంతాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏ సమయంలో వర్షం వస్తుందో తెలీదు కాబట్టి ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పొంగి పొర్లే నది నాలాలు దాటకుండా గ్రామాలలో టాం టాం ద్వారా విస్తృతంగా అవగాహన కల్పించాలని అధి కారులను ఆదేశించారు. పొంగిపొర్లే వాగులు, రహదారుల్లో ప్రజలు రవాణా చేయకుండా భారీ కేడింగ్ ఏర్పాటు చేయాలని సూచిక బోర్డు ఎర్పాటు చేయాలని ఆయన తెలిపారు. ప్రజలు అత్యవసర సేవలకు తహ సీల్దార్, ఎంపీడీఓ, గ్రామ కార్యదర్శులను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. వర్షాకాలం దృష్ట్యా తక్షణ సహాయం కొరకు కలెక్టరేట్ టోల్ ఫ్రీ నెంబర్ 18004257109 కు కంట్రోల్ రూమ్‌లో 24 గంటలు అధికారులు, సిబ్బంది షిఫ్టుల వారిగా అందు బాటులో ఉంటూ, వర్షానికి, జలమాయ మైయ్యే ప్రాంతాల సమస్య కు సంబంధించిన ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత శాఖల అధికారులను తక్షణ పరిష్కార నిమిత్తం పంపడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వరద ఉధృతి ఎక్కువ ఐతే వెంటనే జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ప్రజలు సహ కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ నాగరాజు, తహసిల్దార్ జగదీశ్వర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం**

**ప్రభాతవార్త ఏటూరునాగారం:** మండల కేంద్రం లోని బిఆర్ ఫంక్షన్ హాల్ నందుబిజెపి మండల అధ్యక్షులు వినుకొల్లు చక్రవర్తి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి ఆయన చేసిన మంచి పనులు ప్రజలకు వివరించి ప్రతి కార్యకర్త కలసికట్టుగా పనిచేసి స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగ కృషి చేయాలనిఅన్నారు. గత ప్రభుత్వం బిఆర్ఎస్ కానీ , ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కానీ గ్రామాల్లోఎలాంటి అభివృద్ధి చేయలేదని, చేసింది ఏదైనా ఉంటే అది కేంద్ర నిధులతో నేనని స్మశాన వాటికలు ,పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డు ,హరితహారం ,వీధిలైట్లు, సిమెంట్ రోడ్లు అన్నీ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతోనే చేశారని అది కూడా నాసిరకంగా చేసి కాంగ్రెస్ బిఆర్ఎస్ నాయకులు బాగుపడ్డారని అన్నారు. బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల మాయ మాటలు ప్రజలు నమ్మేస్థితిలో లేరని అన్నారు జిల్లాలో బిజెపి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని పిలుపు నిచ్చారు . ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్



జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి జినుకుల కృష్ణకర్రావు జిల్లా నాయకులు సాంబశివరావు ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు గండిపెల్లి సత్యం ఎస్సీ మొర్చ జిల్లా అధ్యక్షులు వావిలాల జనార్ధన్ జిల్లా కౌన్సిల్ నెంబర్ గద్దల హరిబాబు మండల కన్వీనర్ గాడి చర్ల రాజశేఖర్ మండల ప్రధాన కార్యదర్శిలు కందడి ఎలంధర్ రెడ్డి కర్ణ సంపత్ మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి ఈక మహాలక్ష్మి మహిళా మండల అధ్యక్షురాలు పలక గంగ మండల ఉపాధ్యక్షులు అటిక నాగేశ్వరరావు దుర్గం దుర్గారావు యానాల చంద్రారెడ్డి మహిళా నాయకురాలు బాసాని సుగుణ ఆత్కూరి ప్రేమలత కంకణాల నిర్మల సీనియర్ నాయకులు ఎర్రల ఎల్లయ్య , నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు.

**ప్రభాత వార్త వాజేడు** ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని పేరూరు గ్రామానికి చెందిన తోటపల్లి వేణు ( 20) బుధవారం పిడుగుపాటుకు గురై మృతి చెందగా అతని కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ ఆధ్వర్యంలో పరామర్శించారు. దహన సంస్కారాల నిమిత్తం ఐదువేల రూపాయలు అందించారు, ఈ సందర్భంగా వారు మృతుని కుటుంబానికి ప్రభుత్వ నుండి వచ్చే లబ్ధిని త్వరగా వచ్చేటట్లు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా మృతి చెందిన వేణు తల్లిదండ్రులతో భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావుతో ఫోన్లో మాట్లాడుపించడం జరిగింది. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు మృతి చెందిన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ తమ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో వాజేడు నాగారం మాజీ సర్పంచ్ తల్లడి ఆదినారాయణ, వాజేడు మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గౌరారపు కోటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు చెన్నం ఎల్లయ్య, నలగాసి రమేష్, అరికెల రఘుపతి, తిప్పనపల్లి సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు



# రైతులకు సౌకర్యంగా కాటాపు రంలో ఎరువుల కేంద్రం

**మేడారం ప్రభాతవార్త (జూలై 24)** మండలంలోని కాటాపురంలో రైతులకు అందుబాటులో ఎరువుల కేంద్రం ప్రారంభించారు. ఈసందర్భంగా సాకార సంఘం ఛైర్మెన్ పులిసంపత్ గుడ్ మాట్లాడుతు రైతులు ఎరువుల కోసం ఇబ్బంది పడనవసరం లేదన్నారు. అన్నిరకాల ఎరువులు కాటాపురం కేంద్రంలో లభిస్తాయన్నారు కాటాపురం ఏరియా పరిదిగ్రామాల రైతులు తీసుకెల్లని సూచించారు సాకారసంఘంలో పనిచేసె ప్రతిడైరెక్టర్ సంఘంసేవలను అందిస్తారని తెలిపారు. రైతులకు కావలసిన ఎరువులు ఈ కేంద్రంలో లిభిస్తాయని తెలిపారు రైతులు అధైర్యపడవలసిన అవసరం లేదన్నారు. ఇంకేమైన సమస్యలు ఉన్నట్లయితె సంఘంలోగాని, కేంద్రంలో గాని పనిచేస్తె పరిస్కరిస్తారన్నారు. రైతులకు ఈ కేంద్రం అందుబాటులో ఉంటుందని తెలిపారు ప్రభుత్వం అందించే ఎరువులు ఇక నుంచి ఈ క్రమంలో సౌకర్యంగా ఉంటాయన్నారు కాటాపంరం పరిదిలోని అన్నిగ్రామాలలోని రైతులు . ఈకార్యక్రమంలో వైస్ ఛైర్మెన్ ఇందారపులాలయ్య, డైరెక్టర్లు కాయితిలింగాచారి, గౌరబొయిన బికాషపతి, యానాసిద్దిరెడ్డి, గ్రామపెద్ద తోటనర్స య్య, గంగారం మాజిసర్పంచు బడేరాంబాబు, పోలెబోయినకృష్ణ, తదితరులు పాల్గొన్నారు .



ఏటూరునాగారం వార్త

# విత్తనాలు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు.

**జిల్లా లో సరిపడా విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులోఉన్నవి.**

**రైతులు ఆందోళన చెందవద్దు.**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం జులై 24:** ఖరీఫ్ సీజన్ లో రైతులు సాగు చేసేందుకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉన్నాయని రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అన్నారు. ఏటూరు నాగారం మండలం చిన్నబోయిన పల్లి గ్రామం లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారి ఎరువుల విక్రయ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ గురువారంఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా విత్తన, ఎరువులు, పురుగు మందుల నిల్వలు, విక్రయాలకు సంబంధించిన రికార్డులు, బిల్లు బుక్కులు, లైసెన్స్ ను కలెక్టర్ తనిఖీ చేశారు. గోదాములో నిల్వ చేసి ఉన్న విత్తనాలు, ఎరువులు, మందులను కలెక్టర్ పరిశీలించారు. ఈపాస్ మిషన్ వినియోగం గురించి విత్తన, ఎరువుల దుకాణాదారులను అడిగి తెలుసుకున్నారు. దుకాణాలలో విత్తన, ఎరువులు, పురుగు మందుల నిల్వలకు సంబంధించిన స్టాక్ బోర్డులను పరిశీలించారు. రిజిస్టర్ సక్రమంగా నిర్వహించాలని పిఎసిఎస్ ఇబ్బందికి సూచించారు. ఏ రకం ఎక్కువగా విక్రయిస్తున్నారనే వివరాలను దుకాణ దారులను అడిగి తెలుసుకున్నారు. దుకాణంలో నిల్వల వివరాలను ప్రతిరోజు వ్యవసాయ శాఖ అధికారులకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆర్ వేణుగోపాల్, పి ఎస్ సి ఎస్ సీఈఓ గౌరి, ఏ ఈ ఓ రాజు, సిబ్బంది, రైతులు పాల్గొన్నా.రు

# ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించిన ఆకస్మిక డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి

**ప్రభాత వార్త వాజేడు..** వాజేడు మండలంలోని పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో గురువారం నిర్వ హించిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఐటీడీఏ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ కోరం క్రాంతి కుమార్ ఆకస్మికంగా సందర్శించారు. నిర్వహించడం జరిగినది క్షేత్రస్థాయిలో వైద్య శిబిరాలు నిర్వహించడం వలన అక్కడ ఉన్న పరిస్థితులు, స్థితిగతులు, ప్రజల యొక్క జీవన విధానం పరిశీలించి, ఆరోగ్య శిబిరంలో ప్రజలను పరీక్షించి వ్యాధుల తీవ్రతను అంచనా వేయుటకు మరియు చికిత్స చేయుటకు మరియు ముందు జాగ్రత్త చర్యలు చేయుటకు అవకాశం ఉంటుందని తెలియజేశారు వైద్య శిబిరం నందు 50 మందికి పరీక్ష చేయడం జరిగినది ఆరుగురికి జ్వరానికి పరీక్ష చేసిన ఎటువంటి మలేరియా నిర్ధారణ కాలేదు జలుబు దగ్గు ఇతర చిరు వ్యాధులకు చికిత్స చేయడం జరిగినది ఏడుగురు గర్భవతులను పరీక్షించి తగిన జాగ్రత్తలు సూచనలు చేయడం జరిగినది కాన్పుకు సిద్ధంగా ఉన్న గర్భవతులను గుర్తించి ఎగువ ప్రాంతంలో ఎక్కువ వర్షపాతం నమోదు అవుతుంది కాబట్టి వరదలు వచ్చే అవకాశం ఉంది ముందు జాగ్రత్త చర్యగా ఏరియా ఆసుపత్రి ఏటునాగారానికి తప్పనిసరిగా వెళ్లాల్సిందిగా తెలియజేశారు. మలేరియా డెంగ్యూ టైఫాయిడ్ మరియు ఇతర విష జ్వరాలు వచ్చే అవకాశాలు ఉన్నందున నీటినిలు లేకుండా దోమతెరలు వాడుకుంటూ వేడివేడి ఆహార పదార్థాలు తీసుకుంటూ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పేరూరు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాహిల్, హెచ్ ఈ ఓ వేణుగోపాలకృష్ణ , ఎస్ యు ఓ నరసింహారావు, హెల్త్ అసిస్టెంట్ తిరుపతి, ఏఎన్ఎం సుమలత, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎరువుల కొరత లేదు..రైతులు అపోహలు పడొద్దు

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-కాటారంలో ఎరువుల, విత్తన దుకాణాల ఆకస్మిక తనిఖీ**

కాటారం, జూలై 24, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఎరువుల కొరత లేదని, రైతులు అపోహలు పడవద్దని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం కాటారం మండలకేంద్రంలోని పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎరువుల దుకాణం, లక్ష్మీ గణపతి, శ్రీ రాజ రాజేశ్వరి ఎరువుల, విత్తన దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు. జిల్లాలో ఎరువుల కొరత లేదని, రైతులు అపోహలు పడొద్దని సూచించారు. ధరల పట్టికను పరిశీలించారు. ఆధార్ నమోదు చేయాలని, విధిగా కొనుగోలు చేసిన వారికి రసీదులు ఇవ్వాలని ఆదేశించారు. ఎరువులు, విత్తనాలు కృత్రిమ కొరత సృష్టించినా, బ్లాక్ మార్కెట్‌కు విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రద్దీ ఉంటే స్లిప్పులు జారీ చేసి క్రమ పద్ధతిలో ఎరువులు ఇవ్వాలని, ఎక్కువ సేపు రైతులు నిరీక్షించకుండా ఉండేలా చూడాలని తెలిపారు. అదేవిధంగా రైతులతో జిల్లా కలెక్టర్ ముచ్చటించారు. పాస్‌బుక్ లేని రైతులకు ఆధార్ కార్డు నమోదు ద్వారా ఎరువులు ఇవ్వాలని సూచించారు. ఏదేని సమస్య ఉంటే రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేసిన కంట్రోల్ నెంబర్ 8977741771, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 7893098307 కంట్రోల్ నంబర్‌కు కాల్ చేయాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో వారివెంట కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, వ్యవసాయాధికారి బాబు, వ్యవసాయ శాఖ ఏడిఏ శ్రీపాల్, తహశీల్దార్ ఏ.నాగరాజు, ఎంపిడిఓ అడ్డూరి బాబు, మండల వ్యవసాయ అధికారిణి పూర్ణిమ, మండల పంచాయతీ అధికారి పిల్లి వీరస్వామి, కాటారం ఎస్సై ఏకుల శ్రీనివాస్, పిఏసిఎస్ ఛైర్మన్ తోటపెల్లి ప్రశాంత్, కాటారం పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ షఫీర్ ఖాన్ తదితరులు ఉన్నారు.

# నిరంతరం కుట్టు పనులు ఉండేలా చర్యలు చేపట్టాలి..

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-కుట్టు శిక్షణా కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్**

కాటారం, జూలై 24, ప్రభాతవార్త



నిరంతరం కుట్టు పనులు ఉండేలా చర్యలు చేపట్టాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ డిఆర్డీఓను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కాటారం మండలకేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన జీవన జ్యోతి మండల సమాఖ్య మహిళా శక్తి కుట్టు శిక్షణ కేంద్రాన్ని పరిశీలించి మహిళలతో మాట్లాడారు. రోజుకు ఎన్ని జతలు కుడుతున్నారని, నెలకు ఎంత ఆదాయం వస్తుందని అడిగి తెలుసుకున్నారు. బట్టలు కుట్టుటలో మహిళలకు మెళకువలు నేర్పేందుకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని డిర్డీఓకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల యూనిఫామ్స్‌తో పాటు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిరంతరం కుట్టు పనులు ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. వారివెంట కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిఆర్డీఓ బాలకృష్ణ, తహశీల్దార్ ఏ.నాగరాజు, ఎంపిడిఓ అడ్డూరి బాబు, మండల పంచాయతీ అధికారి పిల్లి వీరస్వామి, ఏపిఎం లవకుమార్, సీసీ బట్టి రతన్ సింగ్, కాటారం పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ షఫీర్ ఖాన్, మహిళలు తదితరులు ఉన్నారు.

# అర్హులందరికి రేషన్‌కార్డులు మంజూరు

**-ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రామచంద్రునాయక్**

చిన్నగూడూరు,జూలై24,ప్రభాతవార్త:



అర్హులైన వారందరికి పార్టీలకతీతంగా రేషన్‌కార్డులు మంజూరు చేయడం జరుగుతుందని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ అన్నారు. గురువారం మండలకేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో లబ్ధిదారులకు నూతన రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో 780కార్డులు మంజూరు అయ్యాయని, గత పదేండ్లలో బిఆర్ఎస్ పార్టీ ఇవ్వలేని సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసినా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు అన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. మండలానికి 9కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, 20080ఇందిరమ్మ ఇళ్ల వచ్చాయని, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రేమ్‌కుమార్, పార్టీ సీనియర్ నాయకులు రావుల రాంరెడ్డి, తహశీల్దారు సంపత్‌కుమార్, అభివృద్ధి అధికారి యాకయ్య, మండలపార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, నగేష్, వల్లూరి కృష్ణారెడ్డి, మురళీధర్‌రెడ్డి, సందీప్, రమేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**-ఎరువుల దుకాణాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్:**

మండలంలోని జయ్యారం గ్రామంలో వనమహోత్సవంలో భాగంగా మొక్కను నాటారు. గ్రామంలో నూతనంగా ఏర్పాటైన ఎరువుల దుకాణాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సహకారసంఘం అధ్యక్షుడు చావల యాదగిరిరెడ్డి, వ్యవసాయ అధికారి భాస్కర్, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# గార్ల మండలంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

గార్ల,జూలై24,ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లాలోని గార్లమండలంలో జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ గురువారం సందర్శించి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, పశువైద్యశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ముందుల స్టోర్ గది, ఇన్‌పేషంట్, ఔట్‌పేషంట్, సిబ్బంది హాజరు పట్టిక, స్టాక్ వివరాలను తనిఖీ చేశారు. వైద్యులు నిత్యం అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని, నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించాలని, సబ్‌సెంటర్ల వారిగా ప్రతి ఒక్కరి ఆరోగ్య వివరాలను సేకరించి ప్రతినిత్యం గమనిస్తూ ఉండాలన్నారు. పశువైద్యశాలను సందర్శించి గ్రామాల్లో ఎలాంటి పశువైద్య సేవలు అవసరం ఉన్నా 1962నెంబర్‌ను సంప్రదించాలని నిత్యం సంచార పశువైద్య వాహనం అందుబాటులో ఉంటుందన్నారు. షెడ్యూల్ ప్రకారం టీకాలు, వ్యాక్సిన్లు వేయాలని సంబంధిత పశు వైద్యాధికారులకు, సిబ్బందికి సూచించారు. జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న విద్యా సౌకర్యాలు, ఆహార డైట్ మెనూ పరిశీలించారు. ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సేవలలో ఎలాంటి జాప్యం లేకుండా పక్కాగా డైట్ మెనూ ప్రకారం అందించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలని, ఆయన సంబంధిత ప్రధానోపాధ్యాయులకు తెలిపారు. పాఠశాల ఆవరణలో ఎప్పటికప్పుడు శానిటేషన్ చేస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థుల హాజరు శాతం పక్కాగా నమోదు అయ్యేవిధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట వైద్యులు, పశువైద్యాధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.



# యూరియా జిల్లాకు సరిపడా అందుబాటులో ఉంది

**-ప్రభుత్వ పాఠశాలల్లో పౌష్టికరమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలి**

**- జిల్లా కలెక్టర్ సత్యశారద**

నల్లబెల్లి, జూలై 24, ప్రభాతవార్త



జిల్లాలో యూరియా పంపిణీ, మిడ్డేమిల్స్‌లో పిల్లలకు మెనూ ప్రకారంగా పౌష్టిక ఆహారాన్ని అందిస్తున్నారా లేనా అనే దానిపై నల్లబెల్లి మండలం గుండ్లపహాడ్ పీఎసిఎస్, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల రుద్రగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బోల్లోనిపల్లిలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ డా.సత్యశారదఆకస్మికంగా తనిఖీ చేశారు. నల్లబెల్లి మండలంలో అదనంగా పిఏసిఎస్ సెంటర్లు ప్రారంభించుటకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గుండ్లపహాడ్‌లో ప్రారంభించిన సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి రైతులకు ఎలంటి ఇబ్బందులు లేకుండా యూరియా పంపిణీ చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ యూరియాను ఎకరానికి ఒక బస్తా మాత్రమే వేయాలని, ఎకరాకు యూరియా వేసినట్లు అయితే యూరియా నత్రజని శాతం తగ్గుతుందని, వ్యవసాయ శాస్త్రవేత్తలు పండించే పంటలలో మెలుకవలు చెప్పుటకు ప్రతి శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారని జిల్లా కలెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రైతులకి సరిపడా యూరియా అందుబాటులో ఉందని ఎవరు అధైర్య పడకూడదని, యూరియా ఎక్కువగా నిలువలు ఉండకూడదని ఇంట్లో నిలువ చేయడం వలన అనారోగ్య సమస్యలు వస్తాయని, అదే కాకుండా యూరియా నత్రజని శాతం తగ్గిపోతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం నల్లబెల్లి మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించుటలో ప్రభుత్వ పాఠశాలల పనితీరుపై జిల్లా కలెక్టర్ సత్యశారద గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో గుండ్లపహాడ్ ప్రైమరీ స్కూల్ పరిశీలించి వర్షాకాలంలో శుభ్రత పరిశుభ్రత పాటించాల్సిన పిల్లలకు సూచించారు. రుద్రగూడెం జిల్లా పరిషత్ హైస్కూల్ క్లాస్ రూమ్‌లను కంప్లైంట్ బాక్స్‌ను పరిశీలించారు. అక్కడి విద్యార్థుల విద్య బోధన ఎలా ఉంది అని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. పిల్లల చదువులో నాణ్యత ప్రమాణాలను పెంపొందించేలా ఏఐఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఉపయోగించి డిజిటల్ క్లసుల ద్వారా నాణ్యమైన విద్య బోధన అందించాలని ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులకు, టీటచర్లకు పలు సలహాలు, సూచలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, నల్లబెల్లి తహసీల్దార్ కృష్ణ, మండల వ్యవసాయాధికారి బి.రజిత, వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.




# భూభారతి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కారించాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్**

**డాక్టర్ సత్య శారద**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

భూ భారతి రెవిన్యూ సదస్సుల్లో ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తహసీల్దార్ లను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లో మండల తహసీల్దార్ లతో భూ భారతి, రెవిన్యూ సదస్సు లో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యల పురోగతిని కలెక్టర్ సమీక్షి ంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధించిన అన్ని దరఖాస్తులను క్లియర్



చేయాలని అన్నారు. భూభారతి రెవిన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను కేటగిరీల వారీగా విభజిస్తూ సత్వరమే వాటిని ఆన్లైన్లో అప్లోడ్ చేయాలన్నారు. ఆగస్టు 15 నాటికి అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చొరవ చూపాలన్నారు. అన్ని మాడ్యుల్స్ లో దాఖలైన భూ భారతి దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపాలి అన్నారు. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ జరపాలన్నారు. అవసరమైన రికార్డులను కూడా క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. రెవిన్యూ పరంగా ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి , ఆర్డీవో లు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి , కలెక్టరేట్ ఏఓ విశ్వ ప్రసాద్, తహసీల్దార్ లు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలందించి ఆరోగ్య జిల్లాగా మార్చాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్**

**డాక్టర్ సత్య శారద**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

జిల్లా ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించి వరంగల్ జిల్లాను ఆరోగ్య జిల్లాగా మార్చాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద అన్నారు. గురువారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో సమీక్ష సమావేశం జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు జిల్లాలో జరుగు ఆరోగ్య కార్యక్రమాలపై పి పి టి ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరాల వివరాలు తెలుసుకొని వారు చేయు ఆరోగ్య కార్యక్రమాలపై విపులంగా చర్చించి తగిన సూచనలు చేశారు. ముందుగా ఆర్ బి ఎస్ కే సిబ్బంది అందించే సేవలపై మాట్లాడుతూ జిల్లాలో పాఠశాలలో అంగన్వాడి సెంటర్లో పిల్లలను పరీక్షలు చేసి వారికి ఆరోగ్యం పై తగిన అవగాహన కల్పించి తగిన చికిత్సలు అందించాలని కోరారు. కిషోర్ బాలబాలికలకు ప్రారంభించబోయే కార్యక్రమాలను ప్రతి మూడు నెలలకు ఒకసారి పరీక్షలు నిర్వహించి వారిలో




ఉన్న ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించి తగిన చికిత్సలు అందించాలన్నారు. వైద్యాధికారులు ప్రతి శనివారము పాఠశాలను సందర్శించి పిల్లలకు స్ఫూర్తి కార్యక్రమం పై అవగాహన కల్పించి వారిని మానసికంగా మంచి పౌరులుగా తయారు చేయడానికి కృషి చేయాలని అన్నారు. జిల్లాలో క్షయ వ్యాధిగ్రస్తులకు గుర్తించి వారికి తగిన చికిత్సలు అందించి ఆరోగ్యంపై అవగాహన, పౌష్టిక ఆహారము తీసుకునేటట్లు ప్రోత్సహించాలని కోరారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ సేవలు ప్రజలకు అందేటట్లు అవగాహన కల్పించి సేవలు పెంచాలని కోరారు. ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ నిరంతరము పర్యవేక్షి ంచి లక్ష్యాన్ని సాధించాలని, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల స్థలాలను గుర్తించి కేటాయించిన బడ్జెట్ ప్రకారము సంబంధిత అధికారులతో సమన్వయపరచుకొని భవనాల నిర్మాణాలు పూర్తి అయ్యేటట్లు చూడాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పట్టణ ఆరోగ్య కేంద్రాలలో ల్యాబ్ సేవలు విస్తృతం చేసి ప్రజల ఆరోగ్య సమస్యలపై పరీక్షలు నిర్వర్తించి తగిన చికిత్సలు అందించాలన్నారు. వర్షాకాలంలో సంక్రమించే అంటువ్యాధులు మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు తీవ్రమైన నీళ్ల విరేచనాలు మొదలగు వ్యాధుల పై ప్రజలకు అవగాహన కల్పించాలని, సమస్యలు ఉన్న ప్రజలకు వెంటనే తగిన పరీక్షలు చికిత్సలు అందించాలని సూచించారు. జిల్లాలో కుష్టి వ్యాధి లక్షణాలు ఉన్న వారిని స్క్రీనింగ్ చేసి తగిన చికిత్సలు అందించాలని తెలిపారు. మానసిక సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తించి వారికి జిల్లా సైకియాట్రిస్ట్ ద్వారా తగిన కౌన్సిలింగ్ నిర్వహించి చికిత్సలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ ప్రకాష్, డాక్టర్ కొమురయ్య, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రవీందర్, డాక్టర్ ఆచార్య, డాక్టర్ అర్చన, డాక్టర్ విజయకుమార్, మోహన్ సింగ్, ఆరోగ్యశ్రీ డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ నిఖిల్ స్వరూప్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు , బస్తీ దవాకాన డాక్టర్లు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు, ఫిజియోథెరపీ డాక్టర్ నరసింహారెడ్డి, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, డిపిఓ అర్చన, డిడిఎం నిఖిల్ రెడ్డి, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# కేయూ భూములను పరిరక్షించండి

**- ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మించవద్దు**

**- యూనివర్శిటీ సమస్యలను పరిష్కరించాలి**

**- కేయూ ఐక్యవిద్యార్థి సంఘాలు**

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 24 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటీలో పబ్లిక్ హియరింగ్ కు వచ్చిన తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ కమీషన్ చైర్మెన్ ఆకునూరి మురళి కి కాకతీయ యూనివర్సిటీ ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, డిఎస్ఏ రాష్ట్ర కో కన్వీనర్ మున్నా గణేష్, ఏఐపిఎస్ఎఫ్ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి, బిఆర్ఎస్వీ యూనివర్సిటీ అధ్యక్షులు భైరపాక ప్రశాంత్, ఎస్ఎస్యు జిల్లా అధ్యక్షులు ఎల్సూరి సాయి కుమార్, బిఎస్ఎఫ్ యూనివర్సిటీ అధ్యక్షులు



కమ్మర్పల్లి శివ మాట్లాడుతూ 1976లో ఏర్పడిన కాకతీయ యూనివర్సిటీకి అప్పటి రెవెన్యూ అధికారులు 720 ఎకరాలను ప్రతిపాదించగా యూనివర్సిటీకి కేవలం 670ఎకరాలను మాత్రమే అప్పగించారు. ఈ 670ఎకరాలలో ప్రభుత్వ అవసరాలకు దాదాపు 72 ఎకరాలను తీసుకుంది. అలాగే ఇతరుల ఆధీనంలో దాదాపు 40 నుంచి 50 ఎకరాల వరకు కబ్జాలకు గురైనది. ప్రస్తుతం యూనివర్సిటీ మధ్యలో నుండి వెళ్లిన కాకతీయ కెనాల్ పరిసర ప్రాంతాలు యూనివర్సిటీ అవసరాలైన భవనాలు, ఇతర అవసరాలకు అనుకూలంగా లేవు. యూనివర్సిటీకి భవిష్యత్తులో నూతన కోర్సులు ఇచ్చే అవకాశం ఉన్నందున వాటికి సరిపడా భవనాలు, విద్యార్థులకు హాస్టల్స్, రీసెర్చ్ సెంటర్లు కోసం అధిక మొత్తంలో భూమి అవసరం ఉంటుంది. యూనివర్సిటీ పాలకమండలి జూన్ 17వ తేదీన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం కోసం 15ఎకరాల యూనివర్సిటీ భూమిని కేటాయిస్తూ తీసుకున్న నిర్ణయం చాలా దూరదృష్టకరమని, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణాన్ని ఇతర ప్రభుత్వ భూములలో నిర్మించాలని, అలాగే గతంలో విజిలెన్స్ అధికారులు చేపట్టిన సర్వే రిపోర్టును రిలీజ్ చేసి, యూనివర్సిటీకి హద్దులు నిర్వహించి చుట్టు ప్రహరీ గోడ నిర్మించాలన్నారు. యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న అధ్యాపక అధ్యాపకేతర పోస్టులను భర్తీచేయాలని, యూనివర్సిటీలో ఉన్న ఎస్ఎఫ్సి కోర్సులను రెగ్యులర్ చేయాలని, అడ్మిషన్ పొందిన ప్రతి విద్యార్థికి హాస్టల్ వసతిని కల్పించాలని, యూనివర్సిటీ అభివృద్ధికోసం రాష్ట్ర ప్రభుత్వం 500కోట్ల నిధులు కేటాయించాలని, విద్యార్థులకు సరిపడ నూతన హాస్టల్స్ నిర్మించాలన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఎస్ నాయకులు పోలబోయిన రాజు, డిఎస్ఏ జిల్లా కన్వీనర్ ఉప్పల శివ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం నిధులతో పనులు

**కాంగ్రెస్, బి ఆర్ ఎస్ నేతల ప్రచారాలు, ఒకరిపై మరొకరు**

**ఆరోపణలు కాంగ్రెస్, బీ ఆర్ ఎస్ నేతలపై ప్రజల విమర్శలు**

*నడికూడ, ప్రభాతవార్త:*



గ్రామాలలో కేంద్రం నిధులతో జరిగే అభివృద్ధి పనులపై గ్రామాల్లో కాంగ్రెస్, బి ఆర్ ఎస్ నేతలు ప్రచారాలు చేసుకోవడం, ఒకరి పై మరొకరు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకోవడం పై ప్రజల నుండి పలు విమర్శలు ఎదురవుతున్నాయి. నడికూడ కేంద్రం నుండి గొల్లపల్లి వెళ్లే దారిలో ఉన్న కల్వర్ట్ నిర్మాణం పై నడికూడ మాజీ సర్పంచ్, మండల కేంద్రానికి చెందిన కొందరు కాంగ్రెస్ నేతలు ఒకరి పై మరొకరు ఆరోపణలు ప్రత్యారోపణలు చేసుకున్న విషయం మండలంలో రాజకీయ నాయకుల్లో, ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. మండలంలోని పులిగిల్ల ధర్మారం వరకు ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద ఉపాధి హామీ నిధులతో రోడ్డు మంజూరై రోడ్డు వేశారు. అందులో భాగంగానే మండల కేంద్రం నుంచి గొల్లపల్లికి వెళ్లే దారిలో ఉన్న కల్వర్టు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అయితే దీని మీద కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచ్ ఒకరిపై మరొకరు మా ప్రభుత్వంలోనే అభివృద్ధి జరిగిందంటూ ప్రచారం చేసుకుంటూ మరొకరు ఆరోపణలు ప్రత్యారోపణలు చేసుకోవడం ప రాజకీయ నాయకులపై ప్రజల నుండి పలు విమర్శలకు తావిస్తున్నాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## సెనెట్‌హాల్‌లో పబ్లిక్ హియరింగ్

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 24 ప్రభాతవార్త :*

తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్ శ్రీ ఆకునూరి మురళి (ఐఏఎస్), సభ్యులు ప్రొఫెసర్ పి.ఎల్.విశ్వేశ్వరరావు, డాక్టర్ చారుకొండ వెంకటేష్ కాకతీయ విశ్వవిద్యాలయ సెనేట్‌హాల్‌లో గురువారం "పబ్లిక్ హియరింగ్" నిర్వహించారు. కార్యక్రమానికి వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం సమక్షం లో జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ విద్యార్థి సంఘాల నాయకులు, బోధనా, బోధనేతర ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, డీన్‌లు, ప్రిన్సిపాల్స్, అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్స్, విభాగాధిపతులు, కాంట్రాక్టు మరియు పార్ట్‌టైమ్ బోధన సిబ్బంది, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, అలుమ్ని, ఇతర స్టేక్‌హోల్డర్స్ పాల్గొన్నారు. పబ్లిక్ హియరింగ్ సందర్భంగా పాల్గొన్న వారు ఈ క్రింది అంశాలను కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. విశ్వవిద్యాలయ నిధుల కొరత, హాస్టల్ వసతుల లోపం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, వేతన వ్యత్యాసాల తొలగింపు, కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్, కెరీర్ కౌన్సిలింగ్ సెల్ ఏర్పాటు, లా కాలేజీలో మూట్ కోర్ట్ ఏర్పాటుకు అవసరమైన సదుపాయాలు, బార్ కౌన్సిల్ నిబంధనల అమలు, అధ్యయన కేంద్రాల పునఃప్రారంభం, ఫీజుల నియంత్రణ, పి.జి. సెంటర్ల బలోపేతం, మహిళా కాలేజీలో టీచర్ నియామకానికి వయస్సు ప్రమాణాలు, నిరంతర సిలబస్ మార్పులు, జాబ్ చార్ట్, రెగ్యులర్ పీహెచ్‌డీ ప్రవేశాల అమలు, ఇంటర్ యూనివర్సిటీ బదిలీలు, జాయింట్ రిజిస్ట్రార్ ఇతర సబ్/అసోసియేట్ రిజిస్ట్రార్ పోస్టుల ఏర్పాటు, మూడవ విడత పోస్టుల మంజూరు, బోధనేతర ఉద్యోగుల శిక్షణ కేంద్రం, సమాన పనికి సమాన వేతనం, పీఎఫ్/ఈఎస్ఐ అమలు, వసతి గృహాల అభివృద్ధి, విశ్వవిద్యాలయ స్వయంప్రతిపత్తి కొనసాగింపు. రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం మాట్లాడుతూ విశ్వవిద్యాలయ ఉద్యోగులు విద్యార్థులు అనేక సదుపాయాలను కోరుతున్నారని, నిధుల కొరత తీవ్రమైందని, రోజువారీ ఖర్చులు విపరీతంగా పెరిగాయని తెలిపారు. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ పార్ట్‌టైమ్ ఉద్యోగులకు వేతనాల విషయంలో అసంతృప్తి ఉందన్నారు. వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి విశ్వవిద్యాలయంలోని విభాగాలు, కోర్సులు, విద్యార్థుల సంఖ్య, నిధుల రాబడి తదితర అంశాలను వివరించారు. కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి (ఐఏఎస్), సభ్యులు ప్రొఫెసర్ పి.ఎల్. విశ్వేశ్వర రావు, డాక్టర్ చారుకొండ వెంకటేష్‌లను పుష్పగుచ్ఛాలతో ఆహ్వానించారు. కార్యక్రమాన్ని పలువురు వీక్షించారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టచర్యలు

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



ప్రజలందరు రోడ్ భద్రత నియమాలని పాటించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. రోడ్‌సేఫ్టీ పైన గురువారం డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏసీపీ పండరి చేతన్ లతో కలిసి సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో రివ్యూ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ వివిధ శాఖలకు చెందిన అధికారులతో ఎక్కువగా ప్రమాదాలు జరిగే ప్రదేశాలను, వాటి నివారణకు తీసుకోవలిసిన చర్యలను చర్చించారు. వాహనదారులు బైక్‌పై వెళ్ళినప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, కారులో ప్రయాణించేటప్పుడు సీటు బెల్ట్ ధరించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో రాంగ్ రూట్‌లో ప్రయాణించరాదన్నారు. గ్రామాలలో మూల మలుపుల వద్ద రోడ్ క్లియర్‌గా కనపడేలా ఉండాలన్నారు. అవసరమైనచోట సైన్, కాషన్ బోర్డ్స్, లైటింగ్ పెట్టాలన్నారు. గతంలో మీటింగ్ జరిగిన నాటినుండి నేటివరకు రోడ్ ప్రమాదాలు చాలా వరకు తగ్గాయాని, అస్సలు జరగకుండా వివిధ శాఖల అధికారులు సమన్వయంగ పని చేయాలన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనాలను నడపాలని, లేకుంటే లైసెన్స్‌లను రద్దు చేయడమే కాకుండా వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నందున మరింత ఫోకస్ పెట్టాలన్నారు. లో లెవల్ కాజ్‌వేల వద్ద, ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలన్నారు. వర్షాలు పడినప్పుడు గత మూడు సంవత్సరాలలో ఎక్కువగా ఎక్కడ ప్రమాదాలు జరిగాయో తెలుసుకొని అక్కడ మరిన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఏమైన సంఘటనలు జరిగితే వెంటనే సమాచారం అందించేలా యువతకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో పోలీస్, ఆర్టీఏ, ఎక్సైజ్, ఆర్అండ్‌బి, పిఆర్, రెవిన్యూ, నేషనల్ హైవే కి సంబందించిన అధికారులు పాల్గొన్నారు.

---

# కృష్ణమాచార్య సిద్ధాంతికి "జ్యోతిష్య గణకాచార్య" బిరుదు ప్రధానం

*జనగామ టౌన్, జూలై 24 ప్రభాతవార్త :*



శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి, యాదాద్రి దేవస్థానంల ఆస్థాన సిద్ధాంతి జనగామ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రధాన అర్చకులు శ్రీమాన్ తిరుమల నల్లాన్ చక్రవర్తుల సంపత్కుమార కృష్ణమాచార్య సిద్ధాంతి కి "జ్యోతిష్య గణకాచార్య" బిరుదు ప్రదానం చేసి పరాశర అకాడమీ ఆఫ్ ఆస్ట్రాలోజికల్ సైన్స్, హైదరాబాద్ సంస్థ వారు సన్మానించారు. అకాడమీ నిర్వాహకులు డా. నాగులపల్లి మహేశ్ చందర్ భరద్వాజ్ రచించిన "సనాతనధర్మం జ్యోతిష్యం" 23 వ పుస్తకం ఆవిష్కరణ సందర్భంగా జనగామ సిద్ధాంతికి బిరుదు ప్రధానం చేశారు. బుధవారం రాత్రి త్యాగరాయ గాన సభలో జరిగిన ఈ వేడుకకు శృంగేరీ పీఠం ఆస్థాన జ్యోతిష్య విద్వాంసులు డా. శంకరమంచి రామకృష్ణ శాస్త్రి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు డా. సి.వి. సుబ్రహ్మణ్యం, గౌ. అతిథిగా శృంగేరీ జ్యోతిష్య పండితులు బ్రహ్మశ్రీ విరివింటి ఫణి శశాంక శర్మ పాల్గొన్నారు. శృంగేరీ ఉభయ తెలుగు రాష్ట్రాల సంచాలకులు పశర్లపాటి శ్రీనివాస బంగారయ్య సనాతనధర్మం జ్యోతిష్యం పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. వక్తలందరూ జ్యోతిష్య గణకాచార్య బిరుదాంకితులైన కృష్ణమాచార్య సిద్ధాంతి ప్రతిభా పాటవాలను అభినందిస్తు ప్రసంగించారు. కార్యక్రమ వ్యాఖ్యాతగా వ్యవహరించిన పి. మోహన్ కుమార్ గాంధీ సభికులను రంజింపచేశారు. జనగామ సిద్ధాంతి సంపత్కుమార కృష్ణమాచార్య కు జ్యోతిష్య గణకాచార్య బిరుదు ప్రదానం జరగడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ చిన్న జీయర్‌స్వామి శుభాశీస్సులు, దేవాలయాల ప్రతినిధులు, అభిమానులు శ్రేయోభిలాషులు బంధు మిత్రులు అనేక మంది సందేశాల ద్వారా, ప్రత్యక్షంగా కలిసి అభినందనలు తెలపారు. అదేవిధంగా తనను గుర్తించి బిరుదు ప్రధానం చేసిన పరాశరా అకాడమీ ఆఫ్ ఆస్ట్రాలాజికల్ సైన్స్ హైదరాబాద్ సంస్థ నిర్వాహకులకు సిద్ధాంతి కృతజ్ఞతలు తెలిపారు.

---

# మోడల్‌స్కూల్‌ను తనిఖీచేసిన డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్

*రఘునాథపల్లి, జూలై 24 ప్రభాతవార్త :*



రఘునాథపల్లి మండలంలోని వెల్ది మోడల్ స్కూల్‌ను మోడల్ స్కూల్స్ రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని ప్రిన్సిపల్ రూమ్తో సహా అన్ని తరగతి గదులు, సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, స్పోర్ట్స్ రూమ్ తనిఖీ చేశారు. టీచర్స్ డైరీలని పరిశీలించి మెరుగైన ఫలితాలు సాధించడానికి టీచింగ్ లెర్నింగ్ ప్రాసెస్లో పాటించవలసిన పద్ధతులు ఉపాధ్యాయులకు తెలియజేశారు. విద్యార్థులని ప్రశ్నలు అడిగి వారికి కొన్ని సూచనలు చేశారు. అడ్మిషన్స్ ఇంకా పెంచడానికి కొన్ని సూచనలు చేశారు. టీచర్స్ అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించారు. డిప్యూటీ డైరెక్టర్‌తోపాటు స్టేషన్‌ఘనపూర్, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ (నోడల్) వేణుగోపాల్‌రెడ్డి తనిఖీ టీంలో ఉన్నారు. పాఠశాలకి హాజరైన వారిలో ప్రిన్సిపల్ పాలకుర్తి శ్రీధర్, ఉపాధ్యాయులు గణేష్ కందగట్ల, రాజు, మల్లం శ్రీధర్, సౌజన్య ప్రియ, రుద్రమదేవి, శ్రీను, విజయ తదితరులు ఉన్నారు.

---

# ఘనంగా స్నేహ గ్రామసంఘం మహాసభ

**-మా లక్ష్యం మా అభివృద్ధి**

*రఘునాథపల్లి, జూలై 24 ప్రభాతవార్త :*



మేకలగట్టు గ్రామ పంచాయతీ కార్యాలయంలో 16వ మహాసభను కార్యక్రమం ఏర్పాటు చేశారు. గ్రామ సంఘం అధ్యక్షురాలు సట్ల రాధిక అధ్యక్షతన ప్రారంభించుకొని వారి యొక్క విజయాలు, ఆర్థిక లావాదేవీలు, సామాజికి అంశా ల ను చర్చించారు. 2024-25 సంవత్సరంలో మాగ్రామ సంఘం వ్యాపార పరిమాణం రూ.21,11,590గా ఉంది. గత సంవత్సరం ఆదాయం, రూ 2,75,046, గత సంవత్సరం, ఖర్చులు 95,948 ఒక సంవత్సరం నికర ఆదాయం 1,79,098 ఉన్నవి, ఇప్పటి వరకు మొత్తం నికర ఆదాయం రుణలు 12,27,811 గ్రామ సంఘం మొత్తం ఆస్తులు, 23,72,118 ఉన్నాయనిని చెప్పటకు సంతోషిస్తున్నామన్నారు. ఈ మధ్యకాలంలో 27 సంఘాలకు, రూ. 7,35,000(వి ఎల్ ఆర్) వడ్డీలు వచ్చాయి. మండల స్థాయిలో 3వ ర్యాం కు వచ్చింది, నియోజకవర్గ స్థాయిలో ఇందిరా మహిళ శక్తి సంబరాలలో ఎమ్మెల్యే చేతుల మీద ప్రశంసపత్రము తీసుకోవడం జరిగింది. ఈ సంవత్సరం బ్యాంక్ నుండి 25కోట్లు రుణాలు తీసుకున్నామని ఇట్టి రూపాయిలు, 100శాతం తిరిగి చెల్లిస్తున్నామన్నారు. సంఘాలలో మాకు ఎంత అవసరం ఉంటే అంత మేర, బ్యాంకు గ్రా మ సంఘం, శ్రీనిధి, నుండి రుణాలు తీసు కుంటూ దీని ద్వారా మాయొక్క ఆర్థిక పరిమా ణం పెంచుకుంటున్నామని చిన్న సంఘాల సభ్యు లు, వంగాల రజిత, ముక్క స్వర్ణలత, గోవగోని విజయ, ఎం.డి పనాజీ బేగం, దాసరి మంజుల తెలిపారు. ఈ కార్యక్రమానికి సంధ్యరాణి, బానోత్ భక్తిపతి, ఉడుత గోపాల్, గ్రామ నాయకులు, గ్రామ సంఘం సభ్యులు దాసరి మంజుల, రజిత, షహజీ బేగం, ఉడుత సిద్దమ్మ, స్వాతి, కళ్యాణి, అరుణ, సంతోషి, ఇతర సభ్యులు పంచాయతీ కార్యదర్శి, ఎఎస్ఎమ్, అంగావాడి టీచర్లు, వివోఏ బండారి సోమయ్య, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

---

జనగామ వార్త



## సమస్యల పరిష్కారానికై వినతిపత్రం అందచేత



*తరిగొప్పుల, జూలై 24 ప్రభాతవార్త :*

అన్ని రకాల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని, జీవో నెంబర్ 25ను సవరించి, బదిలీల పదోన్నతుల తక్షణమే విడుదల చేయాలని, దీర్ఘకాలికంగా నెలకొన్న తదితర సమస్యలను పరిష్కరించాలని కోరుతు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పిసి) ఆధ్వర్యంలో తహసిల్దార్ మొగుళ్ళ మహిపాల్ రెడ్డి కి గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూటిఎఫ్, డీటీఎఫ్, టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శులు బానోత్ వసంత్ నాయక్, భూక్యా శివరాం నాయక్, కొయ్యడ శ్రీరాములు, మండల శాఖల అధ్యక్ష, కార్యదర్శులు గంగుల ప్రవీణ్, ఆవుల అమర్నాథ్, కొండ శ్రీనివాస్, మనుక సంపత్, ఉపాధ్యక్షులు ఎండీ. యూసుఫ్ పాషా, తేజవత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థ అనర్థాలపై పోలీసు కళాజాత



*తరిగొప్పుల, జూలై 24 ప్రభాతవార్త :*

యువత మత్తుపదార్థాలకు బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పోలీస్ ఏఎస్ఐ రాజయ్య అన్నారు. స్థానిక పీఎం శ్రీ ప్రభుత్వ పాఠశాలలో గురువారం మత్తు పదార్థాలపై పోలీసు కళాబృందంచే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ మాట్లాడుతూ యువత గంజాయి, గుట్కా, డ్రగ్స్, ఆన్లైన్ జూదాలకు దూరంగా ఉండాలని, సైబర్ మోసగాళ్ల బారిన పడకుండా జాగ్రత్తలు వహించాలని, సైబర్‌మోసాలు జరిగితే 1930కి ఫోన్ చేయాలన్నారు. విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండేందుకు విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంఈఓ జానకి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బానోత్ రవీందర్, కళాజాత బృందం ఇన్చార్జి నాగమణి, విలియం, వెంకటేశ్వర్లు, రత్నయ్య, పోలీస్ కానిస్టేబుల్స్ పూల్ సింగ్, శ్రీనివాస్, నారాయణ, విక్రమ్ రాజు, చిరంజీవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దహన సంస్కారానికి ఆర్థిక సహాయం

*తరిగొప్పుల, జూలై 24 ప్రభాతవార్త :*

తరిగొప్పులమండల పరిధిలోని నరసాపూర్ గ్రామ నిరుపేద కుటుంబానికి చెందిన పల్లె మహాలక్ష్మీ అనారోగ్యంతో గురువారం మృతి చెందింది. కడుపేదరికంలో కుటుంబం ఉండగా దహన సంస్కారాల నిమిత్తం గ్రామస్తులు మానవీయ కోణంలో 70వేల రూపాయలు మృతురాలి కుమారునికి అందజేసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## జంగిటి విద్యానాథ్ ఆర్థికసాయం

*బచ్చన్నపేట, జూలై 24 ప్రభాతవార్త :*



కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు సామాజిక నేత జంగిడి విద్యనాథ్ ఓ వ్యక్తికి ఆరోగ్య ఖర్చుల కింద ఆర్థిక సాయం అందించారు. మండలంలోని తేలు కంటి శ్రీనివాస్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంగిటి విద్యనాథ్ ఆర్థికసాయం కింద ఐదువేల రూపాయలు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తేలుకంటి మురళికి అందించారు. ఈ కార్యక్రమంలో వివిధ పత్రిక విలేకరులు పాల్గొన్నారు.

# ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

**-వరంగల్ పోలీస్ కమీషనర్ సన్‌ప్రీత్‌సింగ్**

నెక్కొండ, జులై 24, ప్రభాతవార్త

ప్రజలు అందించే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమీషనర్ నెక్కొండ పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిఖ తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమీషనర్ గురువారం నెక్కొండ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. తనిఖీలపై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమీషనర్‌కు పోలిసు అధికారులు పూలమొక్కలను అందజేసి స్వాగతం పలుకగా సాయుధ పోలీసులు సీపీకీ గౌరవ వందనం చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ సిబ్బంది నిర్వహించే పెరేడ్‌తో పాటు



కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సిసిఐఎన్ఎస్ విభాగాల పనితీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని సీపీ అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు పెండింగ్ కేసులకు సంబంధించి పోలీస్ కమీషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అలాగే స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు, అనుమానితులు, కేడీ, డీసీలు, మిస్సింగ్, ఆస్తి నేరాలకు సంబంధించిన శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు పోలీస్ వ్యవస్థ పాట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నాజాయితీ నిబద్ధతతో విధులు నిర్వహించాలని, ప్రజల సమస్యలు తక్షణ స్పందనతో పాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉందని సీపీ పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో ఈస్ట్ జోన్ డీసీపీ అంఖిత్‌కుమార్, నర్సంపేట ఏసీపీ రవీందర్‌రెడ్డి, నెక్కొండ సిఐ శ్రీనివాస్, ఎస్ఐ మహేందర్, రాజేష్‌రెడ్డి పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

## రాహుల్‌గాంధీతో కంచ ఐలయ్యభేటీ

**-బీసీ రిజర్వేషన్ల పెంపుపై చర్చ**

నర్సంపేట, జులై 24, ప్రభాతవార్త



ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులుమల్లికార్జున ఖర్గేతో స్వతంత్ర నిపుణుల కమిటీ వైస్ చైర్మన్ అయిన నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలంలోని పాపయ్యపేట గ్రామానికి చెందిన ప్రముఖ రచయిత కంచ ఐలయ్యషఫర్డ్ బేటీ అయ్యారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన కుల గణన సర్వే ఎంపైరికల్ డేటా ఆధారంగా స్థానిక సంస్థలు విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లను పెంచుతూ శాసన సభలో చేసిన చట్టం గవర్నర్ రాష్ట్రపతి దగ్గరికి పంపిన బిల్లు అనంతరం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వషన్లు అమలు చేస్తూ కేబినేట్ తీర్మాణం అనంతరం గవర్నర్ మద్దతు ఆర్డినెన్స్ రిజర్వేషన్లపై భవిష్యత్ కార్యాచరణపై ఢిల్లీలో స్వతంత్ర నిపుణుల కమిటీ వైస్ చైర్మన్ కంచ ఐలయ్య పాల్గొని పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్, ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, మంత్రులు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట పట్టణ మసీదు కమిటీ అధ్యక్షునిగా మిర్జామసూద్‌అలీబేగ్

నర్సంపేట, జులై 24, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణ మసీదు కమిటీ అధ్యక్షునిగా మీర్జా మసూద్‌అలీబేగ్‌ను ఎన్నుకున్నారు. మసీదు కమిటీ ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా శాంతియుత వాతావరణంలో గురువారం నిర్వహించారు. ముస్లిం సమాజ భవిష్యత్‌ను ప్రభావితం చేసే ఈ ఎన్నికల్లో స్థానిక ప్రజల ఉత్సాహభరితంగా పాల్గొన్నారు. ఈ ఎన్నికల్లో మొత్తం 749 ఓట్లు పోలయ్యాయి. వీటిలో 6 ఓట్లు తిరస్కరించబడి మంజూరైన ఓట్లు 743 ఈ ఓట్లలో మిర్జా మసూద్ అలీబేగ్ భారీ మెజారిటీతో విజయం సాధించారు. ఆయనకు 444 ఓట్లు లభించాయి. విపక్ష అభ్యర్థికి 290 ఓట్లు పోలుకాగా మిర్జా మసూద్‌అలీబేగ్ 148 ఓట్ల భారీ మెజారిటతో గెలుపొందడం విశేషం. ఈ విజయం మసూద్ అలీబేగ్ నాయకత్వ నైపుణ్యాలను సమాజానికి చేసిన సేవలను ప్రజలు గుర్తించి ఇచ్చిన మద్దతుగా పరిగణించవచ్చని, ఎన్నికల అనంతరం ఆయన మద్దతుదారులు మసీదు ప్రంగణంలో విజయోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మసూద్‌అలీబేగ్ మాట్లాడుతూ ముస్లింల సమగ్ర సంక్షేమం పట్ల ప్రజల ఆకాంక్షను నిదర్శనం ఈ బాధ్యతను నేను నిస్వార్థంగా నెరవేర్చుతానని హామి ఇచ్చారు. ఈ ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న అధికారులు, కమిటీ సభ్యులకు, మరియు శాంతియుతంగా సహకరించిన నగర ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

## ఘనంగా కేటిఆర్ జన్మదిన వేడుకలు

నర్సంపేట, జులై 24, ప్రభాతవార్త



బీఆర్ఎస్ పార్టీ నర్సంపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఘనంగా పార్టీ వర్కింగ్ ప్రెసెడెంట్, మాజీ మంత్రి కేటిఆర్ జన్మదినోత్సవ వేడుకలు గురువారం నర్సంపేట మున్సిపాలిటీ బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాయిడి రవీందర్‌రెడ్డి, జిల్లా నాయకులు నల్ల మనోహర్‌రెడ్డి, లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, నామాల సత్యనారాయణ, పట్టణ క్లస్టర్ బాధ్యులు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి బీఆర్‌టియు జిల్లా అధ్యక్షులు మాజీ కౌన్సిలర్స్ యూత్ అధ్యక్షులు కార్యదర్శులు పట్టణ పార్టీ బాధ్యులు, అన్ని వార్డుల అధ్యక్షులు, కార్యదర్శులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

ఖానాపురం, జులై 24, ప్రభాతవార్త

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ యువత ఐకాన్ కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ మండల కమిటి ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేషనల్ హైవే 365 డివైడర్ మధ్యలో చెట్లు నాటి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, క్లస్లర్ ఇంచార్జిలు గ్రామ పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్‌లు, సొసైటి డైరెక్టర్లు యూత్ నాయకులు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## వన్డే ఆస్ సైంటిస్ట్ కార్యక్రమానికి గీతాంజలి హైస్కూల్ విద్యార్థి

నర్సంపేట, జులై 24, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన్డే ఆస్ సైంటిస్ట్ కార్యక్రమానికి పట్టణంలోన గీతాంజలి హైస్కూల్‌లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి ఎం.హర్షవర్ధన్ ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ గూడూరు ప్రవీణ్‌కుమార్ తెలిపారు. మన్‌కీబాత్‌లో భాగంగా ప్రధాని నరేంద్రమోడీ ప్రసంగిస్తూ విద్యార్థులు ప్రయోగశాలలో ఒక రోజు శాస్త్రవేత్తగా గడపాలని సూచించారు. ఈ క్రమంలో దేశంలోని సిఎస్ఐఆర్‌కు చెందిన 37 ప్రయోగశాలల్లో జులై 21 నుంచి 25 వరకు ఈ అవకాశం కల్పించారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపికైన హర్షవర్ధన్ హైదరాబాద్‌లోని కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రీయల్ రిసెర్చ్‌కు చెందిన ఎన్‌జిఆర్ఐ పరిశోధన కేంద్రంలోని పరిశోధన వాతావరణాన్ని పరిచం చేయడం, శాస్త్రవేత్తలతో చర్చించే అకవాశాన్ని కల్పించడం జరిగిందన్నారు. ఇంత మంచి కార్యక్రమానికి ఎంపికైన హర్షవర్ధన్‌ను గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు, ప్రిన్సిపాల్ ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## శ్రావణమాసంలో పోచమ్మ బోనాలు

నర్సంపేట, జులై 24, ప్రభాతవార్త

పట్టణంలోని పోచమ్మ దేవాలయ కమిటి ఆధ్వర్యంలో శ్రావణమాసాన్ని పురస్కరించుకొని బోనాల పండుగ నిర్వహించనున్నట్లు ఆలయ కమిటి అధ్యక్షులు కల్వచర్ల సుదాకర్‌చారి, ప్రధాన కార్యదర్శి గన్నోజు నందకిషోర్ చారీలు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో పట్టణంలోని పలు కుల సంఘాల పెద్దల సహకారంతో ఈ భోనాల ఉత్సవాలను నిర్వహించున్నట్లు తెలిపారు. సమాజ శ్రేయస్సు కొరకు కృషి చేస్తూ రాజకీయాలకు అతీతంగా సేవా భావంతో నిర్వహిస్తున్న ఈ బోనాల పండుగకు అందరు సహకరించాలని కోరారు. ఈ నెల 27 నుంచి ఆగస్టు 20 వరకు కమిటి ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## భోజ్యానాయక్‌తండాలో తీజ్ పండుగ

నర్సంపేట, జులై 24, ప్రభాతవార్త

భోజ్యానాయక్‌తండాలో తీజ్‌పండగ ఘనంగా నిర్వహించారు. గురువారం తండాలో 9 రోజుల పాటు గోధుమలతో తయారైన(తీజ్)ను యువతులు ఉపవాసాలు ఉండి ఎంతో భక్తితో పూజించి నృత్యాలతో కోలాటాలతో రంగ వైభవంగా ఊరేగింపుగా వెళ్లి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం డీఎస్పీ నారాయణ, సీఐ సాగర్, సీఐ శంకర్, జంపయ్య, మాజీ సర్పంచ్ లలిత వీరన్న, నాదం సూరయ్య, వీరన్న, నారాయణ, భద్రు, జగ్గు, శ్రీను, తిరుపతి, మోతిలాల్, రాజ్‌కుమార్, మంగులాల్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## పంచాయతీ కార్యదర్శిని నియమించాలని గ్రామస్తుల వినతి

చెన్నారావుపేట, జులై 24, ప్రభాతవార్త



తమ గ్రామానికి పంచాయతీ కార్యదర్శిని నియమించాలంటూ మండలంలోని జల్లి గ్రామస్తులు గురువారం వినతిపత్రం అందించారు. ఈ మేరకు వారు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సూపరిండెంట్ పర్వీనాకు విన్నవించుకొని వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడాది కాలంగా గ్రామానికి పంచాయతీ కార్యదర్శి లేక పాలన కుంటుపడుతుందన్నారు. చిన్న చిన్న సమస్యలు పరిష్కారం కాక ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఇప్పటికే జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. గ్రామాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం పూర్తి స్థాయిలో పంచాయతీ కార్యదర్శిని ఏర్పాటు చేయాలన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఎన్‌హెచ్‌ఆర్‌సి జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం రమేష్, కొర్ర మోహన్, నూనె తిలక్, జరుపుల ప్రవీణ్, మేర్గు లెనిన్ తదితరులు ఉన్నారు.

# తల్లి కొసం ఒక్క చెట్టు అనే నినాధం తో ప్రతి మానవుడు చెట్లను నాటాలి

*భూపాలపల్లి, జూలై 24, ప్రభాతవార్త*

తల్లి కోసం ఒక్క చెట్టు అనే నినాదంతో ప్రతి మానవుడు చెట్లను విరివిగా నాటాలని ఏరియా ఇంచార్జ్ జిఎం కవీంద్ర అన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ జిఎం మాట్లాడుతూ గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు తల్లి కొసం ఒక్క చెట్టు అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు దృడ సంకల్పంతో చెట్లను నాటాలని ఆయన పిలుపునిచ్చారు. స్థానిక సింగరేణి ఉన్నత పాఠశాలలో2407 2025 గురువారం రోజున విద్యార్థులతో కలిసి చెట్లను నాటారు. గౌరవ సింగరేణి చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు పర్యావరణ పరిరక్షణ, వాతావరణ సమతుల్యత, జీవావరణ వ్యవస్థను సింగరేణి పరిసర ప్రాంతాల్లో స్థాపించడంలో భాగంగా ఖాళీ స్థలాలు, ఓబి లలో మొక్కలు నాటి సింగరేణిని హరిత సింగరేణిగా మారుస్తూ పర్యావరణ సమతుల్యతతో పాటు సింగరేణి పరిసర ప్రాంతాల్లో పచ్చటి వనాలను పార్కులను ఏర్పాటు చేసి సింగరేణిని హరిత సింగరేణిగా మార్చడం లో అందరూ భాగస్వామ్యం అవడం సంతోషదాయకమని అన్నారు. సింగరేణి నందు సుమారు 5600 హెక్టార్లలో 6 కోట్లకు పైచిలుకు మొక్కలను నాటి పరిసర ప్రభావిత



గ్రామాలకు మొక్కలను సరఫరా చేసి సింగరేణి చుట్టుపక్కల కూడా హరితవనాలు పెంపొందించడంలో ముఖ్యభూమికను పోషిస్తున్నాం అన్నారు . భూమి పై వున్న ప్రతి ఒక్క మానవుడు రోజుకి 280 కిలోల ఆక్సిజన్ పీల్చుకుంటుందని, దానికోసం కనీసం 3 చెట్లనుండి 6 చెట్లు నాటలని, వాటి సంరక్షణ చూసుకోవాలని పిలుపునిచ్చారు. సింగరేణి కార్మికులు, వారి కుటుంబాల పబ్లిక్ పార్కులను మరియు గార్డెన్లను సైతం పెంచి కాలనీలలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తున్నా మన్నారు .అదేవిధంగా సింగరేణి ఖాళీ స్థలాలు మరియు పరిసర ప్రాంతాలతో పాటు కార్మికుల ఇళ్లలో కూడా మొక్కలు పెంచడానికి భూపాలపల్లి ఏరియాలో ఒక ప్రత్యేక నర్సరీని ఏర్పాటు చేసి వాటిలో వివిధ రకాల మొక్కలను పెంచి అందరి అవసరాలను తీరుస్తున్నది ఆయన తెలియ జేశారు. ఈ కార్యక్రమం లో ఏజీఎం సివిల్ వి. రవి కుమార్ ,పోషమల్లు ఎన్విరాన్మెంట్ అధికారి ఏరియా ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, సింగరేణి ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ జాన్సీ రాణి, మరియు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేటీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే గండ్ర దంపతులు

**బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో**

**ఘనంగా బర్త్ డే వేడుకలు**

**రక్తదానం చేసిన మాజీ ఎమ్మెల్యే గండ్ర**

*భూపాలపల్లి, జూలై 24, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు,భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఏమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ మాజీ చైర్పర్సన్ !! భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి గండ్ర జ్యోతి .భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్ని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి రక్తం దానం చేసి, అనంతరం కేక్ కట్ చేసి, కేటీఆర్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం గండ్ర జ్యోతి బిఆర్ఎస్ పార్టీ నాయకులతో భూపాలపల్లి జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.గణపురం మండలం, చెల్పూర్ గ్రామ మాజీ సర్పంచ్ మధుసూదన్ రావు ఆధ్వర్యం లో చెల్పూర్ బస్ స్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన కేటీఆర్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్ని, కేక్ కట్ చేసి, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో మరియు భారత రాష్ట్ర సమితి పార్టీని సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లడానికి భగవంతుడు ఆశీర్వాదం ఇవ్వాలని కోరుకుంటూ ఆ దేవుని ప్రార్థిస్తూన్నా.మరి కేటీ రామారావు ఈరోజు చాలామంది నాయకులకు కొడుకులు ఉంటారు కానీ తండ్రి తగ్గ తనయుడిగా పోరాట పటిమతో తెలంగాణ రాష్ట్రం సాధించడంలో క్రియాశీలక పాత్ర పోషించిండు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కూడా కేటీఆర్ అదే పద్ధతిలో తెలంగాణ రాష్ట్రానికి కేటీఆర్ కీలకమైనట్టు వంటి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అదేవిధంగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఇండస్ట్రీస్ మంత్రిగా తెలంగాణ రాష్ట్ర యొక్క రూపు రేఖలు



మార్చినటువంటి గొప్ప నాయకుడు. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ విశ్వ నగరంగా కావడానికి ఎంతో కృషి చేశారు. నేను ఈ మధ్యకాలంలోనే అమెరికా పర్యటన చేసి వచ్చిన అమెరికా కంటే కూడా మన హైదరాబాదేం తక్కువ కాదు అమెరికాలో ఒక పట్టణం లో రెండు హై టవర్స్ ఉంటాయి. కానీ మనం ఈరోజు హైదరాబాద్లో వెస్ట్ సైడ్ పోతే మొత్తం కూడా పెద్ద పెద్ద ఆకాశాన్ని అందుకునేటువంటి టవర్లు ఉన్నాయి. ఈరోజు హైదరాబాదు అనేక పారిశ్రామిక రంగాలకు సెంటర్ పాయింట్గా ఈరోజు ఎంతో మందికి ఉపాధిని ఇచ్చేటువంటి కార్యక్రమాలు ఆయన 10 సంవత్సరాల కాలంలో ఎంతో చొరవ చూపెట్టి ప్రపంచంలో అనేక పెద్ద సంస్థ లైనట్టువంటి మైక్రోసాఫ్ట్ గాని, గూగుల్ గాని అదేవిధంగా ఎన్నెన్నో పెద్ద సంస్థలన్నీ కూడా హైదరాబాద్ తీసుకొచ్చి, అదేవిధంగా ఫార్మా రంగంలో కూడా ఎన్నో పెద్ద పరిశ్రమలు ఇక్కడ తీసుకురావడంతో పాటు ఒక పెద్ద సిటీ ఉండాలి అని ఒక ఫార్మా సిటీని కూడా పెద్ద మొత్తంలో ల్యాండ్ సేకరించి పరిశ్రమలు పెట్టడానికి ఎంతో ముందు చూపునటువంటి నాయకుడు మన వరంగల్ జిల్లాలో కూడా కాకతీయ టెక్స్టైల్ పార్కును ఈరోజు మన ప్రాంతం నుంచి భీమండికి అదేవిధంగా ఎక్కడెక్కడకు మహారాష్ట్ర, బొంబాయి ప్రాంతాల్లో కెళ్ళి ఉద్యోగాలు చేసుకోవడం ఎందుకు మన బిడ్డలు మన దగ్గర చేసుకోవాలని ఉద్దేశంతోటి ఒక మెగా టెక్స్ టైల్స్ ఏర్పాటు చేశారు.మన భూపాలపల్లి పట్టణాన్ని కూడా వారు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ మంత్రిగా ఉండి దాదాపు ఒక 50 కోట్ల రూపాయలు తోటి డ్రింకింగ్ వాటర్ సమస్య గురించి గానీ, ఈరోజు మన ప్రాంతంలో ఉండేటువంటి వాళ్లకు ఆడుకోవడానికి క్రీడా ప్రాంగణాలు గానీ మార్కెట్లో ఈరోజు అవసరాలు పెరుగుతా ఉంటే ఎక్కడికక్కడ మరి కూరగాయల వెజిటేబుల్ సెంటర్ పెట్టుకోడానికి గాని ఇట్లా అనేక కార్యక్రమాలు ఈరోజు భూపాలపల్లి యొక్క దిశను దశను మార్చినటువంటి నాయకుడు. మనకు మెడికల్ కాలేజ్ రావడానికి కూడా ప్రత్యేక చోరువ తీసుకొని అది వచ్చే వరకు చూసినటువంటి నాయకుడు. భూపాలపల్లి లో ట్రాఫిక్ని దృష్టిలో పెట్టుకొని ఒక బైపాస్ రోడ్డు రావడానికి కూడా సహకరించినటువంటి నాయకుడు మన కేటీఆర్ గారు. మరి యువకుడుగా మరి యువకుల్లో యువకుడిగా పెద్దల్లో పెద్దవాడిగా అందరిలో అందరివాడిగా ఉండి ఈరోజు ప్రసంశలు పొందుతున్నారు. ఈ రోజు బి ఆర్ ఎస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి ఆయన జన్మదినాన్ని జరుపుకోవడం చాలా సంతోషం. మీ అందరూ కూడా పాల్గొని అన్ని దానాల కంటే మిన్న రక్తదానమే మిన్న అని నేడు ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరంలో పాల్గొన్ని రక్త ధానం చేసిన మీ అందరికీ ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియచేశారు. అదే విధంగా ఈ నెల 27 తేదీన శ్రీ కేటీఆర్ గారు భూపాలపల్లి నియోజక వర్గాన్నికి విచ్చేస్తున్న సందర్భంగా ప్రతి ఒక్కరూ ఇట్టి కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమంను విజయ వతం చేయాలని కోరారు.

జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# బొగ్గు గనులను పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి

*భూపాలపల్లి, జూలై 24, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.హెచ్.రమేష్ బాబు బొగ్గు గనులను పరిశీలించారు. మేనేజర్ మరియు సేఫ్టీ అధికారుల పర్యావేక్షణలో కేటీకే ఐదవ బావిలోపలికి ప్రత్యక్షంగా దిగినారు. జిల్లాలో జరుగుతున్న మైనింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. బొగ్గు గని కార్మికుల సంక్షేమం మరియు రక్షణ కోసం చేపడుతున్న చర్యలను అధికారులు న్యాయమూర్తికి వివరించారు. మైన్ మేనేజర్లు, సేఫ్టీ అధికారులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

**బాలయ్యపల్లిలో సీసీ కెమెరాల ప్రారంభం**

**పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

*రేగొండ, జూలై 24 ప్రభాతవార్త :*

శాంతి భద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాలే అసలైన ఆయుధాలని, ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం కొత్తపల్లి గోరి మండలంలోని బాలయ్యపల్లి గ్రామంలో స్థానిక పోలీసు శాఖ ప్రోత్సాహంతో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తొట్ల తిరుపతి యాదవ్ సహకారంతో రూ. 1.20 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఎమ్మెల్యే గండ్ర అధికారికంగా ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ గ్రామాల్లో నేరాలు, దొంగతనాలను సమర్థవంతంగా అరికట్టడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఏదైనా అవాంఛనీయ ఘటన జరిగితే, నేరస్తులను తక్షణమే గుర్తించి, అరెస్టు చేయడానికి పోలీసులకు సీసీ కెమెరాలు అత్యంత విలువైన ఆధారాలను అందిస్తాయని వివరించారు. నేర పరిశోధనలో ఇవి పోలీసుల మిత్రుడిగా నిలుస్తాయని ఆయన ప్రశంసించారు. రద్దీ ప్రాంతాలు, వాణిజ్య సముదాయాలు, నివాస కాలనీలు, ఇళ్ల వద్ద ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాల్సిన ఆవశ్యకతను ఎమ్మెల్యే గండ్ర వివరించారు. సామాజిక భద్రతకు ఇది తప్పనిసరి అని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల తోడ్పాటులో ప్రజలు భాగస్వాములై నేరాలను అరికట్టాలని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావును తొట్ల తిరుపతి కుటుంబ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల సిఐ మల్లేష్ యాదవ్, రేగొండ రెండవ ఎస్సై షాఖాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, ఎంపీడీవో రాంప్రసాద్, పంచాయతీ కార్యదర్శి సరిత, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాల నరసయ్య, నాయకులు పున్నం రవి, పట్టెమ్ శంకర్, బైకాని కుమార్, పొన్నగంటి వీరబ్రహ్మం, మేకల బిక్షపతి, వావిలాల రమేష్, బోయిని వినోద్, పత్తి ప్రభాకర్, తోకల సురేందర్ రెడ్డి, పంగ ఐలయ్య, గట్టు ప్రదీప్, సురం వీరేందర్, మధసు చిరంజీవి, తోట్ల పెద్ద తిరుపతి, తొట్లా శివకుమార్, వంగ కొమురయ్య, వంగ సాంబయ్య, శ్రీపతి సాంబయ్య, శ్రీపతి కుమార్, తోట్లా కుమారస్వామి పాల్గొన్నారు.



# ఎస్‌బిఐ బ్యాంకులో బంగారంపై లోన్ కోసం ఇబ్బందులు

**-పెట్టుబడి సీజన్‌లో బ్యాంకుల సేవలు అంతంత మాత్రమే**

*బయ్యారం,జూలై24,ప్రభాతవార్త:*

బయ్యారం మండలంలో యూనియన్ బ్యాంక్, గ్రామీణ వికాస్ బ్యాంక్, రైతు సహకార బ్యాంక్, ఎస్.బి.ఐ బ్యాంకులు ఉన్నాయి. మండలంలో పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడి పలువురు జీవనాధారం సాగిస్తుంటారు. వ్యవసాయ పెట్టుబడుల కోసం బ్యాంకులో బంగారు ఆభరణాలు తనఖా పెట్టి లోన్‌ల కోసం బ్యాంకుల చుట్టూ తిరుగుతూ నగదు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏజెన్సీ మండలం కావడంతో సాగు భూమి ఉన్నా పట్టాపాస్‌బుక్‌లు రాక రైతులు ప్రైవేట్ బ్యాంకులను ఆశ్రయించి తమ అవసరాలు తీర్చుకుంటున్నారు. బయ్యారం ఎస్‌బిఐ బ్యాంకులో ఇటీవల బ్యాంకు మేనేజర్ బదిలీపై వెళ్లడంతో వ్యవసాయ అవసరాల కోసం రైతులు తమ పెట్టుబడి కోసం 20రోజుల నుండి బ్యాంకు ఖాతాదారులు బంగారంపై లోను పొందేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిసింది.



**బ్యాంకు ఖాతాదారుడు:రైతు ఇంద్రారెడ్డి**

బయ్యారం ఎస్‌బిఐ బ్యాంకు నందు ఖాతా ఉన్నా మా వ్యవసాయ పెట్టుబడి కోసం డబ్బులు బయట దొరకడం లేదని, బంగారంపై రుణం తీసుకునేందుకు గత పది రోజుల నుండి తిరుగుతున్నా రుణం పొందలేకపోతున్నా మన్నారు. ఇట్టి విషయంపై బ్యాంకు క్యాషియర్ నాగరాజును వివరణ కోరగా గతంలో పనిచేసిన మేనేజర్ బదిలీపై వేరు ప్రాంతం వెళ్లారని రోజు బ్యాంకు లావాదేవీలు జరుగడానికి తాత్కాలిక మేనేజర్‌ను బయ్యారం బ్రాంచ్‌కు అధికారులు పంపిస్తున్నారని, బంగారు ఆభరణాలపై రుణం పొందాలంటే నూతన మేనేజర్ రావాల్సిందేనని నా చేతిలో ఏమి లేదని తెలిపారు.

## చిన్నారితో ప్రభుత్వ విప్ ముచ్చట్లు

*చిన్నగూడూరు,జూలై24,ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న రేషన్‌కార్డుల పంపిణీలో భాగంగా గురువారం ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ చిన్నగూడూరు మండలకేంద్రంలో లబ్ధిదారులకు రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. అనంతరం తిరిగి వెళ్తున్న క్రమంలో చిన్నారి వేదాన్షికను దగ్గరకు తీసుకొని కొద్దిసేపు ముచ్చటించారు. పరిపాలన పరంగా ఎంత బిజీగా ఉన్నా చిన్నారిని చూడగానే దగ్గరకు తీసుకొని కబుర్లు చెప్పి పాపను తల్లిదండ్రులకు అప్పగించి తిరిగి వెళ్లిపోయారు.

## ఆయిల్‌ఫామ్ సాగుతో అధిక లాభాలు

**-జిల్లా ఉద్యాన,పట్టుపరిశ్రమ అధికారి మరియన్న**

*మహబూబాబాద్ అగ్రికల్చర్,జూలై24,ప్రభాతవార్త:*

ఆయిల్‌ఫామ్ పంట సాగుతో అధిక లాభాలు పొందవచ్చని మహబూబాబాద్ జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న అన్నారు. గురువారం కురవి మండలంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ఆయిల్‌ఫామ్ తోటలో అంతర పంటలుగా కోకో, వక్క, జాజికాయ, మిరియాల సాగుతో అదనపు ఆదాయం పొందవచ్చన్నారు. ఎకరానికి లక్షా యాభై వేల రూపాలయ ఆదాయం పొందవచ్చన్నారు. అకాల వర్షాలు, గాలులు, వడగళ్లు వలన వరి పంటలకు నష్టం జరిగే అవకాశం ఉందని, ఈ పంటలకు కూలీల ఖర్చు ఎక్కువ అన్నారు. ఆయిల్‌ఫామ్ పంటకు అకాల వర్షాలు, గాలులతో ఎలాంటి నష్టం వాటిల్లదని, చీడపీడల బెడద కూడా తక్కువ అని, కోతులు, కుక్కలు, దొంగల బెడద లేదన్నారు. ఆయిల్‌ఫామ్ తోటలను 5ఎకరాలకు బార్య, భర్తలు కలసి చూసుకోవచ్చని కూలీల అవసరం లేదని, పురుగు, ఎరువుల మందుల వాడకం చాలా తక్కువ అన్నారు. బోర్లకింద ఆయిల్‌ఫామ్, పండ్లతోటలు, కూరగాయలు, పూలు, మల్బారీ పలు రకాల ఉద్యాన పంటలు సాగు చేయాలన్నారు. ఒక ఎకరానికి పామాయిల్ గెలల దిగుబడి పది టన్నులు ఒక ఎకరానికి లక్షకు పైగా ఆదాయం నెలనెలా స్థిరమైన ఆదాయం ఆయిల్‌ఫామ్‌తోనే సాద్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్‌రెడ్డి, అధికారులు వీరబాబు, నర్సింహారావు, మనోజ్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ కె.నాగరాజు, శాంతిప్రియ, శాంతి, ప్రియదర్శిని, ఎఈవోలు దేవా, విజేందర్, రమ్య, ఆయిల్‌ఫెడ్ ఫీల్డ్ సిబ్బంది నాగరాజు, శ్రీకాంత్, కరుణాకర్, బిందు సేద్య ప్రతినిధులు అశోక్, కారంత్, రైతులు వెంకట్‌రెడ్డి, పుల్లయ్య, గణేష్, సూర్యప్రకాష్‌రావు, రాంరెడ్డి పాల్గొన్నారు.



## పేదవారికి భరోసా కాంగ్రెస్ పార్టీ

**-రేషన్‌కార్డులను అందజేసిన వెంకట్‌నాయక్**

*మహబూబాబాద్ టౌన్,జూలై24,ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పేదవానికి కాంగ్రెస్ పార్టీ భరోసా అని ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ అన్నారు. గురువారం మున్సిపాలిటి పరిధిలోని సుందరయ్య నగర్ 15వ వార్డు, గుమ్మునూరులో లబ్ధిదారులకు రేషన్‌కార్డుల కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో 4.76లక్షల కొత్త రేషన్‌కార్డులను జారీ చేశారని, రేషన్ పథకం మరో మైలురాయిని చేరిందని దీంతో ఇప్పటి వరకు 15.53లక్షల మందికి లబ్ధి చేకూరుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు పేదవాడి ఆకలి తీర్చడానికి ఉచిత సన్నబియ్యం పంపిణి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. మహిళలకు ఉచిత బిస్సుసౌకర్యం, రైతుభరోసా, రైతుభీమా, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 10లక్షలు, ఇందిరమ్మ ఇళ్లు, సన్న రకం ధాన్యంకు క్వింటాల్‌కు రూ.500బోనస్, భూభారతి అమలు, బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు తదితర పథకాలను అమలు చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి, రామచంద్రు, దుర్గేష్, శ్రీనుగౌడ్, ముంజాల రాజేందర్‌గౌడ్, చెన్నా సీతారాములు, లింగాల వీరభద్రంగౌడ్, శంకర్‌నాయక్, యాకుబ్‌పాషా, ఎస్.కె గఫూర్, కొత్త యుగంధర్‌రెడ్డి, రాము, సుందర్, ఆంగ్లి, దేవి, రాధ, హమ్మి, క్రాంతి, సుక్కి, మంగ్లి తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

**-జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి రవిరాథోడ్**

*గార్ల,జూలై24,ప్రభాతవార్త:*

వైద్యులు స్థానికంగా ఉంటూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి రవిరాథోడ్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని ముల్కనూరు పిహెచ్‌సిలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచాలన్నారు. విదుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాభావ పరిస్థితుల్లో వైద్య సిబ్బంది స్థానికంగా ఉంటూ ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని, ఎవరైనా విదుల్లో నిర్లక్ష్యం వహిస్తే వారిపై చర్యలు తప్పవన్నారు. ముల్కనూర్, గార్ల మండల పరిధిలో జరుగుతున్న అబార్షన్‌లపైన విస్తృతంగా సమీక్ష నిర్వహించి 15వారాలపైన జరిగిన అబార్షన్‌లపై నిఘా పెట్టాలని, అనుమానిత అబార్షన్‌ల యొక్క వివరాలు జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయానికి అందించాలన్నారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం, వైద్యాధికారులు డాక్టర్ రాజ్‌కుమార్‌జాదవ్, డాక్టర్ శివ, డిప్యూటి డెమో ప్రసాద్, సక్కుబాయి, లోక్య, ఎం.ఎల్.హెచ్.పిలు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## గిరిజనేతర రైతులకు భూహక్కు పత్రాలు ఇవ్వాలి

**-ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతి**

*బయ్యారం,జూలై24,ప్రభాతవార్త:*



బయ్యారం మండలంలో అభివృద్ధి పనుల్లో భాగంగా గురువారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య బయ్యారం పర్యటన సందర్భంగా నారాయణ పురం గ్రామంలో గిరిజన, గిరిజనేతర రైతుల భూములకు సంబందించిన హక్కుపత్రాలు ఇవ్వాలని, సాగు రైతులకు పట్టాపాస్‌పుస్తకాలు ఇవ్వాలని కోరుతూ రైతుభరోసా నిధులు కూడా విడుదల చేయాలని, 70ఏళ్ల నుండి గిరిజనేతరులు ఈ ప్రాంతంలో నివసిస్తున్నారని అట్టి భూములకు హక్కు పత్రాలు కల్పించి గ్రామంలో సీసీరోడ్లు, డ్రైనేజి, ఇందిరమ్మ ఇళ్ల సమస్యలు తెలియజేస్తూ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గణేష్, వంశీ, కోటి, మల్లేశ్వరి, సాగర్, సురేష్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు

*బయ్యారం,జూలై24,ప్రభాతవార్త:*




బయ్యారం మండలంలో బిఆర్‌ఎస్‌పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను మండలపార్టీ అధ్యక్షుడు తాత గణేష్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పి చైర్‌పర్సన్ ఆంగోతు బిందు హాజరైయ్యారు. ఈ సందర్భంగా బయ్యారం, గంధంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో క్షయ వ్యాదిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్‌లు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్ని రంగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, ప్రజలకు ఇచ్చిన హామిలు ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వదిలివేసి తమ మార్కు కోసం అమలుకాని హామిలను ప్రకటించి గద్దెనెక్కారని రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ, ఇరుప రాజేష్, మమత, సంపత్, శ్రీను, లక్ష్మణ్, శరత్, శ్రీను, రాము, ప్రవీణ్, యాకయ్య, రవి, గోపి, రాజ్‌కుమార్, మంజు, రవి తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో కాషాయ జెండా ఎగురవేస్తాం

*చిన్నగూడూరు,జూలై24,ప్రభాతవార్త:*

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ జెండా ఎగురవేస్తామని బిజెపి జిల్లా కన్వీనర్ చీకటి మహేష్‌గౌడ్ అన్నారు. గురువారం మండలకేంద్రంలో స్థానిక సంస్థల కన్వీనర్ గంధసిరి మధు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఓటమి భయంతోనే ఎన్నికలను జాప్యం చేస్తుందన్నారు. స్థానిక ఎన్నికల్లో ఎప్పుడు వచ్చినా బిజెపి పార్టీ సిద్ధంగా ఉందని, పార్టీ కార్యకర్తలు పోలింగ్ బూత్‌స్థాయిలో పార్టీని పటిష్టం చేయాలన్నారు. మండలపార్టీ అధ్యక్షుడు ఘనగాని వేణు, మాచర్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హుల అందరికి రేషన్‌కార్డుల పంపిణీ

**సర్వేల ఆధారంగా అభ్యర్దులకు టికెట్లు**

**కాంగ్రెస్ గ్రామశాఖల ఆధ్వర్యంలో రేషన్‌కార్డులు : ఎమ్మెల్యే డా.మురళినాయక్**



నెల్లికుదురు,జులై 24, ప్రభాతవార్త

గత 10సంవత్సరాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు అన్యాయం చేసిందని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులైన పేదవారికందరికి రేషన్‌కార్డులను అందచేసిన ఘనత ప్రజాపాలన ప్రభుత్వం కాంగ్రెస్‌పార్టీకే దుక్కుతుందని స్దానిక ఎమ్మెల్యే డా.మురళీనాయక్ అన్నారు.గురవారం మండల కేంద్రంలోని రైతు వేధిక భవనంలో మండలంలోని వివిధ గ్రామాల్లో మంజూరైన రేషన్‌కార్డుల లబ్దిదారులకు స్దానిక ఎమ్మెల్యే డా.మురళీనాయక్ చేతుల మీదుగా స్దానిక కాంగ్రేస్ పార్టీ నాయకుల సమక్షంలో అందచేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్టాడుతూ...తెలంగాణ రాష్ట్రం వచ్చాక రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం 10సంవత్సరాల్లో పేదలకు ఏలాంటి రేషన్ కార్డులు ఇవ్వకుండా మోసం చేసిందన్నారు.ప్రజల మద్దతు గెలిచిన ప్రజాప్రభుత్వం కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని,దీనిలో బాగంగా మహిళలకు ఉచిత బస్స్ ప్రయాణం, 200యూనిట్ల గృహావిద్యుత్,వ్యవసాయానికి ఉచిత విద్యుత్ విద్యుత్,రైతులకు రుణమాఫీ,పంటలకు మద్దతు ధర,సన్నొడ్లకు బోనస్,ఇందిరమ్మ ఇండ్లు ఇలా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తు మాట నిలబెట్టుకుంటున్న ప్రభుత్వం కాంగ్రేస్ ప్రభుత్వమే అన్నారు.అర్హులైన పేదవారందరికి రేషన్‌కార్డులు మంజూరి చేశామని,రేషన్‌కార్డులను కాంగ్రేస్ గ్రామ కమిటీలు,ఇందిరమ్మ కమిటీ సమక్షంలో అర్హులందరికి అందచేయడం జరుగుతుందని తెలిపారు.ప్రజలు ప్రజాపాలన ప్రభుత్వం అమలు చేస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని రాబోవు స్ధానిక సంస్దల ఎన్నికల్లో అధిక మేజారిటీతో గెలిపించేకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నరేష్,ఎంపిడిఓ కుమార్, డిసిసి అధ్యక్షులు భరత్‌చందర్‌రెడ్డి,కాంగ్రేస్ పార్టీ జిల్లా బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు ఎడెళ్ళ యాదవరెడ్డి,మాజీ అద్యక్షులు సత్యపాల్‌రెడ్డి,డిసిసి ఉపాద్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్,జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మిరెడ్డి,కాంగ్రేస్ పార్టీ కిసాన్ రాష్ట్ర నాయకులు పెరుమాండ్ల గుట్టయ్యగౌడ్,మండల కాంగ్రేస్ అద్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్‌గౌడ్,మండల యూత్ కాంగ్రేస్ అద్యక్షులు మద్ది రాజేష్,నెల్లికుదురు గ్రామశాఖ అద్యక్షులు రత్నపురం యాకయ్య,నాయకులు ఇట్టి దేవేందర్,ఆకుతోట సతీష్,పులి వెంకన్న,వెన్నం క్రాంతి,కొప్పు శ్రీను,కుమ్మరికుంట్ల మౌనేందర్‌లతోపాటు వివిధ గ్రామాల నాయకులు,రేసన్‌కార్డుల లబ్దిదారులు తదితరులు పాల్గోన్నారు.

## రూ.1లక్ష ఇండ్ల బిల్లుల ఖాతాల్లో పడ్డాయి : లబ్దిదారులు

**ఆనందంలో లబ్దిదారులు**

నెల్లికుదురు,జులై 24, ప్రభాతవార్త



ఇటీవల కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదవారి సొంతింటి కళ ఇందిరమ్మ ఇండ్లను మంజూరి చేయగా,ఇండ్లకు సంబందించిన మొదటిధపా ఇండ్ల బిల్లు బేసిమెంట్ లేవల్ రూ.1లక్ష చొప్పున మండల కేంద్రం నెల్లికుదురులో పడ్డట్లు లబ్దిదారులు బత్తిపట్ల లక్ష్మితోపాటు పలువురు లబ్దిదారులు అనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రేస్‌పార్టీ నాయకులు పలువురు మాట్లాడుతూ...మండల కేంద్రంలో రూ.15లక్షలు 15మంది ఖాతాల్లో ఇందిరమ్మ ఇంటి డబ్బులు మొదటి దఫ చెల్లింపులు జరిగినట్లు తెలిపారు.కాంగ్రేస్ ప్రభుత్వం మాటి ఇచ్చిందంటే మాట నిలబెట్టుకునే ప్రభుత్వం అన్నారు.త్వరంలో బేసిమెంట్ వరకు ఇంటి నిర్మాణం చేసుకున్న లబ్దిదారులకు ప్రతి ఒక్కరికి బిల్లులు పడ్తాయని,లబ్దిదారులు త్వరగా నిర్మాణాలు చేపట్టుకుని బిల్లులు పొందాలని అశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రేస్ మండల అద్యక్షులు మద్ది రాజేష్,నాయకులు పులి వెంకన్న,నెల్లికుదురు మాజీ ఉప సర్పంచ్ గుండ్లపల్లి యాకయ్య,వెన్నం క్రాంతి,కుమ్మరికుంట్ల మౌనేందర్,దొంతుల శ్రీకాంత్,రంగస్వామి,ఎచ్ మల్లేష్‌లతోపాటు ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటిఅర్ జన్మధిన వేడుక

నెల్లికుదురు,జులై 24, ప్రభాతవార్త



మండల కేంద్రం నెల్లికుదురులోని బిఅర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో బుధవారం బిఅర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ అద్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు జన్మధినంను పురష్కరించుకుని మండల పార్టీ ఆధ్వర్యంలో కేక్‌ను కట్ చేసి,ఘనంగా జన్మధిన వేడుకను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి వెన్నాకుల శ్రీనివాస్,నెల్లికుదురు గ్రామశాఖ అద్యక్షులు ఆదిరెడ్డి,నాయకులు బాలాజీ నాయక్,కాసం వెంకటేశ్వర్‌రెడ్డి,బత్తిని అనీల్‌గౌడ్,బోజ్యా నాయక్,బిక్కునాయక్,మంద అశోక్,వీరగాని మల్లేషం,కందగట్ల వెంకటేష్,వరిపెఉల్లి వెంకటేష్,కొంరెల్లీలతోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

ఇనుగుర్తి ప్రభాతవార్త జూలై 24



మండల కేంద్రంలోని పెద్ద బస్టాండ్ సెంటర్ లో బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బేతమల్ల చంద్రయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి గురువారం ఘనంగా నిర్వహించారు పిఎసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి,జాటోత్ అరుణ హరిచంద్, మాజీ ఎంపిటిసి పింగిలి శ్రీనివాస్,మంగ్య నాయక్ వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు

## వేతనం ఇప్పించాలని ఎంపీడీవోకు ఆపరేటర్లు వినతిపత్రం

నరసింహులపేట... జూలై 24... ప్రభాతవార్త....

కార్యాలయంలో చాలీచాలని వేతనంతో పనిచేస్తున్న మాకు తమకు చెల్లించవలసిన వేతనం ఇప్పించాలని గురువారం ఎంపీడీవో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు ఎంపీడీవో రాధికకు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఆపరేటర్లు కరుణాకర్ మాట్లాడుతూ చాలీచాలని వేతనంతో పాటు నిత్యం పని భారం మీద పడిన పని చేస్తున్నామని అయినప్పటికీ తమకు ఏప్రిల్ నెల నుండి నేటి వరకు కూడా వేతనాలు లేక తమ కుటుంబాలు అనేక ఇబ్బందులు గురవుతున్నామని ఇప్పటికైనా తమకు చెల్లించవలసిన వేగంతో పాటు ఉద్యోగ భద్రత హెల్త్ కార్డు ఇప్పించాలని ఎంపీడీవోకు వినతి పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో ఆపరేటర్లు ఎం సారయ్య ఎండి శంషుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



తొర్రూరు వార్త

## పోడు భూమిని సాగు చేయడానికి ప్రయత్నించగా అటవీ అధికారులు అడ్డగింత

ఇనుగుర్తి ప్రభాతవార్త జూలై 24



పోడు భూమిని సాగు చేయడానికి ప్రయత్నించగా అటవీ అధికారులు అడ్డుకోగా పురుగుల మందు సేవించిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే మండలంలోని రాము తండాకు చెందిన గిరిజనులు ఇనుగుర్తి నార్త్ బీట్ లోని 1143 కంపార్ట్మెంట్ ఫారెస్ట్ పరిధిలోని పోడు భూమిని సాగు చేయడానికి ప్రయత్నించగా అటవీ అధికారులు అడ్డుకున్నారు దీంతో మనస్థాపానికి చెందిన రాము తండాకు చెందిన ఇద్దరు మహిళలు జర్పుల అచ్చమ్మ, లకావత్ లాలి పురుగుల మందు సేవించగా స్థానికులు 108 అంబులెన్స్ లో ఏరియా ఆసుపత్రికి తరలించారు కాగా స్థానిక గిరిజనులు మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుంచి పోడు చేసుకుంటున్నామని మాభూమి మాకే కావాలని భూమి కోసం మరో పోరాటం చేస్తామని గతంలో కూడా మాపై అనేక కేసులు మోపారని గత ప్రభుత్వం పోడు భూములకు అక్కుపత్రాలు ఇవ్వగా కేవలం మా తండా గిరిజనులనే విస్మరించారని పలుమార్లు దరఖాస్తు చేసిన అటవీ అధికారులు తిరస్కరించాలని గిరిజనులు తెలిపారు కొత్తగా పోడు చేస్తే కేసుల పాలవుతారు అటవీ రేంజ్ అధికారి విజయలక్ష్మి ్మ కొత్తగా పోడు చేస్తే ఊరుకునేది లేదని అటవీ రేంజ్ అధికారి విజయలక్ష్మి ్మ అన్నారు మండలంలోని 1143 కంపార్ట్మెంట్ పరిధిలోని రాము తండాలో 13 మంది పోడు చేయడానికి ప్రయత్నించగా 2023లో ఇపీ ప్లాంటేషన్ కేసులు నమోదు చేశారని తిరిగి అదే భూమిలో పోడు చేయడానికి ప్రయత్నించగా అడ్డుకున్నట్లు తెలిపారు 1143 కంపార్ట్మెంట్లో పదిహేక్టార్ల అటవీ భూమి కలదని అది ప్రభుత్వ భూమేనని వారు తెలిపారు.

## పేదల అభ్యున్నతే కాంగ్రెస్ లక్ష్యం ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్

ఇనుగుర్తి ప్రభాతవార్త జూలై 24



పేదల అభ్యున్నతి కోసం పాటుపడే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఎమ్మెల్యే డాక్టర్ భూఖ్య మురళి నాయక్ అన్నారు మండలంలోని రైతు వేదిక లో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వారు విచ్చేసి మండలంలోని వివిధ గ్రామాల మహిళలకు లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల అభ్యున్నతే కాంగ్రెస్ లక్ష ్యమని గతంలో ఉన్న ప్రభుత్వం పేదల పట్ల తీవ్ర అన్యాయం చేశాయని 10 సంవత్సరాల కాలంలో పేదలకు రేషన్ కార్డులు జారీ చేయలేదని అధికారంలోకి వచ్చిన 18 నెలలలోనే పేదలందరికీ రేషన్ కార్డులు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని అన్నారు ఈనెల 25 నుండి వచ్చే నెల 10వ తారీఖు వరకు ప్రతి గ్రామంలో రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం ఉంటుందని గడపగడపకు ఇంటింటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు తెలియజేయవలసిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంటా సంజీవరెడ్డి, ఎంపీడీవో హరిప్రసాద్,డిటి తోట నాగరాజు,మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్,గుజ్జునూరి బాబురావు,ఏ ఎం సి డైరెక్టర్ కొట్టం రామ్ రెడ్డి,జిల్లా నాయకులు బైరు అశోక్ గౌడ్,కాలేరు శివాజీ,వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదకరంగా ఉన్న వాగులు దటవద్దు

గంగారం జులై24(ప్రభాతవా

గంగారం మండలంలోని కఠినగరంకోమట్లాగూడెం రహదారిపై నిర్మాణంలోఉన్న బ్రిడ్జి వర్షాల కారణంగా పూర్తి కాకపోవడంతో ఇటువల కురుస్తున్న భారీ వర్షాలకు ఉధృతంగా ప్రవహిస్తున్ననీటి ప్రవాహంతో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన రహదారి ప్రమాదకరంగా మారింది కాగా గురువారం గూడూరు సిఐ,సూర్యప్రకాశ్ గంగారం, ఎస్ ఐ రవికుమార్ కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు సంఘటన స్థలాన్ని సందర్శించి గ్రామంలో కొంతమంది ప్రజలు సహాయంతో తాత్కాలిక మరమ్మతులు చేసారు నీటి ప్రవాహం తగ్గేవరకు ప్రజలు ఎవరు దటవద్దు అని హెచ్చరిక బోర్డ్ ఏర్పాటు చేసి ఇరు వైపులా ట్రాక్టర్లు అడ్డు పెట్టారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ భారీ వర్షాలు కురుస్తున్నందున వాగులు



వర్రేలు దటవద్దు అని ప్రజలు అవసరమైతే తప్ప బైటకు రావద్దని మత్స్యకారులు చేపలకు వెళ్లవద్దని సిఐ సూర్యప్రకాశ్ ప్రజలకు హెచ్చరించారు ఈ సహాయక చర్యల్లో పాల్గొన్నవారు మాజీ జడ్పిటిసి ఈసం రామ,మాజీ సర్పంచ్ గోగ్గేలా సుగుణ లక్ష్మయ్య కారోబర్ గిరగాని రవి,గ్రామ పంచాయతీ సిబ్బంది యూత్ సభ్యులు పాల్గొన్నారు





## విద్యుత్ లైన్లపై ముందు జాగ్రత్తలు తీసుకోవాలి

గూడూరు, జూలై 24, ప్రభాతవార్త

వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యుత్ లైన్లపై ఎలాంటి ప్రమాదాలు జరగకుండా సిబ్బంది ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని విద్యుత్‌శాఖ మహబూబాబాద్ ఎస్ఇ విజేందర్‌రెడ్డి కోరారు. గూడూరులోని సబ్‌డివిజన్ కార్యాలయం, ఇఆర్ఓ కార్యాలయాలను గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన విద్యుత్ అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేసారు. బకాయి విద్యుత్ బిల్లుల వసూళ్లను వేగవంతం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న వ్యవసాయ సేవల విడుదలకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. వర్షాకాలం దృష్ట్యా ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి పనుల నిర్వహణకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. విధి నిర్వహణలో ఉండే సిబ్బంది తప్పనిసరిగా భద్రతా నిబంధనలు పాటించాలని కోరారు. వినియోగదారులను కూడా విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఇంచార్జి ఎఇ మెట్టురాం, సబ్‌ఇంజనీర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డుల వల్ల పేద కుటుంబాలకు లబ్ది

గూడూరు, జూలై 24, ప్రభాతవార్త

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నూతనంగా జారీ చేస్తున్న రేషన్ కార్డుల వల్ల అనేక పేద కుటుంబాలు లబ్ది పొందనున్నాయని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ అన్నారు. గూడూరు మండలానికి మంజూరైన కొత్త రేషన్‌కార్డులను (ఆహార భద్రత కార్డులు) బుధవారం ఆయన సంబంధిత లబ్దిదారులకు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా స్థానిక వాసవి ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఎవరికి మంజూరు చేయలేదన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందజేసే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగనుందని, కొత్త సాంకేతిక పరిజ్ఞానం ద్వారా వీటిని జారీ చేయడం జరుగుతున్నదని



అన్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్ నాగభవాని, ఎఎంసి వైస్‌చైర్మన్ నరేష్‌రెడ్డి, రేషన్‌డీలర్ల అసోసియేషన్ మండల అధ్యక్షుడు ముంజాల యాకయ్య, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, జిల్లా, మండల నాయకులు రమేషచందర్‌రెడ్డి, ప్రదీప్‌కుమార్‌రెడ్డి, వాంకుడోతు కొమ్మాలు, శ్రీపాల్‌రెడ్డి, మధు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మండలంలోని గుండెంగ గ్రామంలోని రైతువేదిక భవనం వద్ద రూ. 9.7 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న 70 కెఎల్ సామర్థ్యం గల మిషన్ భగీరథ సంప్ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేసారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగభవాని, ఎంపిడిఓ వీరస్వామి, భగీరథ డిఇ శ్రావణ్‌కుమార్, గ్రిడ్ ఎఇ సతీష్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పెరుగుతున్న జలపాతం ఉరవడి

గూడూరు, జూలై 24, ప్రభాతవార్త





మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మండలంలోని సీతానాగారం శివారు కొమ్ములవంచ సమీపంలోని అటవీ ప్రాంతంలో ఉన్న భీమునిపాదం జలపాతం ఉరవడి పెరిగింది. దీంతో ముందు జాగ్రత్తగా సందర్శకులను నియంత్రించే చర్యల వైపు పోలీసులు దృష్టి సారించారు. ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు చేపడుతున్న చర్యలకు సందర్శకులు సహకరించాలని కోరుతున్నారు. వరసగా కురుస్తున్న వర్షాల కారణంగా జలపాతానికి సంబంధించిన కాలువ ప్రవాహ ఉధృతి పెరగడంతో క్రమంగా జలపాతం తీవ్రత పెరిగింది. పచ్చని ప్రకృతి సోయగాల నడుమ పాల నురగలాంటి ప్రవాహంతో దునికి పడుతున్న జలపాతం అందాలను వీక్షించేందుకు వివిధ ప్రాంతాల నుండి సందర్శకులు తరలివస్తుంటారు. ఇంతకాలం వర్షాలు లేక జలపాతం నామమాత్రంగా ఉండడంతో సందర్శకుల తాకిడి అంతగా లేకపోగా ఇప్పుడు జలపాతం ఉధృతి పెరుగుతుండడంతో సందర్శకుల సంఖ్య పెరుగుతున్నది. భారీ వర్షాలు, వరద ఉధృతి నేపథ్యంలో జలపాతం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తొలుత రెండు రోజుల పాటు అక్కడ కావలా ఏర్పాటు చేసిన పోలీసులు గురువారం నుండి ఏకంగా సందర్శనను బ్రేక్ చేసారు. ఎస్ఐ గిరిధర్‌రెడ్డి స్వయంగా భీమునిపాదం జలపాతం వద్ద ఉన్న పరిస్థితిని పరిశీలించి జలపాతానికి వెళ్లే ప్రవేశ ద్వారం వద్ద గేట్లను మూయించి హెచ్చరిక ఫ్లెక్సీలు కట్టారు. ఇడిసి వాచర్లతో పాటు పోలీసులు కూడా అక్కడే కావలా కొనసాగిస్తున్నారు. జలపాతం ఉధృతి తగ్గేంతవరకు సందర్శకులను అప్రమత్తం చేయాలనే ఉద్దేశ్యంతోనే ఈ చర్యలు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

## గంజాయి సేవిస్తున్న నలుగురి అరెస్టు

గూడూరు, జూలై 24, ప్రభాతవార్త

గూడూరు శివారులో నిషేధిత గంజాయిని సేవిస్తున్న నలుగురు యువకులను గురువారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు. పట్టణ శివారుల్లో గంజాయిని అసంఖ్యాకంగా వినియోగిస్తున్నారన్న ఆరోపణల మేరకు గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా గూడూరు నుండి బొల్లెపల్లి వెళ్లే మార్గంలోని గిద్దంగి వద్ద గంజాయి వినియోగిస్తున్న నలుగురు యువకులను గుర్తించి పట్టుకోవడం జరిగిందన్నారు. పంచుల సమక్షంలో వారి నుండి 305 గ్రాముల గంజాయితో పాటు నాలుగు మొబైల్‌ఫోన్లు, నాలుగు సిగరేట్లు, ఒక అగ్గిపెట్టె, నాలుగు కూల్‌డ్రింక్ బాటిళ్ల స్వాధీనం చేసుకొని చట్టపరమైన చర్యల కొరకు నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అయితే గంజాయి సేవిస్తూ పట్టుబడిన నలుగురు కూడా మైనర్లు కావడం వల్ల వారి పేర్లను వెల్లడించడం లేదని ఎస్ఐ గిరిధర్‌రెడ్డి విలేకరులకు తెలిపారు.

## స్థానిక ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

కేసముద్రం, జూలై 24, ప్రభాతవార్త

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో బిజెపి సత్తా చాటాలని, అందుకు కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఉప్పునూతుల రమేష్ కోరారు. స్థానిక లక్ష్మీసాయి గార్డెన్‌లో గురువారం నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో ప్రజలు బిజెపి పట్ల సానుకూలంగా ఉన్నారని, కేంద్రం నిధులతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతున్నదని ప్రజలు గుర్తిస్తున్నందున అదే విశయాన్ని బిజెపి శ్రేణులు మరింత బలంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలని కోరారు. మండలంలో మండల, జిల్లా పరిషత్, పంచాయతి ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా అన్ని స్థాయిల నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాల గురించి, బిజెపి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి ఫలాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి గెలిచి ప్రజాప్రతినిధులుగా కొనసాగే అవకాశం వచ్చిందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో బిజెపి మండలశాఖ నాయకులు చల్లా ధర్మారెడ్డి, కొండపల్లి మహేందర్‌రెడ్డి, బోగోజు నాగేశ్వరచారి, బోనగిరి ఉపేందర్, గాంతి వెంకట్‌రెడ్డి, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇంచార్జిలు వెంకన్న, మధు, రాములు, సంతోష్, రమేష్, రవీందర్‌రెడ్డి, శ్రీనివాసచారి, లక్ష్మీనారాయణ, గణేష్, సురేష్, గోపాల్‌రెడ్డి, భాస్కర్, నరేష్ పాల్గొన్నారు.



## తహసిల్దార్‌కు యుఎస్‌పిసి వినతిపత్రం

గూడూరు, జూలై 24, ప్రభాతవార్త



ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటి (యుఎస్‌పిసి) గూడూరు మండలశాఖ ప్రతినిధులు గురువారం స్థానిక తహసిల్దార్ నాగభవానికి వినతిపత్రం అందజేసారు. దశలవారీ ఉద్యమంలో భాగంగా తహసిల్దార్‌కు మెమోరాండం అందజేసినట్లు తెలిపారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని, పెండింగ్ డిఎలు విడుదల చేయాలని, సిపిఎస్ రద్దు చేయాలనే పలు డిమాండ్లను వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్, డిటిఎఫ్, టిపిటిఎఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితులకు జీవితఖైదు

కేసముద్రం, జూలై 24, ప్రభాతవార్త

మండలంలో జరిగిన ఓ హత్య కేసులో నిందితులుగా ఉన్న ముగ్గురు వ్యక్తులకు జీవిత ఖైదుతో పాటు రూ.25వేల చొప్పున జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ రఫీ గురువారం తీర్పు వెలువరించినట్లు కేసముద్రం ఎస్ఐ మురళీధర్‌రాజు తెలిపారు. సదరు వివరాలను ఆయన విలేకరులకు వెల్లడించారు. మండలంలోని కోరుకొండపల్లి గ్రామానికి చెందిన మహ్మద్ బాషు 2015లో హత్యగావింపబడ్డాడని, దీనిపై అతని సోదరుడు మహ్మద్ బాషా ఫిర్యాదు మేరకు హత్య సంఘటనలో నిందితులుగా ఉన్న ఎండి సైదులు, ఎండి యాకోబు, ఎండి రఫీలపై అప్పటి ఎస్ఐ రాంజీనాయక్ ఎఫ్ఐఆర్ చేసి దర్యాప్తు అధికారి సిఐ జె కృష్ణారెడ్డికి అప్పగించగా ఆయన నిందితులను కోర్టులో హాజరు పరిచి చార్జిషీట్ వేసారని తెలిపారు. దీనిపై కొనసాగిన విచారణ అనంతరం గురువారం జిల్లా జడ్జి తన తుది తీర్పు వెలువరించారని ఎస్ఐ తెలిపారు. ఇదిలా ఉండగా ఈ కేసుకు సంబంధించి నేరస్థులకు శిక్ష పడేలా కృషి చేసిన ఎఎస్ఐ రాంజీనాయక్, సిఐ కృష్ణారెడ్డి, ఎస్ఐలు ఎన్ జీనత్‌కుమార్, దీపిక, సిఐ సర్వయ్య, కోర్టు పోలీస్‌సిబ్బందిని, తనను జిల్లా ఎస్పీ అభినందించినట్లు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు

## సంక్షేమ హాస్టళ్లలో ఉండే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలి

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



సంక్షేమ హాస్టళ్లలో ఉండే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు నాణ్యమైన భోజనం, విద్యాబ్యాసం జరగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి సమావేశ మందిరంలో విద్యా, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ అధికారులు, డీసీఓలు, ప్రత్యేక అధికారులు, రెసిడెన్షియల్ పాఠశాలలు మరియు వసతి గృహాల ప్రిన్సిపాళ్లు, ప్రధానోపాధ్యాయులు, స్పెషల్ అధికారులు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులతో వసతి గృహాలు, పాఠశాలల్లో సౌకర్యాలు కల్పనపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ప్రత్యేక అధికారు లు విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని స్పష్టం చేశారు. వసతి గృహాల్లోను, పాఠశాలల్లోను ఆహార నాణ్యతలు పాటించేందుకు ఆహార కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఏదేని ఇబ్బందులతో బాధపడుతున్న విద్యార్థులను గుర్తించి వారిలో ఆత్మ స్థైర్యాన్ని నింపేలా కౌన్సిలింగ్ చేయాలని స్పష్టం చేశారు. మండల, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, వసతి గృహాల తనిఖీ అధికారులు, మండల విద్యా శాఖ అధికారులు నిరంతరం వసతి గృహాలు, పాఠశాలలు తనిఖీ చేస్తూ భోజన నాణ్యత, విద్యాబోధన పర్యవేక్షణ చేయాలన్నారు. గీజర్లు, ఫ్యాన్స్, లైట్లు ఇచ్చామని నిర్వహణ సక్రమంగా చేయాలని తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా క్రమం తప్పక విద్యార్థుల కు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. విద్యార్థుల ఏదేని ఇబ్బందులకు గురైతే సంబంధించిన అధికారులు బాధ్యత ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. వసతి గృహాలు, పాఠశాలల ఆవరణలు పరిశుభ్రంగా ఉండేలా ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు, సంబంధిత డీసీఓలు, అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపాళ్లు, ప్రధానోపాధ్యాయులు, స్పెషల్ అధికారులు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో కలెక్టర్ విస్తృత తనిఖీలు

- రైతులకు ఇబ్బందికలిగిస్తే చర్యలు తప్పవు
- విద్యార్థులు ప్రతీ పాఠ్యాంశంపై శ్రద్ధపెట్టాలి
- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



సీజనల్ వ్యాధుల నేపథ్యంలో ప్రభుత్వ ఆసుపత్రికివచ్చే ఓపీ పేషంటుకి టెస్ట్‌లు చేసి మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. గురువారం కలెక్టర్ జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. ముందుగా జనగామ పట్టణంలోని ఫర్టిలైజర్ షాపులను తనిఖీచేసి జాఫర్గడ్ మండలంలో కూడా ఫర్టిలైజర్‌షాప్‌లను, పిహెచిసిని, కేజీబీవీని సందర్శించారు. ముందుగా జనగామ పట్టణంలోని కావేరి, సాయిరాం ఫర్టిలైజర్ షాప్‌లను సందర్శించి ఇప్పటివరకు జరిగిన అమ్మకాలను పరిశీలించారు. ఆషాపుల్లో యూరియా ని కొనుగోలు చేసిన రైతులకు కలెక్టర్ ఆదేశాలమేరకు ఏఈవోఫోన్ చేసి ఎప్పుడు తీసుకున్నారు, మీకు ఎన్ని ఎకరాలు ఉంది, ఎంత యూరియా తీసుకున్నారు, ఏమైనా ఇబ్బందులు ఎదురయ్యాయి అని అడిగి తెలుసుకున్నారు. సాయిరాం ఫర్టిలైజర్‌షాప్‌లో ధరలపట్టిక స్టాక్ వివరాలు తెలిపే బోర్డుబయట ఉండకపోవడంతో కలెక్టర్ షాప్ యజమానులను పిలిచి అందరికీ కనబడేలా బోర్డును ప్రదర్శించాలని యజమానులకు తెలిపారు. ప్రతీరోజు జరిగే యూరియా కొనుగోలుకు సంబంధించి రైతుఫోన్ నెంబర్‌తో సహా అన్ని వివరాలు ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జాఫర్గడ్ మండలం వెళ్లిన కలెక్టర్ జాఫర్‌గడ్‌లోని వెంకటేశ్వర, ఆగ్రోస్ రైతు కేంద్రంలోని యూరియా అమ్మకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనగామ జిల్లాలో యురియా స్టాక్ 3560మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నదని, సరిపడా బఫర్ స్టాక్ కూడా మార్క్‌ఫెడ్ గోదాములలో ఉన్నాయని, రైతులకు ఏదైనా సమస్యలు ఎదురయితే కంట్రోల్ రూమ్ నెంబర్‌కు 8977745512 సంప్రదించవచ్చాన్నారు. జిల్లాలోని ప్రతి మండలం, ప్రతి గ్రామంలో అక్రమ యూరియా కొరత సృష్టించకుండా అధికారులు నిత్యం పర్యవేక్షణ చేస్తున్నారన్నారు. అనంతరం పీహెచ్‌సీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి వైద్యుల అటెండెన్స్, ఓపి, ల్యాబ్ టెస్ట్, ఇడిడి రిజిస్టర్‌లను పరిశీలించారు. రిజిస్టర్‌లో ఉన్న వైద్యుల, సిబ్బందిపేర్లను ఒక్కొక్కటి చదువుతూ ఎవరెవరు డ్యూటీకి వచ్చారు, ఎవరెవరు లీవ్ పెట్టారని తెలుసుకున్నారు. ఈరోజు ఎంతమంది ఓపి పేషెంట్లు వచ్చారు, ఎంతమందికి టెస్టులు చేశారు, ఎవరైనా జ్వరంతో బాధ పడుతున్నట్టు గుర్తించారా, టీబీ ముక్త్ భారత్ అభియాన్ కింద ఎంతమందిని స్క్రీనింగ్ చేశారని మెడికల్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. టెస్ట్‌లకి రక్తం నమూనా ఇచ్చి వెళ్లినపేషంట్‌కి వైద్య సిబ్బందితో కలెక్టర్ ఫోన్ చేపించి టెస్ట్ రిజల్ట్ వచ్చిందా, ఏమని వచ్చిందని తదితర సమాచారాన్ని అడిగించి తెలుసుకున్నారు. ఆ తర్వాత గర్భిణీలకు సంబంధించి మాట్లాడుతూ ఇప్పటివరకు ఎంతమంది గర్భిణీలను పరీక్షించారు. అందులో ఎంతమందికి డెలివరీ అయ్యింది, ఎక్కడయ్యింది, ప్రైవేట్‌లో ఎంతమంది డెలివరీ చేపించుకున్నారు, ఎందుకు వారు ప్రవేట్‌కి వెళ్లాల్సి వచ్చిందని అడిగి తెలుసుకున్నారు. డెలివరీకి దగ్గరగా ఉన్న గర్భిణీలతో ఇప్పటివరకు ఎంతమందితో మాట్లాడారు, ఏమని అవగాహన కల్పించారు, దానికి సంబంధించిన రిజిస్టర్ ఏది అని కలెక్టర్ ఆరాతీశారు. ప్రతి రిజిస్టర్ అప్డేట్‌గా ఉండాలని, మళ్లీ సందర్శనకు వచ్చే సమయానికి రిజిస్టర్లు పక్కా వివరాలతో ఉండాలన్నారు. ఆ తర్వాత డయాలసిస్ విభాగంలోకి వెళ్లి రోజు ఎంతమందికి సేవలు అందిస్తున్నారు, పేషంట్‌లు ఎక్కడినుండి వస్తున్నారు అని అడిగి డయాలసిస్ సేవలు ఎక్కువమంది పేషెంట్లకు అందేలా చూడాలన్నారు. పీహెచ్‌సీ అనంతరం కలెక్టర్ కేజీబీని సందర్శించారు. ముందుగా వంటకు ఉపయోగించే కిరాణం సరుకులను పరిశీలించి నాణ్యతతో ఉన్నాయా లేదా అని పరిశ్రృలించారు. నూనె ప్యాకెట్లను గడువు తేదీలోగా వాడుతున్నారా లేదాఅని పరిశీలించారు. చివరగా పదవతరగతి క్లాస్‌రూమ్‌లోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. యూనిఫార్మ్స్, నోట్‌బుక్స్ అందరికీ వచ్చాయా, క్లాసెస్ బాగా జరుగుతున్నాయా, ఏమైనా సబ్జెక్టులు ఇబ్బందికరంగా ఉన్నాయా అని విద్యార్థులను అడిగారు. ఇటీవల జరిగిన ఫార్మాటివ్ అసెస్మెంట్ టెస్టులో ఏఏ విద్యార్థికి ఏఏ సబ్జెక్టులో ఎన్ని మార్కులు వచ్చయని తెలుసుకొని ఫైనల్ ఎగ్జామ్స్‌కి ఇప్పటినుంచి ఒక ప్రణాళికతో ముందుకు పోవాలనిబాగా చదువుకోవాలని, చదువు మీద శ్రద్ధ కలగాలంటే ఫస్ట్ అందరూ బాగా తినాలని ప్రభుత్వం మీరు పౌష్టికంగా ఉండాలని, ప్రతిరోజు ఎగ్ పెడుతుందని, పోషకాలతో కూడిన భోజనాన్ని అందిస్తున్నామని విద్యార్థులందరూ కడుపునిండా తిని ఆరోగ్యంగా ఉండాలన్నారు. అప్పుడే చదువు మీద శ్రద్ధపెట్టి పదో తరగతి పరీక్షలకు ప్రిపేర్ అవ్వడానికి ఆస్కారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, విద్య, వైద్య అధికారులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు నాణ్యమైన బోధన,

# మెనూ ప్రకారం భోజనం అందించాలి

- జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
- కాటారం ఎంజేపి పాఠశాల ఆకస్మిక తనిఖీ

కాటారం, జూలై 24, ప్రభాతవార్త



విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం కాటారం మండలకేంద్రంలోని మహాత్మా జ్యోతి బా పూలే గురుకుల పాఠశాలను తకస్మీకంగా తనిఖీ చేశారు. గురుకుల పాఠశాలలో 9వ తరగతి గది, వంటశాల, ఆహారం నాణ్యత, స్టోర్ రూము, కూరగాయల నిల్వలు, హాజరు పట్టిక, ఆహారం నాణ్యతపై విద్యార్థులు వ్రాసిన ఫీడ్ బ్యాక్, పరిసరాలను పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు అనేక సౌకర్యాలు కల్పిస్తుందని, విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యా భోదనతో పాటు మెనూ ప్రకారం అల్పహారం, భోజనం అందించాలని స్పష్టం చేశారు. తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులను వినియోగించాలని, నాణ్యత లేని సరుకులు వాపసు చేయాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. కూరగాయలు ఓపెన్‌గా ఉంచకుండా కప్పి ఉంచాలని సూచించారు. విద్యార్థుల పఠనా సామర్థ్యం, ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. తరగతి గదిలో విద్యార్థులను ఏ సబ్జెక్టు చదువుతున్నారని అడిగి తెలుసుకున్నారు. లెక్కల పీరియడ్ జరుగుతుందని విద్యార్థులు తెలుపగా లెక్కలతో పాటు అన్ని సబ్జెక్టులలో ముందంజలో ఉండాలని సూచించారు. విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి ముందంజలో ఉండేలా ప్రోత్సహించాలన్నారు. ఈరోజు టిఫిన్ ఏం చేశారు..మంచిగా ఉందా అంటూ విద్యార్థులను అడిగారు. బావుందని చెప్పడంతో ఇలానే నాణ్యత పాటించాలని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది రావొద్దని సూచించారు. కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా విద్యాశాఖ అధికారి ముద్రమళ్ల రాజేందర్, తహశీల్దార్ ఏ.నాగరాజు, ఎంపిడిఓ అడ్డూరి బాబు, మండల పంచాయతీ అధికారి పిల్లీ వీరస్వామి, పాఠశాల సిబ్బంది, కాటారం పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ షఫీర్ ఖాన్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకీ భారీగా చేరిన బిఆర్ఎస్,ఇతర పార్టీ నాయకులు

బయ్యారం,ప్రభాత వార్త,జులై 24.



బయ్యారం మండలంలోని గంధంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్, ఇతర పార్టీలకు చెందిన 50 కుటుంబాలు ఈ రోజు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్, సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీలో చేరిన వారిని కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమమే ప్రభుత్వం లక్ష్యమని, ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తూ వస్తుందని, ఇది చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు లేనిపోని కుంటి సాకులు చెప్పడం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాలకు అకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. గ్రామ అధ్యక్షులు కారుపోతుల రామ్మూర్తి సొసైటీ డైరెక్టర్ జూకంటి సీతారాం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, యాదవ్ సంగం నాయకులు చిన్నబోయిన వెంకన్న , చీర లింగయ్య, ఎర్రగడ్డ రాములు చిర్ర కొండలరావు ఎర్రగడ్డ శ్రీను ఎర్రగడ్డ రాజేష్ పరిటాల అచ్చయ్య పరిటాల నరేష్ పరిటాల సురేష్ చిన్నబోయిన శివ నరేష్ చిర్ర మల్లేష్ చిన్నబోయిన సత్యనారాయణ శివాజీ వెంకట నరసయ్య చిరపాపారాయుడు చిన్నబోయిన మహేష్ చిన్నబోయిన వేణు భరత్ నవీన్ జయంత్ చరణ్ మహేష్ లక్ష్మి ఎర్రగడ్డ లక్ష్మి స్రవంతి కొండమ్మ ఇందు లక్ష్మి శ్రీలత కోటేశ్వరి అన్నపూర్ణ రేణుక జయమ్మ సామ్రాజ్యం నరసమ్మ దయన్న నరసమ్మ లింగమ్మ త్రివేణి భవాని సంధ్య త్రిష మానస కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి



***బచ్చన్నపేట, జూలై 24 ప్రభాతవార్త :***

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల తక్షణపరిష్కారం కోసం దశలవారి పోరాటంలో భాగంగా గురువారం బచ్చన్నపేట మండల తహసీల్దార్ రామాజనుచారి ద్వారా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులకు మెమోరాండం సమర్పించడం జరిగింది. యూఎస్పీసీ జిల్లా నాయకులు మదూరి వెంకటేశ్, ఇప్ప రాంరెడ్డి మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలి, 40మంది విద్యార్థులు ఉన్న ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక టీచర్ ఉండాలని, అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, పిఆర్‌సి నివేదికను తెప్పించుకొని 1 జూలై, 2023 నుండి అమలు చేయాలన్నారు. డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని, సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని, సర్వీస్ నిబంధనలు రూపొందించి డిఇఓ, డిప్యూటి డీఇవో, ఎంఈఓ, డైట్, బీఈడీ కళాశాలల అధ్యాపకుల ఖాళీలలో శాశ్వత నియామకాలు చేపట్టాలన్నారు. జూనియర్ లెక్చరర్ పదోన్నతుల్లో స్కూల్ అసిస్టెంట్లకు 40శాతం వాటాను పునరుద్ధరించాలి, నూతన జిల్లాలకు డీఈఓ, మండలాలకు ఎంఈఓ పోస్టులను మంజూరు చేయాలన్నారు. అలాగే5571 పిఎస్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేయాలని, జీవో 11 12ల ప్రకారం ఎస్‌జిటి, పండిత్, పీఈటిలకు కామన్ సీనియార్టీ ప్రకారం పదోన్నతులు కల్పించాలి, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలి, కేజీబీవీ ,సమగ్ర శిక్ష ,కాంటాక్ట్ ఉద్యోగులకు బేసిక్‌పే అమలు చేయాలని, మోడల్ స్కూల్స్ గురుకుల సిబ్బందికి 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలి, కేజీబీవీ, మోడల్ స్కూల్, గురుకుల టీచర్లకు హెల్త్‌కార్డులు ఇవ్వాలి, గురుకుల పాఠశాలల టైం టేబుల్ ను శాస్త్రీయంగా సవరించాలి, జీవో 317 కారణంగా స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులను వారి స్థానిక జిల్లాలకు బదిలీ చేయాలని, 398 టీచర్లకు కౌశల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, పాఠశాల అవసరాలకు కాకుండా వ్యక్తులు అవసరాలకు ఇస్తున్న పైరవీ డిప్యూటేషన్లను రద్దు చేయాలి, సిపిఎస్ యాజమాన్యం వాటాను ఉపాధ్యాయుల ప్రాన్ ఖాతాల్లో జమ చేయాలని, శానిటేషన్ గ్రాంట్లను విడుదల చేయాలని, ప్రతి సంవత్సరం ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు నిర్వహించాలని, విద్యారంగంలో ఎన్జీవోల జోక్యాన్ని నివారించాలి అనే డిమాండ్లను ప్రభుత్వం ముందుకు వచ్చి పరిష్కరించాలన్నారు. లేనిచో ఆగస్టు 1న జనగాం జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యుఎస్‌పిసి భాగస్వామ్య సంఘాల నాయకులు చొక్కయ్య, ఎం.కృష్ణమూర్తి, మల్లారెడ్డి, జి. శ్రీనివాస్, శ్రీవాస్‌రెడ్డి, ఎం.యాదగిరి, నర్సింహ రెడ్డి, రమేష్, టి.యాదగిరి, జీవనకుమారి, లక్ష్మీనర్సమ్మ, విజయ తదితరులు పాల్గొన్నారు.

---

# తెలంగాణ రాష్ట్రం, ఐటి రంగాన్ని అభివృద్ధి చేసిన కెటిఆర్



***హుజూర్‌నగర్‌టౌన్ జూలై 24 ప్రభాతవార్త***

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధితోపాటు ఐటి రంగంలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి దేశంలో హైద్రాబాద్ గొప్ప పేరు తెచ్చిన వ్యక్తి మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కి ంగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అని బిఆర్ఎస్‌పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలోని అమరవీరుల స్థూ పం వద్ద గురువారం కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా మాజీ జడ్పీటిసి డాక్టర్ కొప్పుల సైదిరెడ్డి,పట్టణ ప్రధానకార్యదర్శి బెల్లంకొండ అమర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేసి పంచిపెట్టి కెటిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి లాంగ్‌లీవ్ కెటిఆర్ అంటూ నాయకులతో కలిసి నినాదాలు చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేసి తెలంగాణకు ప్రపంచ గుర్తింపు తెచ్చిన వ్యక్తిగా కెటిఆర్ ఘనత సాధించారని అన్నారు. ఐటి హబ్‌లతోపాటు విదేశీ కంపెనీలను హైద్రాబాద్‌తోపాటు తెలంగాణలో ఇతర ప్రాంతాలలో ఏర్పాటుతో ఎంతోమంది యువతకు ఆయన ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు. అధికారం ఉన్నా లేకున్నా ప్రపంచ దేశాల ఇన్ఫర్మేషన్ టె క్నాలజీ సదస్సులకు హాజరవుతూ రాష్ట్ర అభివృద్ధికి పెట్టుబడులు వచ్చే విధంగా కృషి చేస్తున్నారని అన్నారు. హుజూర్‌నగర్ ప్రాంతంలో కల్తీ లిక్కర్ త యారీ కేంద్రంగా, అలాగే మట్టి, ఇసుక మాఫియాల దౌర్జన్యాల కేంద్రంగా మారడం వెనుక మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అనుచరుల హస్తం ఉందని ఈ విషయంలో మంత్రి స్పందించి వారిపై చర్యలు చేపట్టాలని కోరారు. అధికార పార్టీ నేతల ఒత్తిళ్లతో తమ పార్టీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్న పోలీసులు న్యాయంగా చట్టాన్ని అమలు చేయాలని లేకుంటే తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత అలాంటి అదికారులపై చర్యలుంటాయని మ ర్చిపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి కొప్పుల సైదిరెడ్డి,సీనియర్ నాయకులు కెఎల్ఎన్.రెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ గౌడ్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు,నాయకులు అబ్దుల్ నబీ,పచ్చిపాల ఉపేందర్,వీరబాబు, సైదేశ్వరరావు, కీతా జయమ్మ ధనమూ ర్తి,షేక్ అలీ,రమ్య నాగరాజు,చీకూరి రాజారావు, హుస్సేన్‌మియా,వీరమళ్ల సుందరయ్య,తోట భిక్షం,నాగరాజు,సారెడ్డి భాస్కర్‌రెడ్డి, జానీపాషా,మట్టారెడ్డి,బా ల సైదులు, వెంగళరావు, కీతా కృష్ణమోహన్, ముజీబ్, దావీద్,ఇస్మాయిల్,సాముల లింగారెడ్డి,పెండెం లక్ష్మినర్సు,అల్వాల నరేష్,షేక్ రహీమా,పారేపల్లి నర్సి ంహారావు,మాడ్గుల పరశురాం,కామిశెట్టి వెంకటేశ్వర్లు, పాయల శ్రీను,సైదులు, బ్రహ్మారెడ్డి,నాగిరెడ్డి,కొరివి వీరయ్య,చంద్రగిరి రాము,నెమ్మోజు చంటి,దొంత గాని భాస్కర్,గొట్టె గోపాల్,బాల సైదా,గోపి,రవీందర్,తోట నర్సింహారావు,రత్నశ్రీ,నాగమణి,మంగమ్మ,పద్మ, త్రివేణి,భవాని తదితరఅనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

---

# ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య: ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

***మోటకొండూర్ జూలై 24 ప్రభాత వార్త***

ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీనకుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మహాలక్ష్మి ్మ ఫంక్షన్ హాల్ లో తీన్మార్ మల్లన్న ప్రథమ పుత్రిక చింతపండు సక్పాల్ పటేల్ పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా షూ పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణతో కలిసి ఆయన బాట షూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై భరోసా కల్పించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు ఉంటాయన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లోనే కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని 17 గ్రామాలలో ప్రాథమిక, జిల్లా పరిషత్, ఉన్నత పాఠశాలలు, యు పి ఎస్ పాఠశాల లతో సహా 1124 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి కో ఆర్డినేషన్ ఛైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్ జిల్లా విద్యా శాఖ అధికారి సత్యనారాయణ, మండల విద్యాధికారి రఘురామ్ రెడ్డి, ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్, ప్రధానోపా ధ్యాయులు ఎం డి గఫార్, బాలగంగాధర్ రెడ్డి జూనియర్ కాలేజి లెక్చరర్ గాజుల రమేష్, బీసీ జేఏసీ నాయకులు తిరుమని నాగరాజు, కొక్కలకొండ మనోజ్, ఉపాధ్యాయులు నాతి మల్లేశం, విశ్వరూపం , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

---

## రైతులకు యూరియా కొరత రానివ్వద్దు



***నర్మెట, జూలై 24 ప్రభాతవార్త :***

నర్మెట మండలకేంద్రంలోని రైతువేదికలో గురువారం ఫర్టిలైజర్స్ షాపుడీలర్లతో సమావేశం ఏర్పాటు చేసిన సందర్భంగా ఆమె మాట్లాడారు. మండలంలో రైతులకు యూరియా కొరత రానివ్వద్దని అన్నారు. షాపులముందు ఎరువుల యొక్క వివరాలు వాటి ధరల పట్టికరాసి బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. అధికారి రేట్లకు అమ్మిన షాపు యజమానులపై చట్టరీత్యా చర్యలు తీసుకొని లైసెన్స్‌రద్దు పరుస్తామని అన్నారు. కార్యక్రమంలో ఏవో మనోహితు ఏఈఓలు సుంకరి జగదీష్, భవాని ఫర్టిలైజర్ షాపు డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు అందుబాటులో ఉన్నాయి



***బచ్చన్నపేట, జూలై 24 ప్రభాతవార్త :***

ఎరువుల దుకాణాలలో అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉన్నాయి రైతులు వినియోగించుకొవాలి అని వ్యవసాయశాఖ మండల అధికారి విధ్యాకర్ రెడ్డి అన్నారు. బచ్చన్నపేట మండలంలోని రైతులందరికీ విజ్ఞప్తి మండలంలోని ఎరువుల దుకాణాలలో అన్నిరకాల ఎరువులు అందుబాటులో ఉన్నాయి. ముఖ్యంగా సొసైటీలో ప్రస్తుతం 651బస్తాల యూరియా అందుబాటులో ఉంది. రైతులు వరిపంటలో సరిపడినంత యూరియాను మూడు దశలలో వరి పంటకు వేసుకోవలెను. నాటిన 20-30 రోజుల దశలో యూరియా 20కిలోలు, పొటాష్ 20కిలోలు మొదటి సారి, 45-55 రోజుల దశలో యూరియా 20కిలోలు రెండవసారి, 60-70రోజుల దశలో ఒకసారి యూరియా 20కిలోలు, పొటాష్ 20కిలోలు లాస్ట్ డోస్ గా వేసుకోవలెను. యూరియా మార్క్ ఫెడ్‌లో చాలా నిల్వలు ఉన్నాయి. కావున మనకు సరిపడినంత సప్లై జరుగుతున్నది. అధిక మోతాదులో యూరియా వాడినట్లయితే పంటలపై తెగుళ్ల పురుగులు వ్యాప్తిచెంది దిగుబడి తగ్గే అవకాశం ఉంటుంది. కావున రైతులు అవసరం మేరకే వాడుకోవలెను. ఎవరైనా డీలర్లు యూరియాను పక్కదారి పట్టించినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును. యూరియాను అక్రమంగా నిల్వ ఉంచిన, బ్లాక్ మార్కెట్కు తరలించిన 8977745512 నంబర్‌కు సమాచారం ఇవ్వగలరు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



***నర్మెట, జూలై 24 ప్రభాతవార్త :***

తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశానుసారం గురువారం మండలకేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు చింతకింది సురేష్ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, జెడ్‌పిటిసి మాలోత్ శ్రీనివాస్, వైస్ ఎంపీపీ మంకెన ఆగిరెడ్డి, ఇట్టే పోయిన నరేష్, నీరటి సుధాకర్, పాతూరి తిరుపతిరెడ్డి, పగడాల నరసయ్య, సల్మాన్‌రెడ్డి, యాట క్రాంతి కుమార్, అంజయ్య, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.